శ్రీ

శ్రీకృష్ణాయ నమః.

ముకుందానందభాణము.

శ్రీ శ్రీ రాజా వెలుగోటి శ్రీవేంకటకృష్ణయాచేంద్ర
బహాదూరువారి యాజ్ఞచొప్పున
కర్నూలు మునిసిపల్ హైస్కూలు ఆంధ్రపండితులగు
గని శేషయశాస్త్రుల వారిచే
ఆంధ్రీకృతము

చదలువాడ - సుందరరామశాస్త్రులచే
పరిష్కృతము.

చెన్నపురి
రాయల్ విక్టోరియా ముద్రాక్షరశాలయందు
ముద్రితము.

1906.

పీఠిక.

---

1. శ్రీమదఖండపాండితీమండితవిద్వదుద్దండులారా! నాటకములలో శాకుంతలముంబోలె భాణములలో నీముకుందానందము నందఱు నభినందింతురే గదా! దీనిం బెంగుళూరు బ్రహ్మశ్రీ చంద్రశేఖరశర్మగారు ౧౮౮౨-వ సంవత్సరమునఁ జెన్నపురమున నచ్చొత్తించినప్రతిముఖపత్త్రిమును బట్టి యీకృతి శాలివాహనశకము ౧౩౦౦ గల హేవళంబికి సరియైన ౧౩౩౮-వ సంవత్సరమున రచింపఁబడినట్టు పొడకట్టుచున్నది. ఏయాధారమువలన నీశకము నిర్ధారణ చేసిరో తెలియకున్నది. కాలము నిట్లు నిర్దేశించుటకు లిఖితమూలము లైననేయితరాధారములు నా కిప్పటికి లభింపవు. ఐనను గ్రంథకర్త కర్నూలుమండలములోనిబంగనపల్లెజహాగీరునం గలక్రొత్తపేటలోఁ బెద్దకాలమునకు ముందుండిన ట్లీప్రాంతములవాడుక కలదు. ఈక్రొత్తపేటకు మిగుల సమీపముననే నందవరికుల కిలువేల్పగు శ్రీచూడేశ్వరీ చూడేశ్వరులు నెలకొన్న భద్రగిరిప్రతీతి గలమిట్టతోఁ గూడ నందవరమనుపుర మొకటి యున్నది. భాణప్రస్తావనలో నధికసారముగఁ గవిపూర్వికులలో నొక రగునయ్యలుసోమయాజులు శ్రీవీరభద్రనృపతి వలన నంద్యాలాగ్రహారము వడసిన ట్లున్నది. నంద్యాల కర్నూలుమండలములోనిదే. నంద్యాలకుఁ గ్రొత్తపేట (నూతనపురము) దక్షిణమున దాదాపు ౨౫ మైళ్ళదూరమున నున్నది. కాఁబట్టి కవి బంగనపల్లెలోనిక్రొత్తపేట (నూతనపుర) నివాసి యని దృఢంబుగఁ జెప్ప నొప్పు.

2. తార్కికాలంకారికవిద్వద్వరిష్ఠుఁడును గవికులతిలకుఁడు నగునతనియీసరసాలంకారవ్యంగ్యచమత్కారభావగర్భము లలితపదసందర్భము నగుముకుందానందభాణమును బండితసార్వభౌము లగుమిత్త్రులప్రోత్సాహంబున నా తోఁచినట్లుగఁ దెలిఁగించితిని. ఇందలిలోపములం దయతో మన్నింతురు గాత.

క. కొని గుణదోషంబుల బుధ
జనుఁ డిందుని విషము నొందు♦శంకరుఁ డటు లా
దిని శిరమున గొనియాడును
వెనుకది కంఠమునఁ దాల్చు ♦ విశ్వము మెచ్చన్.

ఇట్లు
అఖిలవిద్వజ్జనవిధేయతముఁడు,
కర్నూలు. గని శేషయశాస్త్రి.

శ్రీరస్తు.

అంకితము.

ఉ. శ్రీలలనాశ్రయం బగుచుఁ ♦ జెన్నగుపిల్లలమఱ్ఱియందు జే
తాళవరంబునం బొదిలి ♦ ధారుణి నంతయుఁ జెవ్విరెడ్డిచే
తాళసమాఖ్య ముఖ్యముగఁ ♦ దాలిచె నంచని కావ్యపంక్తి వే
నోళులఁ బల్కు విక్రమఘ♦నున్ బ్రభు యత్కులమూలభూతునిన్.

ఉ. ఆయతకీర్తివిక్రముఁడు ♦ యాచమనాయకుఁ డాజిఖడ్గనా
రాయణ పాండ్యరాజగజ♦రాజవిఘాలన వీర దుష్టభూ
నాయకకుంజరాంకుశ జ♦నవ్రజకల్పక మానదానరా
ధేయ ముఖాంకుఁ డేకులము ♦ తేజరిలం జనియించె నాదిలోన్.

సీ. వరరసార్ణవసుధా♦కరసదలంకృతి
గ్రంథ మెవ్వనిచేత ♦ గ్రథిత మయ్యె
నరయ సంగీతర♦త్నాకరవ్యాఖ్య యే
పార్థివేంద్రునిచేతఁ ♦ బ్రహిత మయ్యెఁ
దగ మల్లినాథవి♦ద్యానాథకృతిటీక
నేఱేనికీర్తి వి♦స్తృతిని గాంచెఁ
బోతనకవికృత♦భోగినీదండక
మేఱేనిప్రీతికై ♦ హృద్య మయ్యెఁ

గీ. బ్రోచె దేవరకొండను ♦ రాచకొండ
మనిచె శ్రీనాథకవి బహు♦మతుల నేఁడు

శ్రీలరేచెర్లసర్వజ్ఞ ♦ సింగభూపుఁ
డాప్రభుం డేకులమ్మున ♦ నయ్యె జగతి.

సీ. అందు శ్రీలకుమార♦యాచమనాయని
గారిప్రపౌత్త్రితఁ ♦ గాంచె నెవఁడు
అవనీశబంగారు♦యాచమనాయని
గారిపౌత్త్రుండయి ♦ గలిగె నెవఁడు
పార్థివసర్వస♦ర్వజ్ఞకుమారయా
చమనేనికొమరుఁడై ♦ యమరె నెవఁడు
రేచెర్లగోత్రవా♦రిధికిఁ జింతామణి
కరణి విక్రమకీర్తిఁ ♦ గాంచె నెవఁడు

గీ. మేటి యాశ్రీమహావెలు♦గోటివంశ
చంద్రవేంకటకృష్ణయా♦చేంద్రనృపతి
కంకితం బయ్యె నీకృతి ♦ యఖిలరసిక
పండితకవీంద్రజనములు ♦ ప్రమద మొంద.

సీ. ఆరాజగోపాల♦యాచేంద్రబహదరు
ల్కే. సి. ఐ. ఇ. పదులు ♦ వాసిఁ గొలుపఁ
బూరి రామకృష్ణరా♦వుబహాదరులుగారు
కడగంటి చూపులఁ ♦ దడుపుచుండ
శ్రీమహావేంకట ♦ శ్వేతాచలపతిరం
గారావు బహదరు ♦ ల్గారవింప
ఘనులు మాసురభివేం♦కటలక్ష్మరావుబ
హద్దరుభూపాలు ♦ రాదరింప

అంకితము.

గీ. సాంద్రరమ ముద్దుకృష్ణయా ♦ చేంద్రు లరయఁ
గృపను శ్రీవేణుగోపాల ♦ కృష్ణయాచ
మేంద్రుఁ జూచుచుఁ బ్రజఁ బ్రోవు ♦ మెల్ల కాల
మవని నాచంద్రతారార్క ♦ మైనరీతి.

క. అనునభినవాశ్రితుఁడ బుధ
ఘనకరుణాహితుఁడ నతుఁడఁ ♦ గౌండిన్యమహా
మునిగోత్రుఁడ విప్రుఁడ నే
గసి శేషయశాస్త్రి పేరుఁ ♦ గాంచినవాఁడన్.

శ్రీ

ముకుందానందభాణము.

ప్రస్తావన.

[నాంది]

క. వందారుకమందారున
కిందుశిరోనందనునకు ♦ నిభవదనునకున్
మందాన్యానందలస
త్సందోహున కే నొనర్తు ♦ శతవందనముల్. ౧

క. జనసంక్రందను రఘునం
దను హరకోదండచండ♦దండకలితఖం
డను జానకీమనోనం
దనచందనుఁ గూర్చి చేసె♦దను వందనముల్. ౨

మఱియును.

చ. ఎదుర గళోపగూహనపు♦టింపు ఘనస్తనపూర్ణభోగసం
పద కటిసంగసౌభగము ♦ మత్ప్రియలందు సతంబు నొందె నం
చదికినయీర్ష్య నా బలిమి ♦ నాయమునాతటి గోపికాశుభా
స్పదపటరాశిఁ దాఁగొనిన♦ప్రౌఢుఁడుకృష్ణుఁడుమిమ్ముఁ బ్రోచుతన్.

ఇంతియ కాదు.

చ. హరునలికాక్షి చల్లపడ నబ్జసుధాంశుకణంబుల న్మను
ల్తగుణులఘోరచూపుల నితాంతము తొందర నంద లీలఁ బూ
ల్సరములుగాఁగ వంజెఱకు చాపముగాఁగఁ ద్రిలోకవీరుఁడై
స్మరుఁడు రతీశుఁ డింపెసఁగఁ జాల యథేచ్ఛముగాఁగ నంతటన్.

[నాందియైనమీఁద సూత్రధారుఁడు]

సూ.—(ఎదురం గని సంతోషముతో) నేఁడు గదా తొలినుండి కడవఱకు మాపురాకృతపుణ్యలతలు ఫలించినవి! ఎందున కన, నిచ్చోటనే క్రొత్తపేఁటప్రాంతము నలంకరించుభద్రగిరిచూడామణి యగుభగవంతుఁ డైనచూడేశ్వరునివసంతోత్సవము నిరీక్షింప నిచ్ఛగించి యున్నసామాజికులు కల్యాణమండపమధ్యమునఁ జేరి యున్నారు. అందున న్వారిం జేరి నాచిరపరిచితలాస్యకల నాలోకింప వినయమున నభ్యర్థింతును.

(పరిక్రమించి యక్కఱతోఁ గేలు మోడ్చి) ఓసకలకలాకలాపకోవిదు లగుసభాసదులారా! వీఁడు భరతాచార్యపుత్రుఁడు సకలకలాప్రవీణుఁడు ఆత్మవిద్యాప్రదర్శనముకొఱకుఁ బూజ్యుల రగుమీయనుగ్రహము నడఁకువతోఁ గోరుచున్నవాఁడు.

(ఆకాశమునఁ జెవి యొగ్గి) ఏమనుచున్నారు. "బాగు భరతాచార్యపుత్రా! బాగు! మేమును, ఒకానొకసరసకవిచేఁ బలుకుముత్తియంపురతనమ్ముల విరచితం బగు నూతన మిశ్రభాణముఁ దిలకింపఁ దమకించుచుంటిమి. అందున నట్టిద్దానినే యొకభాణమును నేఁ డభినయించి చూపు మనియా."

అనుగ్రహింపఁబడితిని (తనలో) ఇప్పు డట్టిమిశ్రభాణమునకుఁ బ్రచార మరు దైనది గదా! అట్టికవులు గూడఁ బలుచ

నైనట్టు కనుపట్టుచున్నది. ఈసత్తములయు త్తరువును మహాత్తరంబుగదా! ఎట్లు? అశక్యసంఘటన మేర్పడెను.

(తలఁపు నభినయించి) ఓహోహో! నేఁ బ్రణయకలహకుపితగృహిణీమనోవినోదనాసక్తచిత్తుఁడనై మఱచినను సామాజికక్షరుణచే మఱియు ననతిచిరాభ్యస్తమైనదానికరణి నట్టిరూపకమె తలఁపునకు వచ్చుచున్నది. కానీ, యింటిదానినే పిలిచి చెప్పెద. (ప్రకాశమున) ఆర్యా ఇటు రమ్ము.

[నటి ప్రవేశించి]

నటి.—ఆర్యా! ఇదిగో వచ్చితిని. ఏమాజ్ఞ? ఆర్యు లాజ్ఞాపింతురు గాత.

సూ.—ఆర్యా! నీ కిది తెలియునా?

సీ. శ్రీవీరభద్రుఁ డ ♦ న్యూబావల్లభుండు నం
 ద్యాలనామక మగ్ర♦హారకంబు
యద్భూతరాజితా♦య్యలుసోమయాజిర
 త్నంబుచే ఘననాయ♦కం బొనర్చె
మహితసజ్జ్యోతిష♦మండలమండన
 కౌండిన్యకందసం♦కలిత మేది
వంశ మున్న దది సు♦పర్వఘూర్వహామహా
 ధర్మోదయోదార♦ధరణి యాచు

నటి.—గీ. ఎఱుఁగ నేమి దీని ♦ నెందునఁ బుట్టిన
జ్ఞాననిధుల నిగమ♦సారవిదుల
పూర్వసుకవు లిట్లు ♦ పొగడుచుందురు వేల
సంఖ్య మీఱ శ్రోత్ర♦సరణిఁ బడఁగ.

గీ

మ. ధరభిద్దంతి దిశాగజంబుల బలెం ♦ దాఁ దాల్చుచు న్వైబుధీ
ధుర వేదాంతిగజేంద్రుఁ డిద్ధత తగ ♦ న్సూరిభపంక్తి న్మదో
ద్ధురదుర్వాదిమృగేంద్రు గెల్చి కుముదుం♦డుజ్జ్వ న్మృగేంద్రాత్త స
త్కరిదుష్కీర్తిని జాలమట్టునకు వి♦ద్వత్కోటియున్ సౌ నన్.

మఱియును.

శా. శ్రీరంగేశ్వర స్వోక్త్యధీనతఁ గన్ ♦ శేషుండు నీ వెంతయున్
సారంబు న్మతిమందరాద్రిఁ దరవ ♦ న్సారస్వతాంభోధి నిం
డారంగాఁ గవితామృతంబు కృతిసే♦వ్యం బయ్యె నవ్యంబు కృ
త్తారిశ్రీసుమనోమనోజ్ఞముల కా♦హా గొల్పదే సద్రుచిన్. ౭

ఇంతియ కాదు.

చ. బలమునఁ గామదేవుని స♦భాస్థలి గోమహిమం జయించి తి
ర్మలధరణీధరేశ్వరుఁడు ♦ మన్నన నియ్యఁ ద్రిలోకజేత నాఁ
గలుగునవాఖ్య శంకరుఁడు ♦ గారినిబోలె గ్రహించినాఁడ వీ
యిలపయి యల్లయాజి సమ♦ డెవ్వఁడు నీకిల సద్బుధాళిలోన్.

ఇం కొకటి.

సూ.—చాలుంజాలు నతివిస్తరమయ్యెను. ఉన్నవి వేనవేలిట్లనవద్య
ములగు పద్యములు. వానివలన నేమి? అనంతరపద్యోపశ్లోకితుఁ
డెల్లదీక్షితుఁడు గదా! అతని మనుమఁడును ఉమాపతిపండిత
పుత్త్రుఁడును.

క. మానితకౌండిన్యకుల
ప్రాణుఁడు కాశీపతికవి ♦ యతనికృతి ముకుం
దానందమిశ్రభాణము
పూని ప్రయోగింత మతివ ♦ పూర్ణముగాఁగన్.

అందువలన నిచ్చట (అను నర్థోక్తిలో)

నటి.—ఆర్యా! అచ్చెరు వచ్చెడువు!

క. అగుచుండు నతనిపలు కా
రఁగఁ గర్కశవక్రనిష్ఠు ♦ రము తర్కమునం
దగ మధురససందర్భం
బగు కావ్యమునందు లలిత ♦ మగు నేరీతిన్. ౧౦

సూ.—(పరిహాసముతో) నీవే చెప్పుము మఱి

క. ప్రణయాగ్రహమున నీ వా
క్షణము కఠినవైన మఱియు ♦ సత్ప్రేమరసా
ర్పణసార్ద్రహృదయవై మృదు
ఘృణితిం గొంటి వటు లతని ♦ భారతియుఁ బ్రియా. ౧౧

నటి.—ఒకపలుకే మృదులము కర్కశము నెట్లగు నని యడిగితిని. ఆర్యు లేమేమో వక్కాణించెదరు.

సూ.—ఇట విరోధ మేమున్నది? ఆ కవియే చెప్పుకొని యున్నవాఁడు.

మ. కటువై కర్కశవక్రవాగ్గహనత ♦ ర్కంబందు నాపల్కు దె
క్కటియై చాచు న్మృదులోక్తిసారసురభిం ♦ గావ్యంబున న్వాగ్విధా
నెటు లన్నం బ్రియవిప్రయుక్తవనితా ♦ హృత్కర్తనం గత్తెరై
యటఁ బూబంతి వరోపలాలితకుఁ గా ♦ దా కోమలం బెంతయున్.

నటి.—ఆకవిపలుకు కుసుమశ్రీవలె మృదులమా!

హా.—మృదు వీవాగ్గతి ఫుల్లపుష్పరమకు ♦ న్మేల్దీయనర్థక్రమం
బది మందప్రసరన్మరందమునకున్ ♦ వ్యంగ్యంబు సౌరభ్యసం

పదకుఁ సంగత మింకఁ గోయిలలకు ♦ ల్సద్వర్ణ్యలంచత్స్వరుల్
గద పీ రేకవి యావసంతునకు నే ♦ కశ్లాఘ్యుఁ డిచ్చోఁ గనన్. ౧౩

నటి.—(అంతట విలోకించి) ఆర్యుఁడా! యీప్రక్కఁ జూడుము చూడుము. ఈమామిడితోట వసంతాగమమును దెలుపుచున్నది.

* క. కిసలయకరసంపుటమునఁ
గుసుమాంజలి నాడు చెమటఁ ♦ గొని తీవ యిదే
శ్వసనహతతాళదళతా
ళసమంబుగఁ బాడె భ్రమర♦లకుయుఁ బేర్మిన్. ౧౪

సూత్ర.—ఆర్యా! చక్కఁగ నిరూపించితివి. ఇటుప్రక్కఁ గూడ.

ఉత్సాహ. మందమారుతాగ్రచలిత ♦ మంజుపల్లవముల మా
కందవీరుధమ్ము పిల్చు♦కరణిఁ గ్రాలె రక్తిచే
నంది కోకిలమ్ము వల్కు♦నట్లుగాఁ గుహూయటం
చొందెఁ బకుపాతయుక్తి ♦ నూని దాని మెల్లఁగన్. ౧౫

మఱియు నిక్కడను జూడుము.

చ. స్తనకలశప్రగల్భతల ♦ సత్సుమగుచ్ఛము దాల్చెఁ దేంట్లు మూఁక నిడి మదాలసత్వమునఁ ♦ గాంచెను వేణిసిరిన్ సరాగరీతిని జిగురాకు మేల్పెదవి♦తీరును బొందెను మొల్లతీవయుం గనిరె ఋతుప్రభావమునఁ ♦ గామినివిభ్రమ మిప్పు డందునన్.

ఆర్యా! మన యదృష్టవశమున నన్నియు నిమరియున్నయవి.

---

* క. అళికులకలరవతాళా, కులరుతి కనుసరణఁ బాడుఁ ♦ గోకిలసతి యాటలఁ గుసుమాంజలిఁ జల్లుఁ గి, సలయపుకరసంపుటమున ♦ సరిలత యెదుటన్.

మ. కవి కావ్యజ్ఞబుధేశ్వరుండొకఁ బికమ్మృదూ♦క్తశ్లాఘ్యు మీవేళ రా
ధవిటుం డంగజుతంత్రి కావ్యపతి యా♦తం డీసభాస్తారుల్
భువి సారజ్ఞులు మేము నాట్యమున నే♦ర్పుం గొంటి మిం కిద్ది శ్రీ
నవమూడేశ్వరునుత్సవంబు వెలయున్♦ నానార్థవఖుల్ సేకురన్.

కనుక నీ విట సంగీతము ననుష్ఠింపవలయును.

నటి:—క. కాకకులకలితనిస్వన
మాకలితముగా ముహూర్త♦మటు విడిచి తగన్
గోకిలతరుణుఁడు రమ్య
శ్రీకలితదళామ్రలతికఁ♦ గ్రీడించు నొగిన్. ౧౨

సూ.—(తలపంకించి) ఔరా! సంగీతమాధుర్యము.

(తెరలో)

గీ. మగఁడు మేల్కాని యిటఁ గూయు♦మాడ్కి నోఁచె
నకట వంచించె విధి యపి♦యాడి దైవ
మూర్చి నేఁ జేతఁ దనచెలిఁ♦ గూన నూడ్చి
కదలె నాప్రియ యెట్టులు♦ కటకట యిఁక. ౧౩

సూ.—(విని తెరవంకఁ బరికించి) ఇతఁడు మందరోద్యానవనగతుఁడై మంజరి నెడఁబాసినభుజంగశేఖరుఁ డనుభగవంతుఁ డగుముకుందుని వేషము ధరించినవామాతులేయుఁడు మధుకరుఁడు గదా ఇటుప్రక్కకే తిరుగుచున్నాఁడు గనుక మనమును దరువాతిపనులకు సిద్ధంపడి యుందము రమ్ము. (అని నిష్క్రమించిరి)

ఇది ప్రస్తావన.

[అంత ముందు చెప్పినరీతిని భుజంగశేఖరుఁడు ప్రవేశించును]

భుజం.—("మగఁడు మేల్కాని" యనుపద్యమును మరలఁ జదువుచు నాలోచించి) అప్పుడే నే నా

క. స్ఫుటఘనపులకకదంబముఁ
దటుకునఁ గుచకలశయుగళిఁ ♦ దాఁకుచును మదో
త్కట నవమధుమధురాధర
పుటబింబము నేల వేగ ♦ ముద్దిడ నైతిన్. ౨౦

(మరల నాలోచించుకొని) అప్పు డింతటి కైన నెట్లవకాశము? ఎందున కన

ఉ. కోమలశాద్వలంపుఁబొద♦కుం బద మొందెను లేదొ నేర్పుచే
నామెయిఁ జాటువాక్యముల ♦ నాడెనొ లేదొ యొకింత యింగిత
ప్రేమసమేతసాముగను ♦ దృష్టిని జూఁపెను లేదొ దైవమా
భామినిభర్త లేచెఁ గద ♦ పాపవశంబున నంతలోపలన్. ౨౧

దురదృష్టవంతుఁడ నగునేను మాత్రము.

చ. పులకవదూరువం దునుతు ♦ మూర్కొని మోమునుతమ్మిఁ గొఁగిట
న్నలుముచుఁ జన్నుదోయి వెస♦నొక్కుదు బిత్తరిపండుమోవి విం
తలఁ జెవిఁ జెప్ప నేమియొ వ♦దల్చెద నీవి నెపాన నంచుఁ గే
వలవిఫలాశలన్నిశను ♦ బల్మఱుఁ బుచ్చితి నొచ్చితిం గదున్. ౨౨

లేక యిట్లాగడచినవానిం జింతింపనేల (నిట్టూర్పు విడిచి) ఈ యుద్యానవనమునసే మరల నా ప్రోడ.

ఉ. ఊరువు లెక్కి బల్మి వెస ♦ నూడిచి నీవిని మేఖలాకలా
పారవభీతి మందచల♦నాలసమధ్యమమై రతిశ్రమో

దాఁగియు నల్పకూజితయు ♦ దష్టరదచ్ఛదయై మఱెంత నా
కోరికఁ దీర్పదే మరలఁ ♦ గోమలి మెల్లియు మెల్లి యుండియో.

(క్షణమాత్ర మాలోచించి) చాలు నీయనాగతకాలావగాహిని యగువాంఛావాహినియును. మఱేమన్న నింతవఱకు నమ్మఁ దగియున్నది.

గీ. అసితకుంతలభూషిత ♦ మాయతాక్ష
మరుణదశనచ్ఛదచ్ఛద ♦ మల్పహాస
మలఘుపీనకుచం బమి♦తావలగ్న
మతివయంగమె యెదుట నా♦కరయ మెఱయు. ౨౮

(తలంపునకుం దెచ్చుకొని) అల్పభాగ్యుఁడ నగునా కిదియును దుర్లభమే. ఏల యనఁగా (ఆకసమున) ఏ నీవు.

* క. పతియింటఁ బడితివి గద యు
వతి వెంటనె వాగురోరు♦వలయగహారిణీ
గతి నంటఁగఁ గల వింకే
గతి నాకంటి తెరు వలఁతి♦గతిఁ బ్రేయసిరో. ౨౯

(కన్నీటితో)

చ. పలుమఱు నూఁతగా భవద♦పాంగవిలాసతరంగపంక్తి యుం
తలిగినమారు నెంచి తృణ ♦ మట్లు స్వధైర్యత నుంటి వానిచే
నిలిపితి శంక వీడినను ♦ నీ విపు డేమిఁకఁ జేయఁ గాంతరో
గలుగు నెవండు రక్షకుఁడు♦గా గతి యేది వచింపు మెంతయున్.

* క. అతికంటకముగ నుండిన, మృతిపంటం బడినపోల్కి ♦ మెదల కపుడె నీ
పతియింటఁ బడితి వింకే, గతి నాకంటఁ బడఁగలవు ♦ కామిని మర్లన్.

మరల ("వానిచే నిలిపితి" మొదలుగాఁ జదువుచున్నాఁడు)

(తెరలో)

చ. ఉదయకుభృత్సమీపమున ♦ నుష్ణకరుం డుదయించె నల్లదే
యదె యమృతాంశుఁ డస్తగతి♦నందెను బాపి భవద్వియోగముఁ
మదిని సహింప కల్లదిగొ ♦ నాతి సమీపము చేరె నీకు నె
మ్మది గను మింక శోకమును ♦ మానుము కోకమ సద్వివేకమా.

భుజం.—(విన్నట్లభినయించి సంతసమున గన్నులనీటిం దుడుచుకొని) ప్రియావియోగవిక్లబమై శోకారవముఖరముఖ మగు నింటికో నేటిజక్కవపిట్ట నెల్లమెల్లనూఱడించు మక్కువ నీమందారుండు మంజరీవియుక్తుఁడ నగు నన్ను నాశ్వాసించువాఁ డయ్యె (ఆత్మం గూర్చి) హృదయమా! ధైర్యము నొందుము. ఈయుపశ్రుతి యవశ్యముగఁ బ్రియాసమాగమం బొనగూర్చును. (అని యాలోచించుకొని) మంజరిమగఁ డైనమాధవునకుఁ బయనము నేఁడే నిర్ణీత మైనది. ఈమంజరిని వెంటఁ బెట్టుకొన కెట్లు వెడలును? (సవిమర్శముగ) పైయుపశ్రుతివలన మగనికిమాత్రము పయనమును ఆనాప్రియురాలి కిచ్చుటనే యునికియు సూచితము లగుచున్నయవి. ఇందువలన నాకన్నివిధములను బ్రియాసమాగమము గలుగవలెను. (మఱియు నిట్టూర్పు విడిచి) ఏమియిది! అకృతసుకృతుఁడ నగునా కసంభావనీయమే సంభావనకు వచ్చుచున్నది!

గీ. చాలఁ గాలము మదనాగ్ని ♦ సంతపింపఁ
గలయు నిపు డెట్లొకో మాకుఁ ♦ గలిగె నిచట
సంతలోపలఁ బతి యొకఁ ♦ డడ్డ మయ్యె
నైన నాకోర్కి సంత్రాత ♦ మయ్యె దీన.

లేక,

గీ. బయలు వెడలఁడె నాథుఁ డే ♦ పనికి నైన
నిచట నేఁ జూడనే మఱి ♦ యిందుముఖిని

(గద్గదస్వరముతో)

గటకటా! యింతలోపలఁ గాముఁ ♦ డేచి
యమునివలెఁ గ్రూరుఁడై మర్మ ♦ మంట గ్రుచ్చు. ౨౯

(కొంచెము ధైర్య మవలంబించి) ఇతఁ డొక్కపెట్ట నేను నామీఁదనే.

గీ. మరుఁ డశోకామ్రకుముదాబ్జ♦మల్లికాశు
గముల విడిచిన సమసంఖ్య ♦ గల్గునట్టి
సతికరాధరనయనాస్య♦చంద్రహసిత
బాణముల ననుసంధించు ♦ వార కేను. ౩౦

(అని యాసారసలోచననే మానసమునఁ దలంచుకొనుచు) ఏమి సేయుదు? ప్రియురాలినే ధ్యానించుచున్నను విరహపారావారముం దాఁట లేక యున్నాఁడను. ఏల యన నాప్రియత మయును

గీ. చిఱునగవుతోడఁ దీయని♦చిగురుఁబెదవి
బీదనడుమునఁ గుండకుఁ ♦ బెనుచనుఁగవ
మెఱుపుఁ బోలినతనులత ♦ మెలఁత తలఁప
నాత్మ నలరించు విదిలించు ♦ హరిణనయన. ౩౧

(కొంచెముగ నవ్వి) మదీయహృదయదుశ్శీలత వింతగ నున్నది! ఏలయన నట్లైన నిది.

మ. అది పాదాంబుజ మూరుయుగ్మ మది మ♦ధ్యం బద్ది శ్రోణీస్థలం
బది య్యాపాటి యురోజరీతి యది నా♦భ్యావర్తగాంభీర్య మ
య్యది మో మద్ది యపాంగముగ్ధచలనం ♦ బన్వే వినీలాలకా
లదియ న్నం చెద వాఱు నిల్వదు తదీ♦యాంగమ్ములం దెంతయున్.

(స్పర్శసుఖ మభినయించి) ఏ మిది విభావరి ప్రభాతప్రాయ
మైనది

చ. మునుపటిగంధపుంజపరి♦పూర్ణసమంచితవాయువుల్ మొగి
డ్చినకుముదంపుగర్భములఁ ♦ జిక్కెనవో యన వీవకున్న వా
య్యన నవసౌరభంబు లగు♦నంకురవాయువు లివ్వి వీచు న
ప్పునఁ దగుపద్మినీరమణి ♦ ఫుల్లముఖాబ్జమునుండి వచ్చు నాన్.

(పడమటిదిక్కు మొగమై) ఇతఁ డిక్కడ

చ. జరఠమరాళమో యనఁగ ♦ జర్జరితాగ్రమయూఖపంక్తి ని
ర్భరగతిఁ బశ్చిమాంబునిధి♦పారమున న్నెల జాఱె

(పైవంకఁ జూచి) ఇటు మఱియు దానియం
బరపతయాళు లీఁక లనఁ ♦ బల్చనఁ బల్చనఁ గాంచుకాంతులన్
బొరలుచు నున్న వే మనినఁ ♦ బొందగుతారక లచ్చటచ్చటన్.

మఱియును

గీ. గగనజలనిధి నెలతెప్పఁ ♦ గడఁగి నిలిచి
పఱచి వెన్నెలవలత్రాళ్ళఁ ♦ బడినయట్టి
చుక్క లనుచేఁపగుంపులఁ ♦ గ్రక్కునఁ గొన
వంకదాశుఁడు చరమాద్రి ♦ కరుగు నిపుడు.

ఇంతియ కాదు.

గీ. గగనవనమున రాత్రి ♦ గా మృగాంకుఁ
డడఁగి నక్షత్రసేనతో ♦ నటఁ గరాగ్ర
లగ్న పాంథులఁ గొందఱ ♦ భగ్న పఱచి
ప్రొద్దు వొడిచినఁ బరువెత్తి ♦ పోవు నిపుడు. 3౬

వెండియును

ఉ. తారలకాంతి మాపుచు ని♦తాంతపుశోణిమ తూర్పుదిక్కు వి
స్తారము సేయుకాంతితతి ♦ శంక లొనర్చుచుఁ బ్రొద్దుపొడ్పుగాఁ
జేరును గుంపుచీఁకటులు ♦ చెందినభీతిని దేఁటు లన్నపం
బారఁగ నీలపద్మజర♦రాంతరసీమ నటంచు నెంచెదన్. 3౭

అందువలన నే నీ నిష్కుటవనము వెలివలని కిప్పుడ వెడల వలయును. (అని లేచి యింటిప్రహరిగోడ నెగిరి దుమికి తోట లోఁ బడి మేడలజాడలం గని)

గీ. కలపి యొక్కొక్కరై దండ ♦ మెలపి యట్లు
సరసపృథులోరుశాఖల ♦ దరశిథిలత
నంటి మేనుల మధురబిం♦బాధరంబు
నాని యానక కౌఁగిట ♦ నలముకొనుచు. 3౮

గీ. భూరినిశ్వాసవేగవి♦స్ఫురితగురుకు
చద్వయోద్ఘట్టనశ్లథులై ♦ స్తతులరతుల
శ్రాంతులై కామిజను లిట ♦ ససుఖముగను
జాలఁ బుణ్యమునఁ బరుంద్రు ♦ లీలతోడ. 3౯

మఱియు మఱికొంద ఱచ్చోటనే

సీ. నీవితో వసనంబు ♦ నిశ్శేషముగఁ దీసి
గజ్జె లింపుగఁ గాంచి ♦ గల్లుమనఁగ

నడుము క్రీడాంఘోళ♦నమున ఖిన్నత నొందఁ
జన్నుఁగవ యించుక ♦ చలన మందఁ
దఱచు కుండలములు ♦ తాండవం బొనరింప
నంచితంబుగ విక్ర♦మించి బడలి
కన్నుఁదమ్ములు కడ ♦ మిన్నక ముకుళించి
కాంతలు కాంతవ♦క్షముల వ్రాలి

గీ. రమ్యగతి మించుచట్టిపీ♦రాయితముల
సౌధపారావతంబులు ♦ సాంతముగను
గంఠకలకూజితంబుల♦కరణి మరలఁ
బల్కు నట శిష్యభావంబు ♦ కొలుపునట్లు. ౪౦

(కొన్నియడుగులు నడచి) ఎవఁడు వీఁడు కమలాపీడునింటి కోటం దిగి పర్యాయస్ఖలితచరణుం డగు తరుణుం డీదిక్కునకే యెదురు నడచుచున్నవాఁడు? (చక్కఁగాఁ జూచి తెలిసికొని తనలో) నాసఖుఁ డగువసంతకునకన్న నన్యుఁ డెవ్వం డిట్టినడ వడులం గడ ముట్టినవాఁడు?

(ప్రకాశముగ) మిత్త్రమా! వత్స వసంతకా! ఎక్కడ చాలఁ గాలమునకు నాకన్నులం జల్లపఱిచితివి.

(దిగులుడగ్గుత్తికలతో) ఏమనుచున్నావు? చెలికాఁడా! మెల్లమెల్లన మాటాడు మనియా?

వయస్యా! నీ కెవనివలన నీభయము?

ఏమనుచున్నావు? కమలాపీడునివలన ననియా?

సుహృన్మణీ! భీతి నొందకుము. (అని కైదండఁ గొని) ఉం డసి కమలాపీడులశతమును సహస్రమును.

గీ. జిష్ణు వైనను విధి యైన ♦ విష్ణు వైనఁ
జూసి యలికాక్షుఁ డాయష్ట♦మూర్తి యైన
నాదుసఖుఁ దాఁక నడుగంగఁ ♦ గాదు కాని
కడకుఁ జూడంగ నోర్వను ♦ గట్టి నమ్ము. ౪౧

(కొన్ని యడుగులు నడచి) ఏమిది యిప్పటికిని వడఁకుచునే యున్నావు! ఏమంటివి?

గీ. ఉద్యదుగ్రాసిచంచలా♦యుతకరాగ్రు
నుద్భ్రమచ్ఛోణితాతిశో♦ణోగ్రదృష్టి
దండధరచండు నాతని ♦ దండఁ జూచి
కటకటా! యేఁడు వడఁకఁడో ♦ కాని చెపుమ. ౪౨

అనియా?

నిజము నిజము కమలాపీడుఁ డట్టివాఁడే. ఐనను దూరమునం దున్నవాఁడు. నినుఁ గనుంగొనం బొసంగదు. లేక ఇవి ప్రియవయస్యునిస్వప్నవిజృంభణములుగా నుండ వలయును.

ఏమనుచున్నావు? నేనణుమాత్ర మైన నిట ననృతమాడను జుమా! నిజమే వాఁడు దూరమునం దున్నవాఁ డనుట. నే నప్పుడే యాబోటిచేటిమాటవలన నాటికొన్న నమ్మకమ్మున నాసరసిజనయనం గలసి మెలసి యసమశరసమరరససంభృతమానసుఁడనై మునుపటియటు లాయావిలాసముల నావిలాససదనమునఁ బవడంపుకోళ్ళతెరమంచమున జంకు కొంకు మాని శయనించి నెమ్మదిగ నీరాత్రి యంతయుఁ గడపితిని. ఈనీచుఁడు కమలాపీడుఁడు ఎప్పుడు వచ్చి కనుపడకుండఁ దనపడఁతుక నడనడిక నొడియఁగట్ట నెయ్యెడ డాఁగుకొనినదియు నే నెఱుంగను.

అంత నిశాంతమున సద్దుగాక యుండ నే నానిశాంతమునుండి వెడలుచు నంగణగతు నాఘాతుకుం గని యెఱింగితిని. అనియా?

హితతమా! కష్టము మిగులఁ గష్టము! మఱి యెట్లు తప్పించుకొని వచ్చితివి?

ఏమనుచున్నావు?

చ. కరమునఁ గత్తిఁ బూని ననుఁ ♦ గాంచి వధింపఁగ బైటితల్పు స
త్వరముగ మూయునంతకును ♦ దాఁటి యదృష్టముచేత నెట్టులో
తొరపడి కోఁటదారిఁ గొని ♦ దూఁకి మహోన్నతసాల మావిన
శ్వరఖలుబారిఁ దప్పి యిట ♦ వచ్చితిఁ జుల్కనగా నటంచు నా?

అదృష్టమున మరలఁ బుట్టినట్లు చెలికాఁడా!

ఏ మనుచున్నావు? మఱింత ప్రాణరక్షకుఁ డగుమిత్త్రుం జూచుట ననియా?

కాని గాసి నిలు నిలు. (విన్న ట్లభినయించి) నెచ్చెలీ! కమలాపీఠునిగేహమునం గలకలం బాధవుచున్నది. ఏమది?

(గద్గదస్వరముతో) ఏమనుచున్నావు? నిజముగ నాకరవాల కరుం డగుకమలాపీఠుండు ఆనాప్రాణవల్లభం గలవాణిం గీటడంగించెం గాఁబోలు! అందున నం దుదయించినయమందపరిజనాక్రందనం బిది! ఓసికలవాణీ! అయ్యో ప్రియురాలా! కట కటా! నానిమిత్తమున నీ కీజీవితఘాత వాటిల్లెనా? మదీయప్రాణవల్లభా! పతివ్యపదేశము నందినమహాపాతకియగు మృత్యువు ని న్నీగతి దుర్గతి నొందించెనా? లేక, పతి నేల నిందింపవలయు? నన్ను నేన నిందించుకొనఁదగి యున్నవాఁడ.

చ. కరభుజగంబులం బొదివి ♦ కంఠముఁ బ్రాణము లానఁ బ్రేమ య
స్గరళము నించితిం దరుణి ♦ గాత్రమునం దది కానిచో సుధో
త్కర మయి మున్ను నీతనువు ♦ త్వత్పతిదృష్టికి నింతలోన న
ట్లురుతరకోపపాత్రముగ ♦ నొప్పు న దెట్లు విచిత్రరీతిగాఁ. ౮౮

అనియా ?

వయస్యా ! కలకలమాత్రమునఁ గేవల మధీరునివలె నోర్వ
రానిశోకాగ్నిం బడి నీప్రాణముల నీవు లెక్కింపకున్నావు.

ఏమనుచున్నావు ? నాకును బ్రాణములయం దనభినివే
శమా ? ఏ నేను.

మ. పతి కోపించిన నేమి సేయు దయితః ♦స్వప్రాణనాడిం జగ
త్త్రితయైకాద్భుతజీవరత్నమును నీ♦రీతిం గుతర్కాత్మతం
గృతహంతం జడబుద్ధి జాల్మ నపకా♦రి న్నన్ను నేఁ బ్రోవఁ జూ
చితి దాని న్మఱి గావ నైతి నబలం ♦ జిన్నారిఁ బ్రాణప్రియః.

అనియా ?

(తనలో) ఏ మిది వయస్యునిశోకవేగ మప్రతీకారముగ నేర్ప
డెను ! ఏమి యిట నిఁకఁ జేయవలయు ? కాని యిట్లు చెప్పి
చూచెదను.

(ప్రకాశముగా) స్నిగ్ధుఁడా ! దానివిషయమునం గమలాపీడుఁ
డెట్లు ప్రవర్తించినదియుఁ జూడకయే కేవలకళకలముచేత నేదో
యొక యమంగళము నూహించుకొని పలుకుట గాని తలఁకుట
గాని పొగులుట గాని యనుచితము. అందున నం దేగి యా
కలవాణివృత్తాంతము సాంతముగ నిజము దెలిసికొందము రమ్ము.
(అని కొన్నియడుగులు నడచి చూచి) సవయస్కా ! కక్ష్యాంతర

నిష్ప్రకృపాణద్వితీయుం డైనవీఁ డెవండై యుండ నోపు? సగ ము గప్పినముసుఁగు గలతలతోఁ ద్వరగా వచ్చుచున్నవాఁడు.

(పరికించి) ఏమనుచున్నావు? వీఁడు నాయనుచరుఁడు కలకం ఠుఁడు నన్నుఁ జూచినయుల్లాసమునఁ జెరచెర నెదురఁ బఱతెం చెడిని. నేన వీని నిన్నటియానిశీథమునఁ గలవాణివిలాసగృహ ముం జొచ్చునప్పుడు నాయసిలత నొసంగి ముసుంగిడి కట్యాం తరమున నాకాపుదలకొఱకే యుంచితిని. అనియా?

కాని వీనినే యడుగుదము. ఓరీకలకంఠా! ఇటు రా రమ్ము.

(కత్తి నుత్తంసించి నమస్కరించి) ఏమనుచున్నావు? దేవ రవారిచెలికాఁ డైనమామేలిక ప్రాణములం దనపాదముల యందు యుంచుకొని నమ్ముకొనినజనమ్మును గూడ విడిచి తన్నుఁ దా రక్షించుకొనుటచే మంచిపనిఁ జేసినవాఁడు అనియా?

(తనలో) ఏమిది? చెలికానియెడ నుపాలంభనపరుఁ డైన వీఁడు కలవాణిపట్టునఁ గొంచియ మశుభమును సూచించు చున్నాఁడు.

(ప్రకాశముగ) ఓరీ! మూర్ఖుఁడా! ఇప్పుడే దుఃఖించుచున్న వీని నుటకింత నరుంతుదవచనముల దుఃఖపఱచెద వేమి?

ఏమనుచున్నావు? తమవయస్యుఁడు వగ నొందుచున్నాఁ డేమి? అనియా?

వసంతకా! ఏమనుచున్నావు? నిజవల్లభ యైనకలవాణిం గమలాపీడుఁడు చంపుచుండఁ గాపాడువార లేరును లేరై రిగదా! అనియా?

కలకంఠా! ఏమనుచున్నావు? మఱేమి ఏవారును రక్షిం చినవారు గారు.

(అనునర్థోక్తియందు) (వయస్యా! (కన్నీటిడగ్గుత్తికలతో) ఏమనుచున్నావు?

చ. కువలయమాల నానమెయిఁ ♦ గూరిమితోడ విహారలీల నీ
దవుగళమందు నుంచితిఁ గ♦దా చెలి యాకరయుగ్మ మెత్తి యా
నవభవ మంటుబంగరుట♦నంటిరుచిం దగుబొందె నా సమా
ర్గవ మగుకంఠ మ ట్లసిల♦తాకశినాహతిపాత్ర మాయెఁగా. రన్

అనియా?

(తనలో) ఎట్లీస్నేహితు నూఱడింతును?

చ. పలుకక యున్న నిర్ఘృణత ♦ వాయుము శోక మనం గఠోర వాఁ
బలుమ ఱేఁకేల శోక మను ♦ వాక్యము నింద సదానుశోచన౯
బల మగుఁ బూర్వశోక మది ♦ నమ్మినమిత్త్రిలు శోకవంతు నే
వలసుననూఱడింతురో యు♦పాయముతోఁ బదుమిత్త్రిఁ దేర్పఁగ౯.

(ప్రకాశముగ) అసంగతప్రలాపి యగుపీనినుండి కషవఱకు వినక హితుఁడా యిటు విలపించుట యయుక్తము.

ఓరీ! ఏమనుచున్నావు? ఇది యిట్లే. ఇతఁడు నామాట తుదముట్ట వినఁడు అనియా?

కాని పూర్ణముగానే చెప్పుము.

ఏమనుచున్నావు? అవధరింతురుగాత. ఇఁక దీని నిట్లు సాంతముగఁ జెప్పుచున్నాను. ఆపెను దనబుద్ధి యొక్కటి దప్ప నెవ్వరును రక్షించినవారు కారనియా?

వింటివా? వయస్యా! నీప్రియవల్లభ తనబుద్ధిచే రక్షింపఁ బడినట్లు. చెప్పినట్టాయెఁ గదా! కాన నీయమంగళదుఃఖము నీకఁ జాలింపుము. ప్రకాశముగానే యడుగుదము (అనియు త్తరీయపుఁజెఱఁగునఁ గన్నీరు దుడిచి కలకంఠుం జూచి)

ఓరీ! కలకంఠా! అదియు నెట్లో తప్పించుకొని సౌభాగ్య వీథిం బ్రవేశించె నేమి? అచ్చట స్వైరిణులు పతికిఁ గాని క్షితి పతికిఁ గాని భీతి పడవలసి యుండదు.

వయస్యా! ఏమనుచున్నావు? అట్లామదనమదకరిణి యగు నాతరుణీమణి గణికాసరణికి దిగినయెడ నప్పుడు

గీ. చందురుని ముద్దుఁ గొనుమేడ♦యందుఁ దూఁగు
ముత్తికవితానమంచసీ♦మను బరుండి
యురముపై నెప్పుడును జెలి♦ నునిచి నేను
రాత్రిదినభేద మెఱుఁగని♦గతి వసింతు. ౭౮

అనియా?

కలకంఠా! ఏమనుచున్నావు? దేవరా! అది యట్లయగును.

ఉ. దానిఘనస్తనద్వయము ♦ దానివిలాసివికాసినేత్రముల్
దానిముఖాబ్జసంపదయు ♦ దానివినీలపుఁగేశపాశముం
దానిసదారుణాధరము ♦ దానిస్మితంబును మించఁ గాంచఁ దా
నేనరుఁడె క్లెఱుంగు దిన♦మిద్ది దినం బని రాత్రి రాత్రిగాఁ. ౭౯

అనియా?

అట్లైన మఱి యప్పు డాకలవాణి యేమి చేసినది?

ఏమనుచున్నావు? దేవరా! ఎప్పు డీతఁ డింటనుండి వెడలి వేగముగ గృహావనమార్గమునఁ గదలెనో యప్పుడే నేర్పరి యగు నాపె తనసొమ్ముల నొలిచి యెచ్చటనో దాఁచి యొమ్ము మోఁదు

కొనుచు « అదె యదె చోరుఁడు నాయాభరణమ్ము లపహరించి పరువెత్తుచున్నాఁడు. అయ్యో! చచ్చితిని. అక్కటా! దిక్కు లేదయ్యో. దూరదేశమునుండి జేపు నామగం డరుదేర నే నేమని చెప్పుకొందును? ఏమి సేయుదును? గతి యేది? కాచువాఁ డెవ్వఁడు?" అని మిగులఁ బొగులుచు నశ్రుధారాకీర్ణలోచ నయై యింటనుండి బయలువెడలెను అనియా?

(సబహుమానముగ) బళిబళి కలవాణీ! సెబాసు! వయ స్యా! నీప్రేయసిపతివ్రతానుసరణచాతురి వింత యైనదిగదా! ఆవల నావల.

ఏ మనుచున్నావు? అంత నప్పు డాకమలాపీడుఁ డంతయుఁ జోరవిలాసమే కా నెదం దలంచి, « ఓ హృదయవల్లభా! భయా కులవు కా వలదు కావలదు. నీప్రాణరక్షకుఁడు కమలాపీడుఁ డిదిగో సమీపించె" నని పలికి కరవాలపాణియై యాగృహో పవనమునే ప్రవేశించె. నే నంతలోన ధాన్యశూన్యభాండము నుండి మెల్లన వెడలి దేవరచరణసన్నిధి కరుదెంచితిని. అనియా?

నెచ్చెలీ! ఆనితంబిని నీపురాతనసుకృతవిభవమున నీయా పద నపనయించుకొనెను.

ఏమనుచున్నావు? దానినైపుణ్యాపుణ్యాసంపద చేత నే యని చెప్పవలయును. అనియా?

కాని నీవు గోరినయట్లే కానిమ్ము (అని కొన్ని యడుగులు నడచి వ్రేలితోఁ జూపుచు) ఇ దెవతి? ఏ యిది

ఉ. ఇంచుక జాఱుచీరముడి ♦ నెత్తి కరంబునఁ దాల్చి యూర్పులక్షా
సంచలితమ్ముఁ జన్నుఁగవఁ ♦ జక్కు నమర్చుచు మాటిమాటికిక్షా

గొంచిక మీాఱి నల్దెసలఁ ♦ గొంకుచుఁ జూచుచు నేగుచున్న దీ
చంచలనేత్ర వేగమున ♦ జాఱుచు ద్రుగ్గుచు సారెసారెకుఁ. ౫౦

ఏ మనుచున్నావు? ఇది రత్నగుప్తునికోడలు, దీనిం గుఱు తెఱుంగవా? అనియా?

అట్లైనం గుఱుతించితిని. ఇది కదా!

మ. పని యున్న న్వొలి కేగ దెప్ప డొరుఁ ద్రో♦వం జూడ దచ్చంపుసా
ధ్వని బోలుం గురుసేవఁ దప్పదు పతిం ♦ బ్రీతాంతరుం జేయు న
త్తను సేవించు నిశీథవేళకడ ♦ నిద్రం జెందఁగా నెల్ల రం
గన తా నేగి విటాళితోఁ గలసి యే♦కాంతంబ క్రీడించెడిన్. ౫౧

ఏ మనుచున్నావు?

క. నెలఁత యిది యొకతియే కాం
తలలోనన్ ధన్య సుఖము ♦ తగుశీలంబున్
వెలయఁ బవ లతిపతివ్రత
కులసతులన్ రాత్రి యైనఁ ♦ గులటలఁ గలయున్. ౫౨
అనియా?

వయస్యా! బాగుగఁ జెప్పితివి! (తిరిగి చూచి), చూడు చూడు. ఇట నిది.

క. తనబాటసవ్రేలితోఁ ద
ర్జనితోఁ గొని పెదవిఁ జూచు ♦ జనుల న్మఱియున్
జనుఁగవఁ బయ్యెద నెత్తుచుఁ
గనుఁ బుణుకుం జింతసేయుఁ ♦ గామిని కంటే. ౫౩

ఏమనుచున్నావు? నెచ్చెలీ! ఇటఁ జూడుము చూడుము.

ఉ. ఊరువులం జలించెడుకు♦చోపరిచేలచెఱంగుఁ జక్కఁగాఁ
జేరుప జాఱుకొప్పుముడిఁ ♦ జేరుపఁ జేతులు సాఁపఁ జాఱఁగాఁ
జీర యొకింత లోలమణి♦చిత్రితకాంచిక సంటి నాభికా
సారము మందమందముగ ♦ సర్వజనేక్షణమోదదం బగున్. ౫౮

అనియా?

(మఱియొకదాని నిర్దేశించి)

మ. అరయన్ శోణితశోణకోణచపల♦వ్యాపృత్తతారేక్షణం
బురుసీత్కారచలాధరం బతివమో ♦ ముద్భ్రాంత పూఁ గావునన్
చరమాంగప్రతిలగ్నతాంతకతిచి♦చ్ఛయ్యాప్రసూనంబులన్
మఱుఁ జేరంధ్రిగ వేసి బాణతతిఁ గ్రు♦మ్మం బోలు నా నెంచెదన్.

(క్షణమాత్ర మాలోచించి) ఏమనుచున్నావు? వయస్యా! వంచన సేయక నిజమే చెప్పనెడఁ గొంచియ మడుగుచున్నాను. అనియా?

పూర్వ మెప్పుడైన నే నిజము కానిమాటం గొంచెము సెప్పియుంటి నేమి? ఇప్పుడు నట్లే నచింతు ననుటకు.

ఏమనుచున్నావు?

అంగము కృశ మగుచున్న ద
పాంగము నిద్రాలయంబు♦పద్ధతి దెల్పుం
బొంగెడునూరువు లివియుఁ గ
నంగ భవద్విరహశిఖిఘ♦నత్వము దెలుపున్. ౫౯

దీనికి హేతు వే మనియా?

(తనలో) నే నెంత దాఁచుకొనియున్నను ఇతఁ డెట్లెఱింగెను? (ప్రకాశముగ) హేతు వున్నది (చెవిలో నిది యిట్లనె)

ఏమనుచున్నావు? ఇప్పుడ యిప్పురీపురోహితపుత్త్రి స్వీతి హోత్రు నాశ్రయింపుము. అనియా?

ఇప్పు డాశ్రయింపవలసిన దేమున్నది? అతఁడు నాకు బాల్య మిత్త్రుఁడు.

ఏమనుచున్నావు? అట్లయిన నీవలన వృత్తాంత మంతయు వినిన వెనుక నా కార్తాంతికశిరోమణి తాన యేదియో యొకయం తరాయమును సూచించి దానికిఁ గాంతనిశాంతమునకుఁ బయన మనువృత్తాంతమును సెలువును. అనియా?

స్నిగ్ధోత్తమా! బాగుగ నాలోచించితివి. ఇప్పు డప్పురోహిత సుతుఁ డెక్కడ నుండును?

(విమర్శించుకొని) ఏమనుచున్నావు? నియతముగ దేవతా ర్చనకొఱకుఁ బువ్వులఁ గోయుటకై పురోద్యానమం దుండును అనియా?

కలకంఠా! ఏ మనుచున్నావు? దేవతార్చనకొఱకుఁ గాదు. చేటికార్చనకొఱ కనవలయును. అనియా?

ఓసీ! దుర్మతీ! పూజార్హులవిషయమునను ఏదో కొం చెము వదరుచున్నావే!

ఏమనుచున్నావు? ఇతఁడు పూజార్హుఁడా? ఎట్లగు?

క. ఇల శాంతిహోమబలిక
ర్మల దక్షిణ యనుచుఁ గొన్న ♦ మాడలను బణం
బులఁ జేసి చేటికాపద
జలజములకు వందనంబు ♦ సలుపుం దినముం. ౫౭

అనియా?

వయస్యా! ఏమనుచున్నావు? ఇది నిజ మనియే తలంప వచ్చును.

ఉ. చిమ్మనుచీఁకటింటిగొంబఁ ♦ జేరి శ్రమం గనులార్చు చల్ల సా
యమ్మునఁ గొన్న దక్షిణల ♦ నాఁచి పణమ్ముగ సాని నిద్దురం
గ్రమ్మెడుదాఁకఁ గొల్చి తగ ♦ రాఁ బనిక త్తియ లింటి కంతకుం
బొమ్మ లనం బురోహితుల♦పుత్త్రిలు వేఁగుదు రందు రాత్రులన్.

అనియా?

(ఉపహాసముతో) సవయస్యా! నీ వెఱుంగవు.

గీ. కలరు గొందఱు పురి గణి♦కాని శాంత
ఘటితఘటచేటికావిటుల్ ♦ గాని నాదు
సఖుఁడు పరమోషిదున్నత♦ స్తనకరీంద్ర
కుంభపరిరంభముల ఱొమ్ముఁ ♦ గొమరుపఱచు.

అందున నే నుద్యానవాటిం జేరి పౌరోహితతనూజు నన్వే షించెద. హితతమా! నీ వెచ్చటి కేగుచున్నావు మఱి?

ఏమనుచున్నావు? వేశవాటిక కనియా?

నీవేగెడు దారులు సుఖకరము లగుం గాక. (కొన్ని యడుగులు నడిచి)

ఇదిగదా! అడ్డము లేనిపొగరుమిగులున నుప్పొంగి మించు నించువిలుకానివింటిటంకార మనుశంకం గ్రమ్మించుతుమ్మెదకొద మలరొదల ముఖరము లగుశిఖరములును, లలితరసాలకిసలయాంక లనమహితపరభృతకులబహుళకోలాహలములుం గలిగి మంద మందస్యందమానమకరందబిందుసందోహపరిపూరితకుసుమపరా

గపరంపరాకల్పితాలవాలరేఖ యగువనరేఖ ప్రకాశించుచున్నది. (వనప్రవేశ మభినయించి చూచి) ఇచట

క. కుసుమరజస్సైకతమధు
రసవాహినుల న్మిళిందరాజి సమంద
శ్వసనపటుకర్ణధార
ప్రసవప్లవముల విహారరతిఁ గ్రీడించున్. ౬౦

వేఱుదెసఁ జూచి ప్రభాతపర్యంతము పౌరజారిణు లిందె విహరింతురు కాఁబోలు నదెట్లన,

చ. అవి స్మరకేళిభగ్నవలయమ్ములు పల్లవతల్ప మిద్ది యీ
యవి చికురాపతత్సుమము లారుపరిష్కృతభూమి యిద్ది యీ
యవి పదలిప్తలక్తకము లయ్యది విస్మృతహారయష్టి యీ
యవి కమనాళిపాదకమలాంకనధన్యతమస్థలంబులున్. ౬౧

(కొన్నియడుగులు గడచి) ఉద్యానపాలిక యగుమరాళిక యా యే మిది? ఓసిచెలీ మరాళికా! మామిత్త్రుఁడైనవీతిహోత్రుఁడు కుసుమాపచయమున కిచ్చట వచ్చి యున్నవాఁ డేమి?

ఏమనుచున్నావు? మఱేమి? ఇప్పుడే పూలపుటికం జేతనిడుకొని దక్షిణపుదిక్కు పాదపపంక్తిం బ్రవేశించెను. అనియా?

సరి. అదే మార్గము చూపుము. ఏమనుచున్నావు? ఇటులిటులు అనియా?

(కొన్నియడుగులు గడచి) ఓసకియా! చూడుము చూడుము.

క. ఏగతి మరందపూరా
భోగం బానరించు నామ్రభూజం బిది తా

నాగతి సదాగతియును బ
రాగముతోఁ బెంచుఁ బాదుఁ ♦ బ్రబలముగాఁగన్. ౬౨

నిర్దేశించి

గీ. భూరిసుమరసపరిమళ ♦ పూర మగుచు
ధీరగంభీరభృంగఝుం ♦ కార మైన
మంజులరసాలపుంజని ♦ కుంజమందు
సరసులవిహారములు మీఱు ♦ సరసముగను. ౬౩

ఏ మనుచున్నావు? అయ్యా! ఎఱుఁగుదును. అనియా.
(దానినే మరలఁ జదువుచున్నది.)

(మఱియు మఱియొకదిక్కు నవలోకించి విషాదముతోడనే)

మ. తమి సీనిప్పతిఁతోన్ణ బాష్పసలిలా ♦ తాన్తాంకురశ్రీకరుం
జమహి న్వల్లభవిప్రలబ్ధవనితా ♦ సంక్షిప్తమై భాసురా
సమబాణాసినికృత్తగాత్రపతిత ♦ స్త్యానామిష ప్రోచ్ఛ్రయ
క్రమమై శయ్య యశోకపల్లవయుతిం ♦ గాన్పించు నిచ్చోటునన్.

ఏమనుచున్నావు? ఇటు చూతుము. భవద్వయస్యుఁ డితఁ
డనియా!

(చూచి సంతసమున) ఏమిది వయస్యుఁ డెదుటనే కనఁబడు
చున్నవాఁడు.

గీ. పూలపుట్టిక చేతఁ బూనఁగఁ ♦ గొమ్మ నటీడ్చి
యెంట లేనఁ దేఁటి ♦ వితతి గనుచుఁ
గుడికరంబు నెత్తి ♦ గోరంటపువ్వులఁ
గోయు నితఁడు చూడఁ ♦ గోరినతఁడు. ౬౪

(జగ్గతి) మిత్త్రమా! (అనునర్థోక్తిలోనసే త్వరపాటుతో కొమ్ము విడిచి క్షణకాల మాలోచించి) ఏమనుచున్నావు? ఆప్తుండా! ఇపుడు నిన్ను గుఱుతించుటే యశక్యమైనది! ఎందువలన ననఁగా.

గీ. చెక్కిళులఁ దెలుపెక్కెఁ గృశించె మేను
కరము మఱి పండుమోవియుఁ ♦ గమలెఁ గన్నుఁ
గవయు మిపులంగ వాడెను ♦ గానఁ బసునిఁ
గాఁ దలంచితి నిన్ను నేఁ ♦ గాదె యిపుడు. ౬౬

ఇంతియ కాదు.

చ. తుషవ నవాశ్రుపూర మర ♦ దోఁపఁగ రక్తిమ మీఱ నెంతయుఁ
నుసుఁగుట ఱెప్ప లప్రసర♦ముం గొనుచూపుల నొప్పుచున్న నీ
వెడఁదవిలోచనద్వయము ♦ వే దెలుపు న్వివరంబుగా మదిం
బడఁతివియుక్తిదుఃఖ మతి ♦ భారముగాఁ గల దంచు నాకిటన్.

అంమన మంజరి మగనిగీమున కేగె నేమి? అనియా?

(తనలో) చెప్పకమున్న నాయీరహస్య మీతం డెట్లెఱింగెను? లేక, దైవజ్ఞులకుఁ దెలియని దేమున్నది? (ప్రకాశముగ) తాము జ్యోతిషశాస్త్రదృష్టివలన మచ్చరిత మెఱింగితి రేమి?

క. అక్కమలలోచనను న
న్నక్కడ నిష్కుటవనంబు ♦ నందుఁ గలుపునా
యొక్కజఃగావతి యను చెలి
దక్కఁ బరుం డెఱుఁగఁ జెట్టి తఱి ♦ నెవఁ డైనన్. ౬౮

(నవ్వి) ఏమనుచున్నావు? దీనిం దెలియుటకు జ్యోతిశ్శాస్త్రవీక్షణాపేక్షయుఁ గావలయునేమి? ఏలయన?

గీ. ఎంతగా దాఁచినను బర♦కాంతలరతి
కొన్నిదినములలోపల ♦ మిన్ను ముట్టు
లోఁతు గలనీటిబురదలోఁ ♦ బాతనైన
వెలికిఁ దామరతీవియ ♦ వెడల కున్నె. ౬౯

అనియా?

అట్లగు నేని మఱి యేమని యాపద్మముఖిం జుట్టలు నిందింపరు? మఱియుం బరిహరింపరు?

ఏమనుచున్నావు? ఇట్లనకుము

క. అందఱుఁ గల యీసుచరిత
మంద తెలుసుగుదురు గాని ♦ యారూఢిమెయి
న్నిందింపరు నిపుణులు నీ
రందఱును బరస్పరము భ♦యంబు కలిమిచేఁ. ౭౦

అందునం గొన్నిదినములలో నది తాన యాబందుగులబలఁగమునుండి తొలఁగఁగలదు. అనియా?

(ఊర్చి) ఇప్పుడ యాహరిణాక్షి శార్దూలవదనమునుండి తొలఁగఁ గలిగెనేని యామీఁద నంతయు నూహించుకొన వచ్చును.

ఏ మనుచున్నావు? నీయం దమందస్నేహము గలజటావతి నిన్నటిరాత్రియందే "వత్సా మందారదుహిత యగుమంజరీ పతి మందిరకందరము చెందునది కాకుండునట్లు ముందుముందు యత్నపడవలయును" అని తెలిపినది; గనుక, భగవతి యగునా జటావతియుపదేశము మొదలఁ గలిగినది. ఈవల సుహృదుసినిదేశము గలిగినది. ఈరెంటను మంజరీగమనప్రసంగభంజనము భవన్మనోంబుజరంజనము నవశ్యము నెఱవేఱుపవలసినదియే అనియా?

(తనలో) ఔరా! నాయందాభగవతికిఁ గలప్రసాదాతిశయము! ఇట్లు నే వేఁడుకొనకున్నను అనుయోగింపకున్నను దనంతఁబూనిక నూని నాకు మేలునే చేయుచున్నది. (ప్రకాశముగ) మాకొఱ కిట్లు కృతనిశ్చయుఁడ వగు నీవిషయముగ

క. తనయంత చతురుఁడై సహ
జనితప్రేమరసుఁడైన ♦ జనునిపయిం దాఁ
దనబరువు డించు వానికి
వినఁ జెప్పఁగఁ దగిన దేమి ♦ వేఱు గల దిఁకన్. ౭౧

కాన నిప్పుడు త్వరతో నీవు వెడలవలయును.

ఏ మనుచున్నావు? ఇదిగో నేఁ బోయి వచ్చెదను. అనియా?

(చూచి) నామిత్త్రుఁ డతిక్రాంతప్రమదవనప్రాంతుఁ డయ్యెను.

మరాళికా! ఏమనుచున్నావు? ఇటఁ గమలమిత్త్రుఁడగు మిత్రుఁడును ఆక్రాంతపూర్వగిరి పర్యంతుఁ డయ్యెను. అనియా?

(ప్రాచి నీక్షించి)

గీ. వికసదంబుజనేత్రసం♦వీక్షితుఁడయి
కరముల రథాంగయుగకుచ♦భరము పుణికి
యల్ల యరుణప్రభాధర ♦ మైనవార
వనితముఖ మానె రవి యిప్డు ♦ పలుమఱుగను. ౭౨

లేక,

చ. పలుమఱు రాత్రి యంత గడ♦వన్ లవణోదధిఁ ద్రావి యూర్వ మీ
వలఁ దపనచ్ఛలంబునను ♦ వారక పిండుగఁ గట్టి వచ్చెఁ జు

క్క లనెడుబుగ్గగుంపులను ♦ గాంచినమి న్నను వెల్లిఁ ద్రావఁగాఁ
దలపడి యంచు నాదుమదిఁ ♦ దథ్యముగాఁగఁ దలంతు నెంతయున్.

(ఎడమప్రక్కం గని)

గీ. విరియుతామర మొగ్గల♦వెలికి మెల్లఁ
బాఱుకడలేనితుమ్మెద♦బారుతీరుఁ
గనిన మారునిచే నున్న♦కత్తిసారు
నౌర యిటుఁ దలఁపించును ♦ దూరమునకు. ౭౮

ఏమనుచున్నావు? అందువలనఁ దేఁటికూటువుల బైటికి విడుచునది చలిదితామరగదా! అనియా?

అట్లైన నిపుడు వికసించుచున్నకమలములను గనుపఱపుము.

(వ్రేలితో నిర్దేశించి) ఏమనుచున్నావు? దీని నాలోకింపు మాలోకింపు మేమన.

గీ. ఇందిరాసుందరవిహార♦మందిరమున
గంధతుందిలమకరంద♦బంధురమునఁ
గ్రందుకొనె ముంద రరవింద♦కందరమున
మందమందముగ మిలింద♦బృంద మిందు. ౭౯

అనియా?

(అని తలయూఁచి దానినే మరలఁ జదివి) ఏమిది యపూర్వముగనే చెప్పితివి సమసంస్కృతప్రాకృతపదహృద్య మగు పద్యమును!

(పద్మినిం గూర్చి)

గీ. లోకబంధుఁడు విభుఁ డను♦లోకవాద
మీకరగ్రహమున నింతె ♦ యోకమలిని

భ్రమర మేశంక లేక తాఁ ♦ బవలు రేయు
ననుభవించును నీరస ♦ మధికముగను. ౭౬

లేక,

చ. కుణగణనంబునం దిరిగి ♦ సంభవమాది రజోభవాంతముౕ
దినములు మీఱెఁ దేఁటి యిది♦నీకయి యెప్డు ఋతూత్సవంబు గాం
చిన నిటు దక్షిణానిలుని♦చే నుపభోగముఁ జెంద లోక మే
మనుఁ గను మెట్లు లోర్చు నది ♦ యంబుజనీమణి నీవ చెప్పవమా.

(మగలఁ జూచి)

గీ. కలువపుప్పొడి బసుమంబు♦గాఁగఁ బూసి
సలిపి మధుపాన మేమేమొ ♦ పలికి పాడి
పద్మసద్మాంగణమ్ముల ♦ భ్రమరపంక్తి
పూని కాపాలికవ్రత♦ము నిది చొచ్చె. ౭౮

(మఱియొకయడుగు నడచి) ఓసీ! చూడు మఱి వీఁడు పౌరాణికుఁ డగుముద్గలభట్టు ఇటుప్రక్కకే వచ్చుచున్నవాఁడు.

ఏ మనుచున్నావు? ఎఱుఁగుదు నెఱుఁగుదు నీదొంగవిటుని. వీఁడు గదా!

గీ. చదువు నట్టట్టులు పురాణ♦సమితి సమితిఁ
జెప్పు నట్టట్టు లర్థంబు ♦ విప్పి త్రిప్పి
చూచు నట్టట్టు చూపులఁ ♦ జూచి పలువ
బాలవిధవలు మదిఁ దన్ను ♦ వలచునట్లు. ౭౯

ఇది విను మఱి వీనిపేరు ముద్గలభట్టు అని కదా పిలిచెదరు. నిజమునకు వీనిపేర్లు చిదంబరభట్టు అనియా?

సత్యమే చిదంబరభట్టని తండ్రి పెట్టినపేరు. ఘూర్జరులు ముద్గలభట్టని ముద్దుపేరునం బిలిచెదరు. కాని గాని వీనితో మాటాడుదము.

(ఉపసర్పించి కుడిచేతి నెత్తి) ఓ పౌరాణికోత్తమా! భుజంగశేఖరుఁడు ప్రణమిల్లుచున్నవాఁడు.

ఏమనుచున్నావు? సకలరతికలాకలాపదేశికుఁడవగునీ యెడ నో చెలికాఁడా! యేమని నే నాశీర్వదింతును. అనియా?

(అడఁకువతో) ఏమిది వట్టిమాటలతోడనే నీవు నాయెడ గౌరవము నారోపించుచున్నవాఁడవు!

ఏమనుచున్నావు? నామాటలను గూడ వట్టివానిఁగాఁ దలంచుచున్నావుగదా! సరి. నీమనస్సున నీవే స్మరింతువు గాని యిప్పుడు.

చ. నిలువఁ బరుండ నాఁడి నగి ♦ నేర్పి రహస్యము లాడ గొల్లత
ల్లలవఁగఁ బిన్ననాఁడె రతి♦పాఠము నేర్పఁగ లేదె కృష్ణ యు
య్యాలపయి నూఁగుదంభమున ♦ నాటగ నీపయిఁ దీర్ప లేదె యు
చ్చలదలకస్తనాధరని♦తంబక మించుకరీతి బాలికల్. ౹౭౦

అనియా?

కానిమ్ము. ఇప్పు డెవనిభవనమ్ము పావనమ్ము నొనరింప నుద్యమము?

ఏమనుచున్నావు? ఘూర్జరుఁడగునిర్జరదాసుని గృహము ననియా?

(తనలో)

గీ. కద కలావతినయనయు♦గం బలోహ
నిగళయుగరీతి నీతని ♦ నిలిపి కట్టు
గాన నేపని నైనను ♦ గాని మాని
పవలు రాతిరి వానిల్లుఁ ♦ బాయకుండు. ౨౧

(ప్రకాశముగ) అట్లైనం గృహిణి నని వక్కాణింపవలయును.

ఏమనుచున్నావు. ఆ! ఆపె యీజగంబునే పావనం బొ
రింపఁ జాలువిశ్రుతసుకృతభరితచరిత గదా! అనియా ?

(కౌతూహలముతో) అట్లైనం దానిపవిత్రచరిత్రంబుం గొంత
యెఱిఁగింపుము.

ఏమనుచున్నావు ?

గీ. దానిమధ్యమంబు ♦ తద్విష్ణుపద మగుఁ
జన్నుదోయి యగును ♦ శైవపదము
వదనకమల మెన్న ♦ బ్రహ్మపదం బగు
నాలికచతతి సుమ♦నఃపదంబు. ౨౨

గీ. అధర మరుణధరమ♦హాస్థల మగును శ్రీ
రంగభూమి మేను ♦ రమణివాణి
మధుర నిర్ఝరులకు ♦ మాన్య యెప్పుడు దాని
పుణ్యచరిత మెంత ♦ పొగడఁ గలను. ౨3

అనియా ?

(బహుమానముతో) కనుకనే తా మింతగౌరవవంతుల రగు
ట. కాని గాని తమవిషయమునం దాని మనోవృత్తి యేరీతిగ
నున్నది ?

ఏమనుచున్నావు? నెచ్చెలీ వింతగా నడిగెద వేమి? పురుషోత్తమదేవుఁడ వగునీ కిది సమర్పించెద. ననునర్థము గలమంత్రముతో నావధూటి సాయంతననీరాజనసమయమున వీటికోటి నర్పించుచున్నది. అనియా?

నే నెఱింగినది మఱియొకటి కలదు.

గీ. ఉవిద ధర్మోపదేశగు♦రు వని సర్వ
వంచనను బాహ్యసేవనా♦ప్రతతి చేయు
లోన రతిదేశికుం డని ♦ తా ననంగ
తత్త్వమే నీకు నిడు గురు♦దక్షిణగను. ౨౪

(ఆదరణలేనట్లు) ఏమనుచున్నావు? ఇంతటనే నాకొదవిన సామ్రాజ్య మేమి?

గీ. గూఢకూర్పాసకుచపద్మ♦కుట్మలయుత
ఘూర్జరసతీరతిని మదిఁ ♦ గోరు నేఁడు
చోళదురుపద్రవాపేత♦చోళయువతి
పీనకుచగుచ్ఛమండలా♦ధీనకరుఁడు. ౨౫

అనియా?

(తనలో) జన మంతయుఁ దమజాతిరీతినే ప్రియముగ నెంచును.

క. తమతమజాతులనాతుల
రమణులు గోరుదురు మిగుల ♦ రక్తిని నన్యో
న్యముగా నగునే శుకపిక
రమణీరమణులకుఁ బొందు ♦ రాగము మిగులన్. ౨౬

(ప్రకాశముగా) చోళలోలనయనలపై నీకింత పక్షపాత మేమి?

చ. మొగి గుజరాతినాతిచను◆మొగ్గలు కంచుళి దాఁగి దుర్లభం
బగు నన గోఁచి లేమిఁ గటి◆నంటఁగఁ జల్కనఁ జిక్కనెంచఁగా
నగు నది మార్వు చోళసతు◆లందుఁ గనంగడ దాన నేమగుం
దగు నొకఁడొక్కచో సులభ◆త న్మటి యన్య మటన్యమం దగున్.

కాని రేయుంబవలును మగనిప్రక్క నేమఱనిదాని నెట్లను
సరించితి వని నామది తర్కించుచున్నది.

ఏమనుచున్నావు? ఇది యంతగొప్పది కాదు. ఎట్లన?

మ. పతిసెజ్జ న్నిదురింప నే నఖములం◆బార్శ్వంబున న్గీఱ నీ
రితకాలంబున కేగి గూఢముగ నా◆రిం ద్రిప్పి మే నొక్కచేఁ
బతినిం గౌఁగిటఁ జేర్చి నేర్పున ననుం◆శా గొప్ప నన్యంబునన్
స్వతఁ గ్రోడీకృతుఁ జేయు బాహులతికం◆జంచచ్చులన్నేత్రయున్.
అనియా?

ఔరా శ్రోత్రియుని తెగువ! (మఱాళికం గూర్చి)

మ. ఇల సంకేత మొనర్చుఁ గాక యిలు నె◆ట్లేఁ జొచ్చెడుం గాక కాం
తల నేకాంతముగాఁగ నే మయిన నం◆తం జేయుతం గాక యా
వలన న్మేల్కొన భర్త యెట్టిగతిఁ దాఁ◆బట్టుం గటా తద్భుజా
వలయాలగ్న వరాకి నాతి చెలియా◆ప్రాపించునో యేదశన్.

పౌరాణికా! ఏమనుచున్నావు? మేల్కొనెఁ బో వాఁ
డేమి చేయఁగలఁడు?

క. ఇల గుజరాతులలోపలఁ
గలవంశాచార మిదియె◆గద ముఖ్యముగాఁ
గొలువరియొ పురోహితుఁడో
కులపౌరాణికుఁడొ యొకఁడు◆గూఢపతి యగున్. ౯౦

అందున నతిప్రసంగ మిఁకఁ జాలును సెలవుపుచ్చుకొనియె దను. అనియా?

నేనును వేశవాటి కేగెద.

(మరాళికంజూచి) సఖీ! పురోహితపుత్త్రినివృత్తాంతము సత్వరముగఁ దెలిసికొనవలయును.

ఏమనుచున్నావు? అతఁడొకఁడు నీదయిత యొక్క తెయీయిరువురవృత్తాంతము నాద్యంతముం దెలిసికొని యిప్పుడ తమయెదుట నివేదింతుం గాక యనియా?

సఖీ! సరిసరి! వెడలుము. (తిరిగిచూచి ఇదియేగదా! మదనపరవశతరళతరుణీహస్తవిస్రస్త పేటికాగలితవీటికాకలన చతురచేటిక యగు వేశవాటిక. ఔరా! మఱియు నిది ఘోషాకులభాషాజితఘోషావృతకీరాయుత కారాయితమణిమంజుల రుచిపింజర నవపంజరమాలాశతలీలాయుతప్రతిసదనప్రతీహారయుఁ బారావతవారాధిగతవిటంకయు ధారాయంత్రసందానితకంకణయుఁ గుసుమరసపంకిలసదనాంకణయునై లంకయుం బోలె లక్ష్యమాణాక్షవిహారమై యయోధ్యచాయ రామానువృత్తభరతప్రచారమై హారమూర్తిరీతి భుజంగభూషితమై సరసివరుసఁ బద్మినీప్రచురమై వనభూమికరణి హస్తినీకరసమితపున్నాగమై కాదంబరిపగిదిం బ్రకటితహేమకూటవిస్తారమై నారాయణతమసరణి భోగిభోగానురక్తమై విప్రసభభాతి శ్రుతిమిలితవివిధవాద్యారబ్ధకోలాహలమై యొప్పుచున్నయది. (ప్రవేశ మభినయించి యించుక మరలి) ఇక్కడగదా!

౨. మెలఁతలు మేడపైఁ దిరుగ ♦ మేనినిగన్నిగ లాగవాక్షవీథులవెలిఁ బాఱఁ గొన్నిటిని ♦ దొంగిలి మబ్బులు లోన వైద్యుత

చ్ఛలమున దాఁచు నొక్క నిమి♦షంబు బయల్పఱుచు న్ని మేష మ
వ్వలఁ ధనచేతఁ బడ్డతగు♦బంగరుసొమ్మును బీదచాడ్పునన్. ౯౧

మఱియును

చ. భము లవి తమ్మిపూసిగలఁ,♦ బన్నగమ స్తములందుఁ గొండల
భ్రమున సుడుల్ సపద్మసిత♦భానుల ని క్లిల లాయనంటికం
బముల న వన్నియుం గలసి ♦ బంగరుతీవల నవ్వి ముంగిటిం
డ్ల మొదల నేఁడు చూడఁ జెర♦లాడెడు నచ్చెరు వేమి చెప్పఁగన్.

(అంతటం గలయం గనుంగొని) బళీ బాలాతపరమణీయత!

గీ. అఖిలలోకంబు రంజించు♦ సౌర యిచటి
రమ్యబాలాతపప్రస♦రమ్ముహిమ
సదనవాపికసారస♦సౌరభంబు
సంపదయు నంతటను జాల ♦ సరసపఱుచు. ౯3

(ఆకసమునఁ జెవి యొగ్గి) ఏమనుచున్నావు?

ఉత్సాహ. ఇచట నాటఁ దిరుగు చెలుల ♦ దిది యధరవిభాచ్ఛటా
రుచి వెలంగె లేఁతయొండ♦రుచులు గావు కేళికా
భ్యుచితవాపికాబ్జవనభ♦న్ప్రూరుసురభిఝురియుఁ గా
దిచట వీరివదనకమల♦హితసుగంధలహరియే. ౯౪

అనియా?

సత్యము. ఇచ్చటిహారిణేక్షణ లట్టివారలే. ఏలయన

చ. కరపదనాంఘ్రిణిం గదలు♦కన్నుల బొమ్మను దన్ను చన్గవ
న్గురులను గేలుతీవలను ♦ నూత్న సరోజతరంగతుంబికా
వరఫలశైవలాలిబిస♦వారము గాంచునిజప్రభాసరో
వరముల నీఁదులాడెదరు ♦ వారఘుటీఘునరాజిత స్తనుల్. ౯౫

(కొన్ని యడుగు లిడి పరికించి) ఏమిది యిచ్చటనే లీలావతి లేయెండఁ గాఁచుకొనుచున్నది. దీనికి

చ. శ్రోలి దొలి నల్ల నోకబరి ♦ దువ్వియు గొంతుక నంతఁ జుట్టి య
వ్వల నుపగూఢకుంభకుచ♦భారతఁ గాంచియు నీవి మెల్లన
న్గలసి వదల్ప నాభిపథ♦కంబు కరాగ్రముల న్స్పృశించు నీ
వలఁతిపయిం దివాకరుఁడు ♦ వారనిరక్తిని గామిపోలికన్. ౯౬

మఱియును

గీ. నిన్న యలఁదినకుంకుమ ♦ మన్నభ్రాంతి
బాల బాలాతపము దుడు♦వంగఁ గడఁగి
స్తనతటం బార్ద్రనఖరాంక♦సహిత మగుట
రుద్ది సీత్కార మొనరించుఁ ♦ దద్ద నువ్వ. ౯౭

(అనుసరించి) చెలియా! పలుదినములకు నీసీత్కారసుధారసము వీనుల కానందము కందలింపఁ జేయుచున్నది.

(అభిమానముతో సావహిత్థముగ) ఏమనుచున్నావు? ఎవతి నీయెదుట మునుపు గాని యిపుడు గాని సీత్కార మొనరించె ననియా?

అట్లైన నీయఱచితి వేమి? మేము మాత్ర మెప్పుడును మఱవము. ఏలయన

ఉ. ద్యూతజితాధరచ్ఛదము ♦ తొయ్యలి నొక్క సరక్తి నేఁ బటం
బాతఱి జాఱ దృశ్యకటి♦వై చలనేత్రత నన్నుఁ గాంచి యా
చేత సరోషలజ్జముగ ♦ సీత్కృతితారముగా వచించునీ
యాతతజల్ప మిప్పటికి ♦ నట్టిముదం బిడు మాకు నెంతయున్.

(రోషముతో) ఏమనుచున్నావు? ఏమి యిట్లు నీభాషిత మనృతభాషిత మయ్యె! లేక,

*గీ. అనృతమయ మంగము నఖశి♦ఖాంతముగ న
నేకజన్మములను గృష్ణ ♦ నీకుఁ గాఁగ
నేఁడు సకలమ్ము తత్త్వమ్ము ♦ నాడు టెట్లు
లనృతముల నుజ్జగింపఁగా ♦ నగు న దెట్లు. ౯౯

అనియా?

(నవ్వి) ఒండుచోటను బొంకులకత లెచ్చటనుండి వచ్చును?

గీ. ముజ్జగంబుల సంకట♦ముగను బెద్ద
కాలముగఁ బేరుకొనుబొంకు ♦ లోలిఁ గలసి
యన్నియును నీదుకడుపున ♦ నున్న విచట
నడుము బెడఁ గను నెపమున ♦ మడఁగి మడఁతి. ౧౦౦

ఏమనుచున్నావు? ఈవాక్కలహమున నేమి పని యున్నది? వచ్చిన తెరువు పట్టుము. అనియా?

అట్లైనచోఁ గాయకలహమునే చేయుము.

ఉ. ఇం పగునింటఁ గేల బిగి♦యించి ననుం బడఁద్రోసి యెక్కి తో
రంపుఁగుచాద్రితాడన ను♦రం బొగిఁ బిండిగఁ బోరి యెంత సా
ధింపఁ దలంచి తాత్మ నది ♦ తేఁకువ సల్పు మ దెంతదాఁక నా
సంపెఁగపూలదండవలె ♦ శ్రాంతవు తాంతవు కాంత యోడువో.

---

* గీ. అనృతమయ మంగము నఖశి♦ఖాంతముగ న
నేకజన్మములను గృష్ణ ♦ నీకు నింత
వాఁడవే నీవు నిజ మెట్టు ♦ లాడఁగలవు
మఱి యనృతవచనములను ♦ మాను టెట్లు. ౯౯

ఏమనుచున్నావు? ఈప్రొద్దు ప్రొద్దున లేచి యెవ్వని మొగముఁ జూచితినో యిట్టితనితో వాదించుటకు అనియా?

(చిఱునగవుతో) ఏమే మానినీ! దానినైన నెఱుఁగ కను కొనుచున్నావా?

ఉ. బంగరుచీరఁ జేనిఱుకఁ ♦ బట్టుచు మెల్లన లేవఁ బోవ నీ
డ్వంగ బలాత్కృతిన్నిగుల ♦ వంగఁ దనూలత నీవు సిగ్గు దోఁ
పం గడు రోస మూనుచుఁ బ్ర♦భాతమునం గృతియైనయేసిమో
ముం గని తద్దియున్నఱిపుఁ ♦ బొందిత దెట్టుల దెంత వింతయో.

ఏమనుచున్నావు? ఏల నీయంతరమును నీ వెఱుంగకే మేర మీఱుచున్నావు? అనియా?

(తనలో) ఇది చులకనగఁ గోపపడుస్వభావము కలది. అన్నిట నవ్వులాటమాటలం గూడ నిజముగఁ దలఁచుకొనుచున్నది. కనుక నొండువలనికిం బొరలించెద. (ప్రకాశముగ) ఓసీప్రియురాలా! ఊరక నావిషయమున నెక్కువ కోపపడఁ బోకుము. సొమ్ములో వస్త్రమ్ములో నీకుం బ్రియమ్ములగునవి సత్వరమ్ముగం గోరుకొమ్ము జేఁ దెచ్చి యిచ్చెద.

(దోసిలి జోడించి) ఏమనుచున్నావు? చాలుఁ జాలు నీయతి వదాన్యత.

గీ. చారుగోపీజనదుకూల♦చోర కృష్ణ
యున్నయవి నీవు దొంగిల♦కున్నఁ జాలు
నిన్ను నించుకె యెప్పుడు ♦ నేను గోర
నిచ్చకంబెను బున్నియ ♦ మిదియె నీకు. ౧౦౩

అనియా?

ముగుదా! నీవే మెఱుంగుదువు? జారులలోఁ జోరుఁడే గద ముఖ్యుఁడు.

(నవ్వుచు) ఏమనుచున్నావు? బావా! నిజము దొంగవే సరి! ఇట్లు మోచారసమోచకవాచావీచికల నాచేతసుం దోఁచితివి? అనియా?

(ఆనందించి) ప్రసన్నవదన వైనచో నిఁక వినుము.

చ. విమలతరాంగి యంగముల ♦ వే బిగికౌఁగిటఁ జేర్చి నీదుమే
నమరఁగఁ బాటలాధరపు♦టామృతమాధురి నాని నీవి త
త్క్రమనిభృతంబుగాఁగఁ గర♦కంజమున న్వదలింప నాదుచి
త్తము మిగులంగ యత్నపడుఁ♦ దా నసితోత్పలపత్త్రిలోచనా.

ఏమనుచున్నావు? కాని గాని, యిపుడు పొమ్ము మున్నుమాపు రమ్ము అనియా?

అట్లైనచో వెడలుచున్నాను. (అని యొండొకదెస కరిగి చూచి) ఏమిది కాంచనలతాసంతానకు లిచ్చోటనే యున్నవారు! (నిర్వర్ణించి) ఇట నిది

గీ. లీల జింకబోదఁ ♦ బోలుకన్నులమేలి
మోముదమ్మి నద్ద♦మునను జూచి
తిలక మిడెడు బాల ♦ నెలబాలుపోలిక
నుదుటఁ గపురమునను ♦ సుదతి యెదుట. ౧౦౫

(చేర నరిగి) సఖీ!

గీ. హారశిరోనదిదరిఁ దప ♦ మాచరించి
వదలి మలినత నీముఖ♦భావలబ్ధి

నోలి మేల్బొట్టునెలబాలు ♦ నొందిబాల
యందె నందనజనిశర ♦ న్జుడిపుడు. ౧౦౬

(వినయముతో) ఏమనుచున్నావు? బావగారు చిరకాలము నకు నను స్మరణసరణి నధిరోపించిరి. అనియా?

ప్రియావతంసమా! అటుకా దటుకాదు. ఇప్పటికిని

చ. కదలెడుచన్నుదోయి పెను♦కంపము నొర్వనికోనుదీవయుం
బ్రిదిలినవెంట్రుకల్ గళన♦వీనమనోజ్ఞరుతంబు త్రావు
కెంబెదవికడానిలేఁజిగురు ♦ బేలతనంబునవ్రాలుకన్ను లిం
పొదవెడునారతమ్ములను ♦ బోటిరో నే మఱవంగ నేర్తునే. ౧౦౭

ఇంకను

ఉ. ప్రాంతతమఃపరీతహిమ♦భానువు నిద్రితనీలనీరజం
బింతి కపోతనాదమధు♦రేద్యము భూరిగలచ్చలోడు వు
ద్భ్రాంతరథాంగలాస్యచతు♦రంబు హిమోదయభాసురంబు నా
యంతర మెప్పు డాసపడు ♦ నాసమయంబునె చెందఁగా మఱిన్.

ఏమనుచున్నావు? మురళీవల్లభుఁడ వగునీకు మావంటి వారిపైఁ దరళీభావ మెట్లగు? ఎట్లన్న నది

సీ. రతిసంకేతమునందుఁ గాంతలను జే♦ర్పం దూతి క్రీడావచ
స్తతిసంగీతసమర్థ కేలిసఖి కృ♦ష్ణా యద్ది త్వచ్చుంబనా
దృతబింబాధర త్వత్కరగ్రహశుభా♦ప్తిం బల్కు నానాముఖో
ద్ధతి నీప్రేయసి యద్దియే మురళి చే♦తఃప్రీత సత్యంబుగాన్.
అనియా?

(అపవారించి) వయస్యా! సంతానకా! నీవిప్పుడు సఫలతప స్సంతానుఁడ వైనట్టు. ఏల యంటివా

మ. గళమో కంకణరత్నకోటికలనాం♦కవ్యక్తముద్రాళి యా
వల జూామ్మో దృఢలగ్నకర్కశకుచ♦ద్వంద్వానభుగ్నాంతరం
బల వ్యత్యాసవిపక్తఫాలతిలకం ♦ బా మోము నీ కొక్కపై
దలి యుత్ప్రిషరతిం జరించె నని మీా♦దం దెల్పు నూహించినన్.

వయస్యా! ఏమనుచున్నావు? మ తే మనుకొన్నావు.

గీ. వివిధశిల్పకల్ప♦నవరంబు సపులక
చుంబనాభిరామ♦డంబనంబు
కలరవకలకూజ♦తలలితకంఠమై
యతివరతికుశలత ♦ యద్భుతంబు. ౧౧౧

అనియా?

(ఔత్సుక్యముతో) యువజనమనఃకమలకాసారసారసిక యగు నారసిక యేది?

ఏమనుచున్నావు? ఇయ్యదియే. అనియా?

(బహుమానముతో) ఓసఖీ!

గీ. కుసుమశరవిధేయంబు నీ♦కోమగురూపు
గుణవికాసంబును దదనః♦గుణవిలాస
మితర మే దిట నానంద♦హేతు వీవె
యింద్రులు త్వదీయరతిసౌఖ్య♦హితులు విటులు. ౧౧౨

(ప్రశ్రయముతో) ఏమనుచున్నావు? బావా! నీవానినే నేవి ట్లనుచితముగా నాడుట యుచితమా? అనియా?

సరే? ఇది నిజమే ఇంద్రు లనం దగదు. ఏలన

శా. రంభాకేళికుతూహలం బణఁచుచు ♦ న్రింభాధికప్రౌఢవై
పుంభావంబున నే నరుం దనువు దా♦పుణ్యాం డహల్యావిటుం
జంభారాతి సురాంగనాకుచభర♦స్వైరోపగూహక్రియా
రంభుం దత్సుతుఁ జీరికిం గొనఁడు గో♦రన్ ధన్యుఁడు న్మాన్యుఁడై.

కాంచనలతా! ఏమనుచున్నావు? బావా! కేవలము సుగ తరంగిణీడింభదభంగురతరంగసంగతవచోభంగుల నన్నుత్తుంగ పఱచెదవు గాని యనంగవిలాసనటనరంగము లగునంగమ్ములతో మాత్ర మంగుపఱుపవు అనియా?

సఖీ! అట్లుగా దట్లుగాదు మునుమాప వచ్చెద కాచుకొనుము. (అని మఱియొకయడు గిడి చూపుఁ జాఁపి) ఏమిది యెదుటనే చంద్రముఖి ముదము నుదయింపఁ జేయుచున్నది!

మ. చనులన్ జక్కవదోయి నిక్క నెలమిన్ ♦ శత్రుస్సుఖేందు స్సుగిం
పను లీలోర్ధ్వభుజామృణాళలతికా♦పాశంబులం జుట్టి దో
మ్మిని నిద్రాపగమాత్తజృంభణలస♦స్మీనాక్షిముగ్ధాంగభం
గనవీనోత్సవమందు వత్ససరసీ♦గర్భంబున న్నాఁ దగున్. ౧౧౮

(మఱియొకదిక్కుం జూచి)

చ. గురువుగఁ బైఁటఁ జన్గవను ♦ గూరిచి మెల్లన వంచి మధ్యమున్
గరయుగకంకణోద్యతఝ♦ణంకృతి సంపెఁగనూనె వంచి త
చ్చిరమున రాచి మందహాతి♦చేఁ దల నంటుచు నున్న దంతి తా
వరునకు బాహుమూలముల♦వార కతంబు చలాక్షిఁ జూడఁగన్.

(కొన్ని యడుగులు నడచి) ఆనందముతో నిట నిది

ఉ. జానువు లూని కేలు పయిఁ ♦ జాఁపుచుఁ జన్గవ క్రిందుమీఁదుగా
శ్రోణిభరంబు పార్ష్ణి నిడు♦చున్ నఖరాంకచయంబు దోఁపఁగన్

జానుగఁ గంకణోద్యతఝ♦ణంకృతితారరవప్రోత్తరంబుగా
మానిని కట్టుచున్న దిట ♦ మామకచిత్తము నైజకైశ్యమో.

మఱియును

గీ. ఎగిచి నామదితో భుజా♦యుగము నాదు
ధైర్యమునఁ గుంతలభరంబు ♦ తఱుచుగా వి
దిర్చి కుటిలాంతకేశి బం♦ధించునాదు
చూపులను గల్పి యే మిది ♦ సొంబగు మీఱ. ౧౧౭

(సమీపించి)

గీ. క్షణము నిలుపుము నాదువీ♦క్షణయుగంబు
పణఁతి కమనీయకచభార♦బంధనమున
గాటముగ లగ్న మైనది ♦ గాన మెల్ల
బైటి కెత్తెద నిప్పుడ ♦ పద్మనేత్ర. ౧౧౮

(అనాదరంబునం బోలె) ఏమనుచున్నావు? నిన్నెవ తెయిచటికిఁ బిలిచినది? అనియా?

(అనునయముతో) కల్యాణీ! ఏ మిది చూడకయ నన్నాక్షేపించుచున్నావు!

మరల నే మనుచున్నావు? నిన్నుఁ జూచి యేమి భోగభాగ్యమనుభవింపవలయును? అనియా?

ఏమే కల్యాణీ! నా కేమియు లేదా?

ఏమనుచున్నావు? లేనే లేదు.

చ. జననమునుండి ప్రత్యహము ♦ చౌర్యముతో నుదరంబు నిండె నెం
తనఁ బణదానశూన్యసుర♦తాళుల గోపికలప్పులన్ దగన్

జనిశతకోటు లైనఁ గొనసాగవు తాదృశ కృష్ణ యేమి మే
మెనయుదు మింక నీకుఁ గల ♦ దెయ్యది యిచ్చెద వేమి మాకిటన్.

అనియా? ముగుదా! నీకుఁ దెలియదు.

చ. సిరి విడ దెప్డు రత్ననిధి ♦ చేరుగృహం బికఁ వైభవంబులం
బరఁగినభృత్యు లింద్రముఖ♦వారము మీఱుదు రుండ నిష్మదీ

ఏమనుచున్నావు? తక్కిన దేది? అనియా?

పరమవిభూతి షడ్గుణము ♦

ఏమనుచున్నావు? ఏచోట నున్నది? చూపు మనియా?

బైల్వాఱుపం దగు నెట్లు

మరల నేమనుచున్నావు? ఏల చూపఁగూడ దనియా?

ఘన్నుఁడన్

దరుణిరో యిప్డు సర్వమును ♦ దత్సమయంబునఁ గాంతు వీ వెకా.

(నవ్వుచు) ఏమనుచున్నావు? మఱి యేగతిత నైన నిటు పంచింతువు గాని నాయెదుట నిటు లెప్పుడునుం జెప్పకుము అనియా?

(నవ్వి) ఈదివసమున నాపలు కెల్లైనను రుచింపదు. అట్టి తఱి గలిగినమీఁద నీవ తలఁచుకొనియెదవు. (అని మఱియొక దిశ కరిగి యానతోఁ జూచి) ఏమిది యిచ్చట లవంగిక కనకాంగి నలంకరించుచున్నది?

గీ. బలియఁ గూడినచనుజక్కు♦వకన నొంప
మోమునెల తనచుక్కల♦మూఁక దించె
ననఁగ నొప్పెడు హరిణాక్షి♦హారవల్లి
యాణిముత్తియములతోడ ♦ నందముగను. ౧-౨౧

(కొంచెము సమీపమునఁ జేరి) ఇది యిప్పుడు

క. మును తానె తాల్చి హారము
గొన రక్తిమ నధరకాంతిఁ ♦ గొదికెడుమదితోఁ
గనుఁ బవడపుదం డని యో
చన సేయుచు మరల మరల ♦ సతి ముగ్ధతచేఁ. ౧౨౨

(సమీపమును జేరి)

క. కల్పలతాశిల్పము నా
కల్పముగాఁ గెలువఁ జెలువ ♦ గల్పింపు సదా
కల్పపరికల్పనము నా
కల్పాకల్పోపకల్ప♦కపునీమేనఁ. ౧౨౩

(లవంగికను జూచి) ఏ మిది కనకాంగియంగములందును సొమ్ముల నుంచెదవు?

(సాకూతముగ) ఏమనుచున్నావు? అందునకై యే దేవరా! ధూభరణార్పణశ్రమ. ఏమన?

గీ. నైజసౌభాగ్యభాగ్యపూ♦ర్ణ మగుమేన
నిండె లావణ్యగరిమ యీ ♦ నెలఁత కనుచు
జనులలోచనములఁ గని ♦ శంకఁ గొనుచు
భూషణార్పణ సేయఁగాఁ ♦ బూనితి సిట. ౧౨౪

అనియా?

ఓసీ మంచినేర్పరివే? ఏల యన నీవు దీనికి

క. కనకలతిక దనపూవుల
ననలం గప్పుగతి భూష♦ణంబుల నీవీ

వనితాంగములను గప్పితి
జనులదురీక్షణభయమునఁ ♦ జంచలనేత్రా. ౧౨౫

(క్షణమాత్రము నిర్వర్ణించి) ఓసీ లవంగికా! నీయీపూ
నిక విఫలోదయ మైనయది.

ఉ. సొమ్ముల మేను గప్పఁగను ♦ జూచితి ముగ్ధవు వ్యర్థ మిద్ది యీ
కొమ్మతనుప్రభాసరసిఁ ♦ గూలి మునింగెను సొమ్ము లెల్ల హా
రమ్ములు నవ్వనం బ్రపద♦ రక్తిమ లత్తుక నేత్రలీల శ్రో
త్రమ్ములకల్వ లంగరుచి♦దండ సిఁ కేజలతారుచీరయుఁ. ౧౨౬

(మరల నిర్వర్ణించి) దీనికి

గీ. కాంతకర్ణాంతనయనాంత♦కాంతదృష్టి
శ్రవణపూరసితేతరా♦బ్జమ్ము గ్రమ్మ
నత్తుము త్తెము నొత్తెడు ♦ క్రొత్తనగవు
మొలచునెమ్మోము నామది ♦ ముద మొనర్చు. ౧౨౭

(అనురాగపులకోదయములతో యోచించి) ఓప్రియా! నే
నేమి సేయుదును?

మ. సత తేందీవరకుందచంపకజపా♦జాత్యబ్జజాతస్పృహా
ద్రుతలీలాకనకాగతుంగశిఖరా♦రోహావరోహశ్రమం
దతవక్రాధ్వపుపాటున న్సరసి మ♦గ్నంబై తగం బ్రాంతసై
కతమోచాతరుమూలమందు మది మై♦కం బెక్కి వేగం బడెఁ.

లవంగికా! ఏమనుచున్నావు? లోకమునం జనకునకుఁ
దనయసదనానువర్తనము తగునదియ గదా! అనియా?

(తనలో) ఏమిది యిది సిగ్గు లేక యిటు చెప్పుచున్నది!

(ప్రకాశముగ) కనకాంగీ! (సిగ్గుకినుకలతో లవంగికను క్రీడాకమలమునం గొట్టుచు) ఏ మనుచున్నావు? ఓసీ లజ్జాభయముల న్వదలి దుర్వాక్యముల న్వదరెద వేమి? అనియా?

లవంగికా! (ధైర్యముతో) ఏ మనుచున్నావు? మొదల వదరినయధిపతిని వదలి నామీఁదనే కినియుదు వేమి? అనియా?

(నవ్వుచు) ఓసీ నీసాని నన్నుం గూడఁ గోపించుఁ గాని దానని టహీన మైన దేమి?

చ. ఎదురుగ వచ్చి కోపపడ ♦ నిప్పుడ తన్ముఖగంధ మబ్బుఁ దా
నెదవును జేయిచేఁ గలని ♦ కూనఁగఁ బెంజనుగాఁగిలింత న
న్నిదె పడఁద్రోసి క్రింద నెద ♦ నెక్కినఁ గోరిన దాం డిఁ కేమి నా
మది నది గాన వేగముగ ♦ మానిని కోపము మానుఁ గా కిటన్.

(విన్న ట్లభినయించి) ఎక్కడి దీపురబాలకులకలకలము? (ఎదుటం గని వెడనగవున) సఖీ! కనకాంగీ! చూడుము చూడుము. ఇతఁ డూర కూరకయే పుణ్యాహవాచనబలిశాంతిహోమము లని పేరుఁ బెట్టి విధులం గల్పించి యందున నంద అన్నిచందములఁ జందనములం బూయ నంద మాటినవదనమునఁ బసపుఁ గలిపి యతికించినపచ్చనియచ్చుపుబియ్యము గ్రలనుదురునను దాసికల న్మోసగించి దానముగఁ గొన్నపంచాంగుళపరిమితినికుంచిత మగుప్రాఁతపంచెచేఁ గల్పించినతలపాగనుండి వ్రేలు వేనవేలయంచులచేఁ గ్రాలుమోమునన్ను జంచలచేలాంచలదృఢసంచిత మైనను బడిపోవు ననుకొంచికచే సారెసారెకుం గుశతృణాంచిత మగుకరాంచలమునం బరామర్శించుపంచాంగమునను గుడిప్రక్క నుంచినప్రాఁతసంచి నెలుకలుచించిన దారిం

గాఱు పెసలుం బియ్యము నాఁప వ్యగ్రతరంబు లగుకరంబులను బరిహాసపర మగుపుర దారకపరివారము నడుమ నడుమ నివారింప నుపయోగించుదండదర్భముష్టులను మిగుల మునుపటి నాఁటి వైనను విడువక చింతించుటవలన నప్పటివానిసాటిగఁ దనయింటి పనులం దనంతట బైటఁ బడి యాఁడుమాటలను నొప్పుచు గణపత్తునిమేనమామయు నిప్పటివేళ వాటీపురోహితుఁడు నగువరాహభట్టు చంద్రికయింట నుండి వచ్చుచున్నాఁడు.

(నవ్వుచు) ఏ మనుచున్నావు? ఔరా సమయమహిమ యతిచిత్రముగ నున్నది! ఈతఁ డిన్నిదినములు నిక్కడనే చేటీకుటీరములందు నొక్కరీతి రేఁబవళ్ళు గడపి నిన్న నేఁడు తల నెరసినమాత్రమున శుద్ధవైదికపద్ధతిం బ్రబుద్ధుండై యనుదినముం బ్రాతస్స్నాన మని నిత్యకర్మవిధాన మని యేమేమో తోఁచినవి కొన్ని యాచరించి యచిరకాలమునన చదువనిదె సదవనీదే వృద్ధై యొదవెను. అనియా?

ఇతఁడు మాత్రము గా దీతనిసతియు

గీ. కామశాసనబలమునఁ ◆ గడచినట్టి
దానియోచనఁ బసి యేమి ◆ కాని యిపుడు
జవ్వనము జాఱినది గాన ◆ సర్వవిధుల
మీఱినపతివ్రతయె యగు ◆ మెలఁత యింక. ౧౩౦

(మఱియుం జూచి) ఏ మితఁడు మిగుల సవిలాపించి పంచాంగముఁ జెప్పుచున్నాఁడు! (విని నవ్వుచు)

సీ. పత్రరసమున మఱి మఱి ◆ బంతి దుడిచి
దాల్చి పంచాంగమును దర్భ ◆ దాల్చుచేతఁ

బలికి పలుమఱు నెక్కొ-క్క ♦ వర్ణమాత్రఁ
డొకటి కొక్కటేఁ జదువు తా♦రకలు మొదలు. ౧౩౧

కనుకఁ బలుకుసంబంధ మైనం దెలియక కూయునీతనితో నుడుగుచుఁ జెలువా! నీ విట నిలువుము. నే సెలవు గొనియెద. (అని తిరిగి చూచి) ఏ మిది మయూరకుఁ డిచటనే యున్న వాఁడు. (సమీపించి) ప్రియసఖునకుఁ గుశలమా?

సఖుఁడా! ఏమనుచున్నావు? భగ్నభాగధేయులకుఁ గుశల మెక్కడనుండి గలుగు ననియా?

(ఉద్వేగమునఁ దనలో) ఏ మిది? ఇతఁ డేదో సంకటమును వినఁ దగనిదానిం జెప్పనున్నాఁడు. లేక పరిహాసశీలుఁ డగువీని మాట విశ్వసింపఁ దగినది గాదు. (ప్రకాశముగ) ఏ మది నీ కిప్పు డైనయకుశలము?

ఏ మనుచున్నావు?

ఉత్సాహ. కనకలతిక కంబుకంఠి ♦ కఠినకుచ కురంగలో
చన సకుటిలవాల కుంద♦చారుహాస పంకజా
నన మనోజ్ఞ చేతఁ జిక్కె ♦ నాకుఁ
అనియా?

(నవ్వుచు) నిజముగా నీ కిది యకుశలమే. అతిచిరముగ ముడివడినఘోటకబ్రహ్మచారి వైననీకుఁ గామినీరత్నము కరతల లగ్నమగుట కుశల మెట్లగును?

(రోషవిషాదములతో) ఏ మనుచున్నావు? ఏమిది యర మాటలో నాక్షేపించి పరిదేవనావసరమునం బరిహాసించెడిని వయస్యుఁడు. అనియా?

అట్లయినఁ జెప్పుము ?

ఏమనుచున్నావు ?

బోయెఁ

అనియా ?

(పరిశీలించుకొని) ఐనచో ? వయస్యా !

గ్రూరచే

తనుఁడ మిగుల

(రోషవిషాదములతో) ఏమనుచున్నావు ? వయస్యా ! నీవా నన్నీమాట నన వలయును ? నిజముగఁ గ్రూరచేతనుఁడనే ప్రాణవల్లభావియోగమున సైతము జీవించి యున్నాను. అనియా ?

(తనలో) ఏమిది ? ఇతఁడు వేఱుగాఁ దలఁచుకొని కోపమునే పూనుచున్నవాఁడు, (ప్రకాశముగ) సఖుఁడా ! నిన్నుఁ గ్రూరచేతనుఁ డని యెన్నటి కైన వచింతునా ? మఱే మన్న.

కాముఁ డౌట ♦ దక్కనెటులు సేమముల్. *

అని చెప్పం దలఁచుకొని యుంటిని.

ఏమనుచున్నావు ? ఐన నేనును దీనినే

ఉత్సాహ. కనకలతిక కంబుకంఠి ♦ కఠినకుచ కురంగలో
చన సకుటిలవాల కుంద♦చారుహాస పంకజా
నన మనోజ్ఞ చేతఁ జిక్కి ♦ నాకుఁ బోయెఁ గ్రూరచే
తనుఁడ మిగులఁ గాముఁ డౌట ♦ దక్కనెటులు సేమముల్.

అని తెలుపుట కుద్యమించితిని. అనియా ?

(చమత్కారముతో) కనుకఁ గడ కిద్దఱము చెప్పఁ దగినదియు నొక్కటిగనే యేర్పడినది. ప్రశ్నప్రతివచనముల మాత్రము

ఏలయో యొకసంవిధానవైచిత్ర్యము సంపన్న మైనది. కాని యిటఁ గలవిరోధ మేమి? కాని యేవాతి యాకనకచారుశరీర మఱి నీచేఁ జిక్కి పోయినది?

ఏమనుచున్నావు? సఖుఁడా! కాదంబినికోడలు సౌదామిని యనునది. అనియా?

ఎఱుంగుదును. సకలజననయనాపహారిణి గదా దాని తను రుచిధోరణి! అట్టిది నీచే నెట్టు చిక్కె? చిక్కినది మఱి యెట్టు తక్కె?

ఏ మనుచున్నావు? ప్రియతమా! ఎంతో కాలముగ దానిఁ గలయుటకై యుపాయముల న్వెతకు చుండి నిన్నటిరాత్రి సరి ప్రొద్దు మీఱ నేకాకారముగ నంధకారము గ్రిక్కిఱియ దానియ గారముపరిసరమునఁ గాచుకొని యుండి వెలుపలికి వచ్చినయా సౌదామినిని సరభసంబుగఁ గరంబునం గ్రహించితిని. అనియా?

ప్రియుండా! ధీరుఁడవే! అప్పుడ దే మొనరించినది?

ఏమనుచున్నావు? ఏమియు లేదు. క్షణమాత్ర మరసి ఛీ! మూర్ఖుఁడా! విడు విడు మని నన్ను విదిలించుకొని యిల్లు చొచ్చె. నేనుం గోడికూఁతలు వినఁబడువఱకు నది మరల నరు దెంచు ననునాసతోఁ గాచుకొని యుండి వచ్చితిని. అనియా?

కాని గాని ప్రియతమా! యీచెలి యెప్పుడైన సమాధాన పడినట్టు నీతోఁ జెప్పియుండెనా?

ఏ మనుచున్నావు? క్రొత్తగా నడిగెదవే. ఏమన?

చ. పలుకులఁ గొంగుఁ బట్టెఁ జను♦బంతుల నంటఁగ నొక్కనొక్క మ
ట్లొలువఁగ నీవి యేమి బహు♦ళోక్తుల నప్పుడు గాని యన్యజా

యలు వల దంద్రుఁ గా పలుమ ♦ ఱ ప్రకటంబుగ నోటిమాటఁ గా
వలె నని తాన వల్క విను♦వాఁ డిల వీనుల నేఁడు దెల్పుమా.
అనియా ?

ప్రియసఖా! నీ వెఱుఁగ వేమి ?

గీ. వలఁతి మందోదితనిషేధ♦వాక్య మదియె
యగును బరకామినీసుర♦తాభ్యనుజ్ఞ

ఏ మనుచున్నావు? ఇంతమాత్ర మెఱుంగనా?

బహునిషేధోక్తిమయ క్రీడ ♦ వారలయెడఁ
గనుక శాస్త్రమున నిషేధ♦గాధ వెడలె. ౧౩౪

కడ కావల దనుపలుకుల కైనను మును పెన్నఁడును వలను పడి యుండ లేదు. అనియా?

మఱి యెట్లు దానిమనసు నెఱుఁగక యే యిట్లు వెంబడింపఁ బూనితివి ?

ఏ మనుచున్నావు? ఉన్నది కొంచియు మనురాగబీజము. అ దెట్లంటివా.

చ. నెపమున నింటి కేఁగఁగను ♦ నే నెదుటం గన నత్త సిగ్గుఁ గొం
తపు డటు చూపి లేచి వెలి ♦ కల్లన నేగుచుఁ గొద్ది యెద్దియో
నెపమున గొంతుఁ ద్రిప్పి యర♦సీటుగఁ గాంచెను దన్వి
అనియా ?

(తలయూఁచి) ఇది నమ్మఁ దగినయనురాగకారణ మగుచున్నది.

ఏ మనుచున్నావు?

గాన దా
నిపయిని బ్రేమఁజూచునని ♦ స్నేహము మోహమునింతగూర్చితిన్.
అనియా ?

అట్లయిన నేఁడో ఱేపో మీయిద్దఱకును మందాకినీమరా
ళులకుం బోలె నిరాయాసముగ సమాగమము చేకూఱును.

ఏమనుచున్నావు ? వారి కిద్దఱకుఁ గూడిక యెట్లు లేర్పడి
నది. అనియా ?

విను.

చ. తమతమయోరచూపులవలి ♦ తమ్ముల భావము బైలు పొంగ వే
దమినలి నెట్టులో కలసి ♦ దైవమున న్నడిరేయి యింటఁ గూ
రిమి నొకచోట సందియము ♦ లేఁగఁ దపించుచు స్వీయచేష్టలే
తమఁ దెలుపంగ వారికటఁ ♦ దన్మదనోత్సవ మయ్యె నొయ్యనన్.

కాన నీవిరహావేగము కొంతకాలమే యోర్వఁ దగి యున్నది.

ఏమనుచున్నావు ? ఎట్లు తాళుదును ? అప్రతీకారముగ
నున్న దీయనంగశరసంతాపము. అనియా ?

ప్రియురాలిచింతయే ప్రతిక్రియ.

ఏమనుచున్నావు ? సఖా ! ప్రతికలనుం జింతించెద.

క. స్మరశరవిదళిత మంగము
సరి యవ్రణముగ నదెట్లు ♦ సాగెడునో యీ
తరుణీగుణచింతన మను
గురుతరసంధానకరణి ♦ గూరక యున్నన్. ౧౩౭

అట్లయినను సంతాప మెక్కు వగుచునే యున్నది. అని
యా ?

వయస్యా! అనంగహతకునిచరిత్ర మత్యద్భుతము.

మ. క్రమసిస్సారము విల్లు పర్వముల నిం♦క న్నారి యమ్మేల మం
దముగాఁ బాఱునొ లేదొ తేరు లతికా♦నానాగగుల్మాహతం
బమరు న్నీరవిలీన మంక మిఁక ధ♦గ్ధాంగుండు సర్వాంగతా
పము నాతం డొనరించు నెట్టు లిపు డ♦బ్బా రే మరుం డెంచినన్.

(ఇంకొక యడుగు నడచి యెదుటఁ జూచి) మిత్రమా? చూడుము చూడుము.

(చూచి) ఏమనుచున్నావు? చూడఁదగినయతిమనోహరము లగునాకారముల యుత్తరపారము దీనిం గనుంగొనుటవలన నే నిపుడ గాంచితి ననియా?

మఱియు దీనివిషయమై నే నిట్లు తలంచుచున్నాను.

* మ. స్తనసన్మందరశైలశృంగములఁ గాం♦తాదివ్యలావణ్యవా
ర్ధిని రోమావళిభోగిచేఁ దరువఁగా ♦ దృగ్వీచులం దావిషం
బును బింబాధరమందు నాయమృతముం♦ బుట్టెన్ స్మరాధీనతన్
గనుకం గామికిఁ దాపజీవనములం♦ గావించు నా రెం డిలన్.

ఇంతియు కాక.

గీ. చానయొయ్యారున వెలయు భు♦జంగభోగ
గరిమ పల్లవరాగ మ♦ధరమునందు
బాహువుల విటపాశ్లేష♦భంగి మీఱు
సతియె పురుషార్థవితరణ♦చందనంబు. ౧౪౦

మ. స్తనసన్మందరశైలశృంగములచే♦తం గాంతలావణ్యవా
ర్ధిని రోమావళిభోగిఁ ద్రచ్చ మరుఁ డా♦దృగ్వీచులందు న్విషం
బును బింబాధరమందుఁ బుట్టె నమృతం♦బు న్గాన నాద్యంబు బా
ధను గల్పించును గామి కన్య మట్టు చై♦తన్యంబు నొందించెడిన్. ౧౩౯

(అని మఱియుం గని)

చ. ఘనకటిభార మంఘ్రులను ♦ గట్టెకు నడ్డిడ కుండ నున్నత
స్తనగరిమంబు కౌనుఁ బెలు♦చన్ నడఁ గొందఁగఁ జేయుఁ జేతియూఁ
త నొసఁగ రాదు నెచ్చెలియు ♦ దగ్గఱ నా కెదు రేగుదేర శో
భనగుణ లేచు చున్నయది ♦ వారక యైనను బల్మికల్మిచేన్.

మయూరకా! ఏమనుచున్నావు? ఏమిది వయస్యాసిం గని
నంతఁ జిరపరిచితసముచితప్రణయలాగున సవినయముగ లేచు
చున్నది? అనియా?

మ ఱేమనుకొన్నావు? ఇది మదనమహీపతి మంత్రిమణి
కువలయరాయనికులాంగన యగుచంద్రికా.

ఏమనుచున్నావు? ఏమహానుభావుఁ డీయనవద్యాంగిని గణి
కాసరణికి దించినది? అనియా?

భగవంతుఁ డగుభావభవుఁడే.

ఏమనుచున్నావు? వయస్యా! తగునట్లు చెప్పితివి.

క. అసదృశఘటనాకుటిలవి
ధసుఁ డౌవిధి భంగపడఁ జి♦రంబునకుఁ గృపా
రసశాలి కాముఁ డింతుల
కు సమానగుణాఢ్యుఁ గాంతుఁ ♦ గూర్పఁగ నయ్యెన్. ౧౮౨

కాని గాని వయస్యా నీవు పరిగ్రహించినయతివ గణికయా?
లేక కులాంగనయా?

అనియా!

(అవమానముతో) నీకుఁ బ్రియతముఁడగు భుజంగశేఖరుఁడును భుజంగసాధారణరీతిని గణికాజనముం గూడ గణించునా? ఇది యిట్లు.

క. తనయంతఁ బల్లవులపైఁ
గొనురస మది యేడఁ బరుల♦కోమలులకు నీ
ధనికపణావధికప్రే
మనటన మన నేడ వార♦మానవతులకున్. ౧౪౩

చ. కుల మన దింత శీలమును♦ గోరదు పెద్దల కుల్కఁ దింత యిం
తులకుల దైవతంబు పతి♦ ద్రోయుఁ గదా గట వాని నైన నౌ
నలపరనారిరాగగతి♦ యన్య మ దే మని చెప్పవాఁడ నేఁ
దలఁపదు తద్విటార్థము గ♦దా తనప్రాణము లెట్టిపట్టులన్. ౧౪౪

ఏమనుచున్నావు? వయస్యా! గణికాజనగౌరవము పణాశచేఁ బరిభవింపఁబడెఁ గాని యట్లు గానియెడ

చ. విడుచును గోకసిగ్గడలి♦ వే నఖరక్షతు లోర్చు ముద్దు లి
వ్వెడ నెడఁగల్గు బంధరతు♦ లేర్పడుఁ బల్కులఁ గల్గుఁ బెక్కు కే
రడములు హస్తతాడనవి♦రావము లెచ్చును గాన భోగపుం
బడఁతుల కేలి యేనరుని♦మానసముం హరియింప దేవునన్.

(ఉపసరించి) దండచేయిఁ జాఁచి

*క. నిలువు నిల్వు ముపచారం
బులు చాలు లతాంగి స్వకుచ♦పూర్ణగురుత్వం

* క. రమణీ విపులకుచాభో, గమ దెక్కడ తెగువ లేచు•కడఁ కెక్కడ నండఁము కూర్చుండు మటంతకు, నమరెడునుపచారరీతి • యది చాలుఁ బ్రియా.

బుల వేడ లేచునంతటి
బల మగుసాహస మ దేడ ♦ వల దుడుగు మిఁకన్. ౧౪౬

(అని చేఁ బట్టి కూర్చుండఁ బెట్టి) ప్రియా! పెద్దకాలమునకు నీరూప మనురూప మయ్యెను.

ఏ మనుచున్నావు? ఇంతటితో నేమైనట్టు? తామ విచారింపఁ దగు.

గీ. వల్లరులను దిరుగు♦వాంఛ మధుప మంబు
జిని భుజింప దేని ♦ చేరి కితవ
కర్దమమున నుండి ♦ కడ కెట్టులో తేలఁ
బరిమళంబు లొంద ♦ ఫల మిఁ కేమి. ౧౪౭

అనియా?

సఖీ! త్వదేకాయత్తచిత్తుఁడ నగున న్నన్యాసక్తునిఁగఁ దలంచుచున్నావు. వినుము రాత్రిందివమును

చ. పతిభుజపాశమండలము ♦ పాయుచు రాక యనన్యవేద్యహృ
ద్యతఁ జెవి నప్డు చెప్పినర♦హస్యము లక్షలదింద్రనీలసం
గతవలయంబుగా దిటము♦గా నొనరించినకౌఁగిలింత నా
మతిఁ బలుమాఱునుం దలఁతు ♦ మానక తామరసాయతేక్షణా.

సఖీ! మఱియుం దక్కినదాని వక్కాణించెద. నీవే స్మరింపుము.

చ. నెపమున మాట లాడ నిశి ♦ నేఁ బతితోఁ జిరమింట నీ వటే
నెపమున బైటి కేగి చెలి ♦ నిల్వ నటన్ మఱి నేను వచ్చి హా
సపుసుచిఁ బాయఁ జీఁకటియు ♦ సమ్మతి మోముపు డానితిం దమిన్
ఇపు డది యంతయుం దలఁతు ♦ నిప్పుడె గొన్నటులెన్ని చెప్పఁగన్.

మయూరకా! ఏ మనుచున్నావు? వయస్యా! ధన్యుఁడవు గదా నీవు! ఏల యనఁ బల్లవతల్లజుఁ లెల్లరు నిటు వల్లించుచుందురు.

చ. పతి యతినిద్ర వీడ భుజ♦బంధముఁ బొర్లి తొలంగి మెల్ల నా
గతిఁ గొని వాకిలిం దెఱచి ♦ కల్గక యుండఁగ శబ్ద మెక్కడో
నతితిమిరంపుమూల గుఱు ♦ తారఁగ సైగలఁ బిల్చుచెల్వతో
నతిసుఖలీలఁ దేలు మన ♦ సారఁగ ధన్యుఁ డొకానొకం డిలన్.

అనియా?

సఖీ! (వ్రీడా వైలక్ష్యములతో) ఏ మనుచున్నావు? అందునసే నీమధుం దింత చులకందనము నొందితిని. అనియా?

(తనలో) ఏ మిది కుచోద్యగర్భవచనమున నన్నంటఁ బొడుచుచున్నయది? కనుక దీనిని మఱియొకసంగతికిఁ జేర్చెద. (ప్రకాశముగ) సఖీ! కందుకక్రీడాకలితకౌతుకాక్రాంత యగు నాకాంత యెవతుక?

ఏ మనుచున్నావు? నాపినతల్లికూఁతురు మల్లిక యనునది. నాయందుఁ గృతస్నేహానుబంధయై బంధుజనము నతిసంధించి నన్ననుసరించి వర్తించుచున్నయది. అనియా?

(ఆనందముతో) ఇదియును నాయదృష్టమే. చేతినుండిజాఱినముద్దుటుంగరమునట్లు నిన్ను నే వెదకుచుండి మౌక్తికమాలికం బోలునీమల్లికతోడఁ గూడ నిన్ను దక్కఁ గొంటిని. కనుక నిప్పు డీవు కోపగించుకొననియెడఁ గొంచె మొక మాట నడుగుచున్నాను.

ఏ మనుచున్నావు? అడుగు మడుగు మనియా?

(అనురాగముతో)

చ. కనుబొమ లించు కట్లదరఁ ♦ గల్గఁగఁ జెక్కిళులం గగుర్పు క్రే
గను లొగిఁ దూఁగ మోవిననఁ ♦ గంటి ముఖం బది యాన నేఁగ రా
రుణమణికంకణారవని♦రుద్ధముగా విడు వీడు కాదు కా
దనియెడుదీనిపల్కు హృద♦యంబునఁ గోరుదు నే వినన్ జెలీ.

(చిఱునగవుతో) ఏ మనుచున్నావు? నీకోరిక నీవే దాని నడుగుము. అదియ నీకుఁ జెప్పును. అనియా?

కాని గాని దీని నించుక మాట లాడించెద. (మల్లిక నాలోకించి) ఓసీ! మల్లికా?

క. పలుమఱు నీపదమూల
స్థలమునఁ బడుచున్న నీవు ♦ సారసనేత్రా
బలమునఁ గరలగ్నం బని
యిలఁ బడ నడిచెదవు బంతి ♦ నిది యేమె చెలీ. ౧౫౨

ఏ మనుచున్నావు?

గీ. పాదమూలముననె ♦ బడినను వెంటన
యెగిరి యాడుచుండ ♦ నేపు మీఱి
కందుకమును మఱియుఁ ♦ గాపురుషునిఁ గన
నోఁప దేది చేతి♦యందుఁ జిక్క. ౧౫౩

అనియా?

అంతమాత్రమునం దక్కువపడిన దేమి?

క. తరుణిపదపల్లవాహతి
పరమాదృష్ట మని చెప్పు♦వరతరుణులకుం

బరిపాటలతత్కరహతి
పరిభవ మధి మెట్టు లగును ♦ బరమోఘమతీ. ౧౫౮

మయూరకా! ఏమనుచున్నావు? ఏమిఁది యిది నూతన గణిక యైనను గులక్రమాగతగణిక యన లజ్జాకణిక నైనం గాంచ కున్నయది. అనియా?

మంజులాంగీ! నీ వేమనుచున్నావు? భావ! కుంజరము నెక్కి కుటిలద్వారమార్గమున నేల యేగ వలయును? అనియా?

(బహుమానముతో) సెబాసు మల్లికా! సెబాసు!

వయస్యా! నీ వేమనుచున్నావు? ఇట్లు గదా పల్క వలయును! వరాహము నెక్కి పురీషము నేల నిషేధింప వలయునని. అనియా!

మల్లికా! నీ వేమనుచున్నావు? ఏమిరా! మయూరకా! ఉలువకట్టుకై వచ్చిననీకు నశ్వశాలాధికార మేల రా! పో పొమ్ము నీ వే మిచ్చువాఁడవా? లేక పుచ్చుకొనువాఁడవా? అనియా?

సఖుఁడా! ఏమనుచున్నావు? ఏమిది యిది గణికాజనని యట్లు కఠినతరముగఁ దిట్టులాడఁ దొడఁగెను! అనియా?

(అపవారించి) ప్రియుండా! నిలు నిలు. కుటిలాయతలోచనలు కుటిలాంతరంగలు గదా!

ఏమనుచున్నావు? ఔను. కుటిలాంతరంగ లనఁ గూడదు. కుటిలతమాంతరంగ లన వలయు. ఇంతియ కాదు.

చ. కుటిలకఠోరతీక్ష్ణతలు ♦ కోమలియంగములం దణంగవే
యిట నిఁక నంతరంగమున ♦ నే మని పల్కుదు మాద్య మొప్పు మి

క్కుట మలకాళి రెండవది ♦ గల్గుఁ బయోధరకుంభసీమయం
దటులనె చూపులందుఁ దన♦రారెడు నన్యమునుం గ్రమంబుగాన్.

కాని. చంద్రికం గని సహింపవలయును. అనియా?

చంద్రికా! ఏమనుచున్నావు? మయూరకా! ముందు నీయందించుక యవినయ ముదయించెను. వెనుక నీయావనమద దుర్లలితయు నించుక మించఁ బెంచెను. ఇంతమాత్రమున నేమి? ఆలోకింపు మాపల్లవపాణికందుకలీలం గలమేలిమి. (మల్లికం గూర్చి) ఓసీ మల్లికా! మిన్నక కలహాముం బన్నకుము పరిహాసకౌతుకుఁ డగునీమయూరకునివిషయమున. మఱియుం గొండొకసేపు చెండు నాడుము. అనియా?

(సంతోషముతోఁ దనలో) మేలే చంద్రిక మల్లికామయూరకుల నిరువురఁ సరిపఱచెను. (ప్రకాశముగ) సఖుఁడా! వీక్షింపుము వీక్షింపుము.

క. ఘనగుణసువృత్త మన కం
గన తాడన సలుపఁ జెండుఁ ♦ గని వర్తించున్
వనితాకుచభార మహా

ఏమనుచున్నావు?

విను దయ యెక్కడిది కఠిన♦వృత్తుల కెందున్. ౧౫౬

అనియా?

వయస్యా! ఈవైపునకు నీచూపు న్సరలింపుము. శుకభాషిణి శుకమును భాషింపఁ జేయుచున్నది. (అని చూచి సంతోషముతో)

క. చిలుకను బలికించెడునా
కలికిముఖాంబురచయంబు ♦ కనఁబడు మూర్తి
న్నెలఁతకపోలమ్ముల విం
తలకమ్మలము త్రెము లను ♦ దంభముతోడన్. ౧౫౭

(విన్నట్లభినయించి) ఈపురజనులకలకల మేమై యుండును.

ఏ మనుచున్నావు? వయస్యా! వెడలి తెలిసికొందమనియా?

సఖీ! సావధానముగా నుండుము. (కొన్ని యడుగులు నడచి యెదుటఁజూచి)

సఖా! అవలోకింపు మవలోకింపుము. ఇట నిది

చ. జనులఁ గలంచు వే గని బ ♦ జారున నట్టిటు దూఁకు నాపణీ
యనరులు భీతిలం దెఱచి ♦ యాస్యము నార్చు యవల్పెసల్ మొగం
బునఁగయిదోయి నొక్కఁటనె ♦ బొక్కనుమాటికిఁ బాఱు లేచుఁ దా
రు నెగురుఁ గ్రోఁతిఁ యెక్కనగ ♦ రుందగు వ్యగ్రతఁ బొర్లుచుండఁగన్.

(నవ్వుచు) ఏ మనుచున్నావు? ప్లవంగచేష్టాలక్షణము లను క్షణవిలక్షణములు గదా! చూడుము.

శా. లీలం జుట్టు విటంకశృంగతతి నో ♦ లిన్ లోలసంచారియై
పేలనొన్నరనె గ్రుక్కఁ గోఁకు నొడలి ♦ న్వే యూఁచు శాఖాతతిన్
స్త్రీ లాస్యంబులు వంప సిగ్గుపనులం ♦ జేయుం బ్లవంగం బొగిన్
గ్రాలుం బౌరపురంగస్థలిం బ్రహసన ♦ ప్రస్తావనావ్యాపృతిన్. ౧౫౮

అనియా?

(విన్నట్లభినయించి) ఇది యిప్లుడు

శా. నాడీభేదవిభిన్నకాలకలనాం♦తజ్ఞానసంసిద్ధికై
కాలజ్ఞాభిహతాత్యమందఘటికా♦ఘంటామణిం బుట్టి లో
కాలోకశ్రవణోత్సవార్భటన రో♦దోంతఃక్రమవ్యాప్తి దీ
ర్ఘాలాపస్వన మాకదంబముకుళ♦న్యాయంబున న్వర్ధిలెన్. ౧౬౦

అందున నిది మధ్యాహ్నసమయమై యున్నది. (పైవంకఁ జూచి) సఖా! చూడుము.

గీ. గహనలీనాంధతమసంబు ♦ గడఁగి వెదకఁ
బర్వతోదగ్రశిఖరాళిఁ ♦ బాద మూని
సాంద్రరుచి వేయికరములఁ ♦ జాఁటి తరణి
యొక్క గగనాగ్ర మిపు డని ♦ యెంతు మేము. ౧౬౧

ఏమనుచున్నావు? నాకేమో యిట్లు తోఁచుచున్నది.

గీ. నెమకఁ గాంతారలీనసం♦తమసము రవి
యభ్రపాదపశిఖ నెక్కి ♦ యతఁడు మరలఁ
బతనభీతిని దనకర♦ప్రతతిఁ జాఁపి
పట్టె దిక్శాఖ లెల్లెడఁ ♦ బఱచి యొకట. ౧౬౨
అనియా?

(కడ లన్నియుం గలయం గనుంగొని) బళిరా! స్థావరములకును ఇంతటిశరణాగతపరిత్రాణపరాయణతయా! చూడుము (వ్రేలితో సూర్యమండలము నిర్దేశించి)

చ. కరములఁ జాఁపి రోషమునఁ ♦ గంజసఖుండు నిజాతపాతిభీ
చరదవనోద్యతం బనుచుఁ ♦ జాయను నాశము సేయఁ బూనె నీ
తరులు దళోరుహస్తములఁ ♦ దద్రవిరశ్ములఁ బాపి ప్రోచెడుం

ఏ మనుచున్నావు ?

బరపరిపాలనోద్యతునిఁ ♦ బాలనసేయఁ డ దెవ్వఁ డుర్విలోన్.

కాని కడకు ఛాయాపరిపాలనము పాదపమున కంత ప్రశం సాపద మైనది కాదు.

* చ. ఫలకుసుమాది స్వీయమునఁ ♦ బాంధుల హేతువు లేక తన్పి యే
వలనున నుండి యెచ్చటికొ ♦ వారక యేగుచునుండువారలన్
అల స్వశరీరసంజనిత♦మై తనరూపమునే ధరించునీ
డల నెటు లెండనుండి యక♦టా తరువుల్ గని ప్రోవ కుండునో.
అనియా ?

(మఱియొక్కదిక్కుం గనుంగొని)

గీ. విడిచి యప్పుడ యించుక ♦ వేఁడి యైన
జలజగర్భమరందము ♦ సంతసమున
కరికలభమదశిశిరక♦కరటపాళిఁ
జేరె మధుపాళి క్రొత్త రు♦చించు మొదల. ౧౬౫

(కొన్ని యడుగు లరిగి) ఇది యిట

క. కరజార్ద్రవ్రణసక్తవి
హారణస్వేదజలసిక్త ♦ మగుకంచుళి సుం
దరి సీత్కృతిసంకుచితా
ధరముగ మెల్లన విడిచె ను♦దంచితరీతిన్. ౧౬౬

---

* గీ. ఎచట నుండియో యెచటికో ♦ యేగునరులఁ
గాచి నిరుపాధి స్వఫలాట♦కముల మిగులఁ
దరువు లెటు గావ కుండు నా♦తపమువలనఁ
జాయ స్వాకారధారిణి ♦ స్వతనుజాత. ౧౬౪

ఏమనుచున్నావు? అది యిట్టుల

చ. బలుభుజవల్లు లెత్తుటను ♦ బ్రక్కల నిక్కెడునార్ద్రిశుష్కమం
డలనఖరాంక మౌకుచత♦టంబును జూపుచు నోష్ఠబింబ పా
టలసిచయంబుఁదాల్చియొక♦టంజుబుకాంచలయుక్తిదుస్సహా
జ్జ్వల మగునెండ వాడి నఁ♦భామిని మెల్లన విచ్చుఁ గంచుళిన్.
అనియా?

(మరలఁ జూచి) ఏమిది మన కెదుట నుత్తుంగకనకదండ
మండితపాండురచ్ఛత్త్రిపుండరీకచ్ఛాయాపనీతఘనాతపయై సఖీ
మణి కేలుఁదమ్మి యూఁత గొని యెవ్వతెయో సలీలముగ సరో
జముఖి యభిముఖి యగుచున్నయది.

(పరిశీలించి)

చ. కరముల మోహనాక్షిముఖ♦గంధము నెల్ల హరించి చేర్చు నా
సరసిజ మెంతో చుట్ట మని ♦ సారసవల్లభుఁ డంచుఁ జంద్రుఁ డం
తరముగ నిల్చె ఛత్త్రి యను♦దంభముతోడ సరోషచిత్తుఁడై
పరునిదురీక్షవైభవము ♦ వారక చూచు నెవంపు ధాత్రిలోన్.

(ప్రత్యభిజ్ఞతో) ఏమిది యస్మదపహృతకౌమార యగుతార
యింత త్వరలోన సమగ్రయౌవనావతార యయ్యె. ఏల యన

చ. ధృతి నుదయించి పక్వబద♦రీత్వముఁ బొన్నలరీతిఁ బూగప
ద్ధతిఁ గొని బిల్వసంపదను ♦ దాల్చియుఁ దాళఫలోపమానమై
యతివకుచద్వయం బిపు డి ♦ టంచితకాంచనకుంభజృంభణం
బతిలలితంబుగాఁ గొనియె ♦ నౌర క్రమంబుగ వృద్ధి నొందుచున్.

(కౌఁగిలించుకొని తనలో)

చ. బలిమిఁ గొనంగ నొక్కకయిఁ • బట్టిన లోఁగొనఁ జిక్కనాతిమే
న్దొలి గొనుకౌఁగిలింత నది • తోఁప మదేకరసత్వ మిష్ట ప్రే
మల నిమిడింప బాహుయుగ•మండలమందును బోల కున్న దీ
వలను మహోన్నతోరుకుచ•భారముతోడ నెలంత యింతలోన్.

(ప్రకాశముగా) సఖీ! భుజంగశేఖరు నెప్పుడైనం దలఁచుకొనియెదవా?

(ఉపాలంభముతో) ఏమనుచున్నావు? కితవాచార్యుఁడ వగు నిన్నేల తలఁచుకొన వలయును?

ఉ. మాయలమారినిం గితవ•మానసు నిర్దయు బొంకులాని నిన్
బాయనికృత్రిమాచరణ•పండితుఁ గృష్ణుని నేమి చేయ నన్
బాయక యెప్డు లోన వెలిఁ • బ్రాపగుఁ గృష్ణుఁ డొకండు వాని నే
వేయిగఁ గౌఁగిలింతుఁ గని • వేడుక నందెద మాట లాడెదన్.

అనియా?

(హర్షముతోఁ దనలో) ఏమిది వారనారీపరంపరలోనను హృదయము ప్రేమబంధురమా! (ప్రకాశముగ) సఖీ! నీహృదయము సహజానురాగరమణీయ మని నే నెఱుఁగుదుఁ గాని యీ నీప్రక్క నున్న నాతుక యెవతుక? దీనికి

చ. పలుకులఁ గొంచెకొంచెముగ • వక్రత లెచ్చె విలాసరీతిఁ జూ
పులు సరసత్రపానిభృత•ములుగ రహించెను మందమంద మీ
వల వలయాకృతిం గలిగెఁ • బాదు లురమ్మున నల్ప మల్ప మీ
వలఁతిశరీరమందు నిలు•వం గను మారుఁడు మాటిమాటికిన్.

మఱి యేమన

క. అనురాగ మధురమునఁ బద
మునిచి యిపుడు ముదితహృదయ ♦ మొందెను గుసుల
న్గొన విడిచి వంకరలు లో
చనలోలవిశాలవీచి♦సంతతిఁ బడియెన్. ౧౨౩

ఏమనుచున్నావు? భావా! ఇది నాచెల్లెలు శశిరేఖ అనియా?

(సప్రత్యభిజ్ఞాశ్చర్యముగ) ఏమిది యింతమాత్రము కాలముననే యిట్టి యాకారసంపద నందినదా! నే దీనిం జూచునప్పటికి

గీ. అక్కరము లేర్పడక విన ♦ నగురసాయ
నములు పలుకులు తొడిఁబడి♦నఁ గన వేడ్కఁ
గొలుపునడకయుఁ గలదీని♦కొమరుతనము
నాఁటి దదె నేఁడుఁ దోఁచెడు ♦ నాకు నెదుట. ౧౨౪

కనుక దీని కౌమారమును నేన యపహరించెద.

మయూరకా! ఏమనుచున్నావు? ముగుద లగుమగువల వలపించుకలలయందు నీవు చతురుఁడవు గదా! అనియా?

ఉదార ప్రేమవిస్తారయై యంగీకరించు నేని నానిపుణత సఫలతం గను.

చెలీ! ఏమనుచున్నావు? నే ననుభవించినమిగత గదా ఇది యనుభవింపవలయు! పో పో. కడుం గడు మాఁడుచున్న వేఁడిమిని గాలిగోళ్ళం గమలించునీదారిలో నక్కటి మాలిన టక్కులతోఁ బసి యే మున్నది? అనియా?

అట్లయిన వెడలెద. మేము నుద్యానవాటిం జేరి యీయెండఁ గడిపెదము.

స్నేహితుఁడా! పురోద్యానపద్యం గనుపఱుపుము.

ఏమనుచున్నావు? ఇటులిటు లనియా?

(తిరిగి చూచి సంతోషముతో) ఏమిది భూసురు లీకాసారమున నే మాధ్యాహ్నికస్నానముల నాచరించుచున్నారు?

(నవ్వి) ఏమనుచున్నావు? ఎప్పుడును జడాశయముపరిచయముం బడసినదాననే యీశ్రోత్రియజడులకు మతిజాడ్యము నిజముగ దినదినమున కతిశయించుచున్నది. మఱియు గంగాయమునాదిమహాతీర్థరాశికన్న నీమరకతనామకసరోవరము మహత్తరమైన దనియుఁ బారలౌకికసుఖసాధన మనియుఁ గలపురాణగాథల ననుసరించుచు నడచుపుడమివేలుపులకు నీటిమునుక లను నేమము విడువ శక్యము గాదు. అనియా?

ఓయీ! గుట్టెఱింగినవారి కిప్పట్టుననే సుఖము కన్పట్టు నది యెట్టు లన.

గీ. పినగవుచూపు లనునెప♦మునను గంగ
యమున గూడినయిటఁ జాన♦గముల కెదుట
మునిఁగి కొందఱు ధన్యులు ♦ ముఖ్యసౌఖ్య
ములను మఱి వలసినవారు ♦ పొందు చుంద్రు. ౧౨౫

మఱియు నొక్కవిశేషము.

గీ. కమలభృంగోత్పలమ్మృణాళ♦కంబుకోక
సైకతావర్తశైవాల♦జాలవీచి

కమఠకరిహస్తవిస్ఫురి♦తముల వెలయు
సరసి రసికులు గ్రీడింత్రు ♦ సంతతంబు. ౧౭౬

ఏమనుచున్నావు? సఖుఁడా! చూపు నిట మలఁపుము.

గీ. చిత్తమోహకరణ♦సిద్ధమూలిక లగు
బాలిక లిట సరసిఁ ♦ బాసి రిప్పు
డంబుసిక్తనిర్మ♦లాంబరాంతరబింబ
మానజఘనభూరి♦మండల లయి. ౧౭౭

అనియా?

(చూచి తలఁపునకుఁ దెచ్చుకొన్న ట్లభినయించి) వయస్యా!

చ. అమలజలంబులం దడిసి ♦ యంటినవల్వల బింబితాకృతిం
ప్రమదలయంగకాళి నిటఁ ♦ బల్మఱుఁ జూచెడునాకుఁ జిత్తమం
దపురును వ్యక్తతం దలఁప ♦ నయ్యవి చాలఁగ గోపికాళి వ
స్త్రములను దోఁచి నేను బొద♦దాఁగఁగ మెల్లన ముచ్చిలించుటల్.

మరల నేమనుచున్నావు? ఇట వెడఁదతామరాకునీడ విరిదమ్ములగుమ్ముల యిమ్ము లగుగీములు గాఁ గలరాయంచలు విహరించుచున్నయవి యనియా?

(పరిశీలించి)

ఉ. ఆయతనాళపత్త్రికప♦టాతపవారణజాతశీతల
చ్ఛాయమునై స్వపక్షవిల♦సద్భువనం బొనరించి కోశమో
దాయుతముం గలోత్తికవి♦సాదర మియ్యది రాజహంస పీ
ఠాయితపద్మమై కనె ని♦టం దనపేరును బోలుసంపదల్. ౧౭౯

(ఇంకొంక క్కడు గిడి) ఇట నిది యొక్కచో సముల్లసితశిశాంగంబుభంగి వికచదశోకశాఖల నొప్పారి యొందుచో సము

న్నతమాతంగంబుచాడ్పున నిబిడతరతమాలతరువుల నలరి యొం డుకడ నుదారతురంగంబులరంగునఁ గ్రీడాకురంగములు మెలంగఁ జెలంగి యొక్కప్రక్క వాచాలవందిబృందంబుచందంబునఁ గల కలాయమానకోకిలకులంబులు గలదియై మఱియొక్కదిక్కున నెత్తినపతాకలవీఁక రాజరంభల విజృంభించి యింకొకచెంత నుద్భ్రాంతకుంతములభాతిఁ గేతకీప్రసూనశోభమానంబై యొండు పట్టుల నుద్యతకరవాలములలీలఁ జూతప్రవాలములం గ్రాలి యొక్కయెడ నాతపత్రంబు లెత్తినగతి శతపత్త్రపత్త్రములఁ జిత్రితమై యన్యప్రదేశముల నుద్ధూతచామరంబులు విడంబించు చపలకలహంసంబులచే భాసురంబై కొండొకయిక్కల నుపనత సంగీతరీతిని మధుపఝుంకారసంకులంబై యొండుదెస నుదంచిత నటనచటులవారనితంబినీనికురుంబంబుడంబున మలయానిలచలి తలలితవ్రతతుల నిరతిశయంబై యొక్కవైపున నుపరచితవితా నంబులవితంబునఁ గాయమానమానితంబై యొకవంకఁ జిత్రపట మండపములజంటఁ గుసుమితలతావిసరంబై యంతటం గుసుమ శరశిబిరంబుఫక్కి సమస్తవస్తువుల విస్తరిల్లి యవిరళదళకరనివా రితరవికరప్రవేశంబును రవికరప్రకాశచకితగురుతిమిరశరణీకరణీ యలతాగృహప్రదేశంబు నగుచు హృద్యం బగుపురోద్యానంబు పురోభాగమునం బ్రకాశించుచున్నయది. మఱియును

క. మధురాప్సరోవిలాసత
మధురసకల్పనాకులాలి♦మణిసహకారా
త్యధికతరూపశ్లాఘ్యత
బుధ వనితాజనతభాతిఁ ♦ బురవని యొనరెన్. ౧౮౦

మఱియును

క. అళికులసదగరుతిలకయుఁ
జలదళకాంతయు సువర్ణ♦చయకృతమాలా
కలిత వయోరమణీయయుఁ
దలఁప న్వనరేఖ వెలయుఁ ♦ దరుణీకరణిగన్. ౧౮౧

ఇంతియ కాక.

గీ. విపులభూజఘనము చారు♦పృథులకుచము
నిరతపున్నాగదృక్సౌ ♦ ఖ్యరమణీయతమము
మృదులవలిలలితసుమధ్య ♦ మిది యువిదల
యౌవనము వనము రహించె ♦ నమితరసము. ౧౮౨

(వనప్రవేశము నభినయించి) చెలికాఁడా! చూడుము చూడుము.

గీ. మందమందముగాఁ జేరి ♦ మారుతుండు
మంజరీకుచడింభసం♦పదను దాఁకఁ
గప్పెఁ బల్లవపాణి రా♦గవతి యగుచు
సమ్మతి రసాలవల్లరి ♦ సరసరీతి. ౧౮౩

(మరల న్విలోకించి) ఎవఁడు వీఁడు నిజనివాసముం గనుంగొన లేనివానిం బోలె దయ్యము పట్టినవానియట్లు కలఁతఁ జెంది సచైతన్యము గలవానిలాగున నింద్రియములు తందర నొందినవానిచందమున నేమము మాలి యిటులటులు వివశుఁడై యొకెట్టో తన్నుఁ దా బలిమికలిమి నడిపించుకొనుచు నొక్కచోట నైన విశ్రమింప కున్నవాఁడు.

(తేఱిచూచి) మయూరకా! ఏమనుచున్నావు? వయస్యా! కలహంసకుఁడు మదనవిహ్వలుఁడై పరిభ్రమించెడిని. అనియా?

(ఉపసరించి) ఏమి ప్రియతమా! ఊరక యిట్లు తిరిగెదవు?
ఏమనుచున్నావు? నే నేమి చేయుదును?

చ. ఇటఁ బిలు పిందు ముద్దుఁ గొను ♦ టిచ్చుటఁ గౌఁగిలి యీడ సంతసం
బిటవిడు పిందుఁ గాన్పు మఱి ♦ యిక్కడఁ బల్కుట యింతితోడ నం
చిటు పొదవాడుపూఁబఱపు ♦ టిక్కల బావులఁ గేళివాలు కా
తటుల ముదంబుతోఁ బ్రతిప ♦ దంబు భ్రమింతుఁ దపింతు నెంతయున్.

అనియా?

ఏ వెలయాలిచే మోసగిలినచేతసు గలవాఁడవై యింత వంతఁ
గుందెదవు?

(ఏమనుచున్నావు) ఆ!!! వెలయాలిచే నంటి వేమి? నీకు
వయస్యుఁడ నగునేను గణికాజనకాముకుఁడ నె ట్లగుదును?
మ తేమనఁ బ్రభాకరకళత్ర మగుపద్మినియనిర్వచనీయవిలాస
ముల విభ్రాంతస్వాంతుఁడ నగుట నాలో నే లేకున్నవాఁడ
ననియా?

సఖా! బాగు బాగు!

క. ధర గణికలు తృణకణికలు
పరమున నుపరిప్లవస్వ ♦ భావము గనుటన్
సరసులసరసాంతరముల
స్వరసముతోఁ జొత్తు రెట్లు ♦ వచియింపు తగన్. ౧౮౫

మయూరకా! (శిరఃకంపముతో) ఏమనుచున్నావు? కల
హంసకునకుఁ బద్మినియందు రాగానుబంధ మనునది సదృశ
మైనదియే. ఇంక దానిసౌందర్యము నట్టిదే. ఏలయన,

గీ. దైవతోత్సవదినములఁ ♦ దా నొకప్పు
డావిలాసిని వీథిని ♦ బోవ నెపము
తోడ ముం దేగుచున్నను ♦ దోడ మరలి
చూడ వెనుఁబడు చుందురు ♦ కోడెకాండ్రు. ౧౮౬

అనియా ?

ప్రియా ! కలహంసా ! యీయుద్యానవనమున ననాయాసమున దానిం గలసికొంటి వేమి ?

ఏ మనుచున్నావు ? పరునికళత్ర మనాయాసమున నెట్లు సమకూఱును ? మఱి విను.

మ. మది దృగ్విభ్రమచేష్టలం గనియు న♦మ్మం గాదు పో నమ్ముచో
నది భాషింప నశక్య మైన నది వ♦శ్యం బెట్టు లౌ నౌను బో
యది యొల్లెనఁ గ్రమాన నొక్క యెడ శ♦క్యం బెట్లవిఘ్నంబుగాఁ
దుది దాఁకం బరకాంత దక్కు నొకొ లే♦దో సందియంబింతకున్.

అనియా ?

(తనలో) ఇది యిట్లే. ఈవిషయమున సౌదామినీకాముకుఁ డగుమయూరకుఁడే యుదాహరణము. లేక భగ్నభాగధేయుఁడ నగు. నేన యుండ నితరుల వెదుకం బని యేమి ?

(ప్రకాశముగ)

చ. క్షణ మొకచోటఁ గూడికయె ♦ స్వైరిత నిచ్చక మాడుటే దృఢా
ప్తిని బరిరంభమే హృదయ♦తృప్తియె లేక రతాంతవిశ్రమం
బొనరుటె యేమి మేల్మి పర♦యోషలకూడికలందుఁ గల్గు నై
నను విను నామనంబు పర♦నారులఁ జేరెడు నేమి చిత్రమో.

అందున నో వయస్యా! పద్మిని నీ కెట్లు సమకూడెను?

ఏ మనుచున్నావు? సహృదయా! దానికై నేఁ బడినకష్ట
పాటు రాత్రిందివము నొక్కనెల చెప్పినం గడముట్టదు. విన్న
మాత్రము దాన నేమి ప్రయోజనమున్నది? ఫలితముఁ జెప్పెద.
అది నాతొలిచూపు మొదలుకొని ప్రాచీనపుణ్యపరిపాకప్రక
ర్షముననో శుభగ్రహానుగ్రహమువలననో కులదేవతానుకూల్య
ముచేతనో మధుమాసవాసరానురోధమునుండియో దక్షిణా
నిలదాక్షిణ్యము నెంచియో కోకిలగురూపదేశగౌరవముఁ గాం
చియో మధుమదచపలమధువ్రతవిరుతమంత్రాక్షరమహిమాతి
శయముననో ప్రసవరజస్సిద్ధచూర్ణప్రభావముంబట్టియో మదన
మహారాజాజ్ఞావిభూతిమహత్త నందియో వే యేల పరపరితాపాస
హిష్ణువై స్వభావతరళమై రసికసమాజహృదయరంజనమై పర
ప్రార్థనాభంగభీరువై సహజసరసమైనతనప్రకృతివిశేషముచే
తనే స్వజనోపరిపరిగృహీతరాగానుబంధమై బంధుగుల నత్తను
మామను మగనిని బరిజనమును వంచించి సమయబంధం బొన
రించి యెప్పు డెప్పుడు నన్నుఁ దనంత ననుసంధింప నుద్యమించు
నప్పు డప్పుడు నిష్కారణవైరియు సదృశసమాయోగవిఘటన
కుటిలుఁడును బరశ్రేయోవిఘాతకారియుఁ బ్రకృతిదారుణుఁడును
గరుణాగంధవిధురుఁడును వాత్సల్యకథానభిజ్ఞుఁడును నగు దుర్విద
గ్ధుండు నగువిధి కధీనమై బహువాసరము లాకమలిసి మాత్రము
విఫలమనోరథమైనది కాదు. మ తేమన నేనును శోకమలినీకృతుఁ
డనై తిని నిన్నటిదినమున నైననో తిన్నతిన్నగ గభస్తిమాలి య
స్తగిరిమస్తకమునుండి చరమవారిధి కవతరింప నరుగుచుండఁ బైఁ
దగిలిమిగిలినకిరణమంజరులం బోలెఁ బతంగపతనవేగమునఁ గదలి

పొరలుకడలినీటనుండి వెడలి యెగిరినబడబానలజ్వాలలలీల విరహిజనహృదయతార్ణగృహవితీర్ణపరిశ్లిష్ట మదనవిసృష్టదహనహేతులభాతి నెనయుసంధ్యారాగరుచుల మేఘపటలము లతిపాటలము లగుచుండ నోర్వరాని దానియుష్ణవేగమువలనియసహిష్ణుతగతిఁ బక్షులు తత్క్షణతారతరవిరావముఖరముఖములై మిక్కిలి గఱెక్కలం బ్రక్కల నొక్కమొగి న్విదిర్చుచు శిశిరకుసుమరసపరాగపిహితనిజహితకులాయమహీరుహములఁ జేరఁ బాఱ దానిం గనినదిగులుమిగులునం గమల తనకమలగృహములను దళములన్ తలుపులన్ బిగియింప మఱి దానికడువడ నుడికి కలువపువ్వులను ముత్తియంపుచిప్పలు మిగులం బగిలి విరియ దానినుండి దారిదారిం దరఁగలుగ నెగిరి కవిసిననిప్పులరవలకుప్పలమాడ్కిఁ దారలు దర్శితావతారలై యే తేర దానిపొగలతెగలకాటుక గాటముగ నాకసము నంటి పేరి మిక్కుట మగుట న్మరల జాఱుకరణిఁ దిమిరవిసరంబులు దిక్కులం బిక్కటిల్ల దానినుండి యెగురుమిడుఁగుఱుల తెగలపోలిక వనాంగణముల జ్యోతిరింగణముల గణములు పొంగార మఱియుం జనులనయనములు విఫలతం గన సకలతారకలు కాంతుల నెంతయుం గొన జక్కువలమనోవేదన లెక్కువలు గా ఘూకలోకాలోకములయాయువు చేవ నొంద ధూరస్ఫుటింగలంపుమంటలు గంటఁబడఁ గువలయమకరందబిందువులం ద్రావి తుమ్మెదలు నెమ్మిఁ గ్రమ్మఁ జకోరకములదప్పి యుప్పరంబు ముట్ట నశేషౌషధములనిగ్గులు నెగ్గ దీపప్రభ లేపుఁ జూప నించువిల్కాఁడుమించ సంజకెంజాయ గుంజుకొన శీతలానిలములం గొలఁకులవలనిశంక లంకురింపఁ గ్రొన్నెల చూపులకు వెలుపల నిలువఁ దొలివెన్నెల మొలుపు గొలుపక యున్నయక్కాలమునం గటకిచీఁకటకూటువ యనుపటంబున న్మసుం గిడి

యొక్కం డైన ననుం గనుంగొనకుండc దిన్నతిన్నగా నడుగు లిడుచుం గ్రమంబునం బ్రభాకరగృహప్రాంగణముం బ్రవేశించి యందు ముం దేర్పఱచుకొన్న సంకేతస్థాన మగుస్నానాలయమం దుంటిని. అనియా?

అట్లైనచో నీవును సంప్రదాయ మెఱింగినవాcడవే.

గీ. జనులు గనకుండ దాcగంగ ♦ స్నానగృహమొ
పూలగుడిసెయొ మఱి గోష్ఠ♦మో విశాల
నిష్కుటమొ పరకామినీ♦నిరతభోగ
పరులు వసియించుతావులు ♦ ధరణిలోన. ౧౮౯

ఆవల నావల.

ఏ మనుచున్నావు? అంతటం దానిబావ పొగచుట్ట చేcబట్టి యింగలమునకా నీటియింటనే చొచ్చి ప్రొయ్యివాకిటిసమీప భువిం గూర్చుండి తల మించ వంచి యచ్చటనే యున్నయొకా నొకకొఱవిం గాలి మిగిలినకట్టెలం గొంచెము రగిలించి పైcగప్పు బూదిదుమ్మును విదిలించుచు హుస్సు హుస్సు మనుముఖానిలమున నూcది యించుక కనిపించునిప్పుకలనిగ్గుల నానిబ్బరముతోడం గూడ నింటిచీcకటిమూcక వెడల నడిచెను. అనియా?

అయ్యో! మించి వచ్చె మించి వచ్చెను! ఆవల నావల.

ఏ మనుచున్నావు? అప్పుడు సద్దు సుద్ది లేక యుండ నాప్రక్కనే యున్నమంటినీటికడవ నేcబడ వైవcగానే యానీటికాలువమునుక నప్పుడ ఫూత్కారముతో లేచినయరవేcడిబూడిద యొక్కపెట్ట నిక్కి కనుముక్కునోటిబొక్కలం బడి నెక్కటివింతవికారముం గలిగించె. అంత నాసమయమునc గడవ పడినదిగులునం బరువె

త్తునింటిపిల్లినిం గడవ పడుటకుఁ గారణముగాఁ దలంచి మిట్టిపడి తిట్టుచుఁ గాలఁగా మిగిలినకట్టెచేఁ గొట్టి జెప్పలచిప్పల ముక్కు-బొక్కలను మీసమ్ములఁ జెఱఁగునఁ దుడిచికొనుచు నగ్నియా ఱుట నాసం బాసి తొలంగి చనియె. అనియా?

(సంతోషముతో) అదృష్టవశమున స్మరల బ్రదికితివి. ఆవల నావల.

ఏమనుచున్నావు? తొలంగి చనినమీదా అడుగు లిడి మరల మరలి దాపలికేల నవ్వాకిలి నీడ్చి వెలుపల నినుపచీలం దగిలించి చనియెను. అనియా?

(విషాదముతో) కష్టము కష్టము! ఆవల.

ఏమనుచున్నావు? అంతఁ గొంతకాల మెట్టకేల కందుండి మెల్లమెల్లనఁ గవాటపుటవిఘటన కనేకప్రకారముల నాత్త నాయాసపఱచి సందు లేక బంధించినదగుట నెన్నియుపాయ ములం బన్నియు వెలువడ నలవిగా దని తెలిసికొని యిట్లు చింతించితి. ఈతలుపుబిగింపుం దలంప నలంతి యని తోఁపదు. ఆనా చెలి యైనకమలిని నాపై దయ దలంప దేసి లేక యేదియో యొకయంతరాయ మడ్డపడుట న్నదనము న్వదలుటకైన నద నైదిపే దేని యిప్పుడు గాట మైనకవాటబంధమునం గటికపుటి టికలం గట్టఁబడినగోడలం దెగఁ బగులనిమీఁదికప్పున నొప్పిన యింటినెపమున నేర్పడిన కట్టెబోనునఁ దనంత బుద్ధిపూర్వ ముగఁ బడినవాకు గీముసామిచేతం బడుట్రాతి నీప్రభాతమున నవశ్యముగ నసంశయముగ సంభవింపం గలదు గదా! ఇందు నకు బదు లేమి సేయవలయు? వెలుపలికి వెడలు నుపాయ

మెద్ది? ఎద్ది యోచన? ఎవ్వాఁడు రక్షకుఁడు? ఎవ్వనితోఁ జెప్పుకొనుదు? జనపరిహాసము నెటులు దప్పించుకొందును? పెత్తనము నెట్లు గాపాడుకొందును? చుట్టములపట్టుల నెట్టులు మెలంగుదు? అపవాదము నీఁగెడు తెరు వేది? గురువుల నెట్లర యుదు? అన్నిటం జోరుఁ డనియో జారుం డనియో నరులు వ్యపదేశింతురు. ఏమి గొప్పఫల మనుభవించి యింతటి యీ యవమానముం బొందితిని? దేనిం దలంచుకొని దీని నంతయు స్మరింతును? ఇంతియ కాక

చ. ఘనకుచతుంగ మంగమును ♦ గౌఁగిట నించుక చేర్ప నైతిఁ దీ
యనియధరప్రవాలకము ♦ నైనను నేఁ జవిచూడ నైతి నా
వనితలసన్ముఖాంబుజము♦వాసన మూర్కొన నైతి నింతలో
ననె కట యంతరాయ మిటు ♦ లడ్డపడెం గద యేమి సేయుదుర్.

అనునిది మొదలుగాఁ గన్నులు మూసికొనియే తలంచుకొనుచు నొక్కకాలిచప్పుడు వింటిని. వినినంతన లోచనమ్ములం దెఱచి తలుపుపలకలరంధ్రములపొడవునం బ్రవేశించి చంద్రకాంతమయకుంతముల ననుకరించి యగారాంధకారములు సగ మగు నట్లుగ సమయించి యపరిస్ఫుటాకారవిశేష మగుచున్న పదార్థవారము నించుక యొఱఁగించుకొన్న శిశిరపాదుపాదములం జంద్రోదయసమయపరిణామము ననుమానించి యాశయు నాశంకయుం బెనంగొన ద్వారపిధానఫలకవివరదత్తనయనుండనై యానిండు పండువెన్నెల నిశ్శ్రేషపరిస్ఫుటాకృతితో శిశిరకరకిరణనికరపరివేష్టితతిమిరప్రకరమునో యనం గొండొకవిరిసినబొండుమల్లియలదండల నిండినకుగుల తెరల శిరమున ధరించి సదనవనవిహారిచకోరకిశోరకబలితచంద్రికము లగుకచ్ఛప్రదేశముల నచ్ఛకపోలప్రభా

పూరంబులం బూరించుచు శ్రుతిపథవిలంఘనజంఘాలవిపుల లోచనవసతిసీమావిభాగహేతు వగు సేతువురీతి నాసావంశ మల రార నింటికో నేటం బూసినలేఁదోవలగర్వంబు లెగమీటుట కుంబోలె నలుదెసలం గడగంటిచూపులం బరఁగించుచు సహా దరీమోహమిళితసౌదామినీకృతాశ్లేషరీతి జాంబూనదాంబరపరి పిహితావయవయై విమలనఖమణిప్రతిబింబవిడంబనంబున వదన కమలపరాజితుం డగుచందురుండు కృతపాదపతనుం డైనఁ బద క్రమాపదేశమ్మునం బదపదమ్మున న్విదిలించి యవధీరపఱచుచు గురుకుచకుసుమమంజరీమంజులతనులతాపరిమళతరళపటీరపవ మానము నడుమ నడుమఁ బర్యస్తపటాంచలోల్లలనకపటంబునం బాణికమలంబునం బరిహరించుచు ఘనతరపయోధరయై వర్షా కాలముంబోలి ప్రసన్నసరసాశయయై శరదృతువుననుసరించి మనోహరసుధాధరయై చంద్రలేఖననుకరించి సమకరస్ఫురితకంక ణాభిరామయై సముద్రసంపద నేకరించి సుగ్రీవాధిరోపితహారయై తారం గేరడంబాడి కర్ణావసక్తగాంగేయాభరణయై సుయోధన సేనాసమానతం బూని సువర్ణమేఖలయై సుమేరుధరంబుఁ బురు ణించి సురతరుచిరోపగూఢస్వాంతయై సురవని యన న్మించి సమ గ్రకలావయవ యయ్యును దర్శితానంగవిభ్రమయై సేనయయ్యు నబలయై సంజాతసాత్త్వికోదయ యగుచు సాంద్రతమోవిగాహ నకుతూహలయై గుణానురాగిణి యాచుం బ్రదోషాగమోత్సు కయై పరలోకభీత యయ్యు నంగీకృతస్వైరభావయై యేకాంత ముగ నరుదెంచునాకాంతనే గనుంగొంటిని. •అనియా ?

నెచ్చెలీ! కుముదాకరము ఖరకరసంతాపతప్త మయ్యును శిశిరకరకలావలోకనసంజాతకౌతుక మయ్యెను. ఆవల నావల,

ఏమనుచున్నావు? అంతఁ దదవలోకనసుధారసాప్యాయిత సకలావయవుఁడ నగుటఁ జెప్ప నలఁతివడనిసంతస మెంతయు నంతరాంతరమ్ముం గ్రమ్ముకొనుచుండ నది యప్పుడ తలుపుకట్టు సడలింప మునుమున్న యరతెఱచినకవాటపుటమున కరము నిఱికించుకొనియుండి ముందుమేను ముందు నిగిడించి మదనసామ్రాజ్యసంపదపగిది నాపద్మినీరమణిం బాణిం గ్రహించి యామజ్జననివేశంబునే ప్రవేశించితిని: ప్రవేశించి యది

చ. విడువిడు కొప్పుఁ గొంగొడియుఁ ♦ బెన్నిది యేమట నుండు ముందు పే
రుడుగు తెగుం గన న్గురుపు ♦ లూరక సందియ మందుచుంద్రు ధూ
ర్తుఁడ మగఁ డింటిపట్టునఁ బ♦రుండెడిఁ దిన్నగఁ బల్కు మంచుఁ దా
విడువక చీరఁ గౌఁగిటను ♦ వేగొనెఁ దొందర నన్ను న న్నటన్.

అనియా?

ప్రియతమా! మాన్యత నందితివి.

చ. జడఁ గొనఁ బోకుమీ అవికఁ ♦ జప్పున విప్పఁగ వేశ్య నేమి పైఁ
బడు నధికార మెక్కడిది ♦ బల్మిని రాజ్య మరాజకంబు గా
దుడుగుము నీవి నీయడుగు ♦ లూనెద నిట్లనునన్యకాంత పైఁ
బడికదుఁ గౌఁగిటందనుపు ♦ వాఁడె కృతార్థుఁడుయౌవనాఢ్యుఁడున్.

ఆవల నావల.

ఏమనుచున్నావు?

మ. కొనపాదంబుల నిల్చి మెట్లో భుజము ♦ ల్గూడించి నామూఁపులన్
స్తనభారంబటు లెత్తి నాయురము మీఁ♦దనార్చుచుం జాణ చుం
బనవాంఛాన్విత నాఁ గపోలతలసం♦స్పర్శైకచాపల్యయై
చినికె న్వాక్సుధ నాదుకర్ణముల వా♦సిం దా మనోజ్ఞంబుగాన్.

అదేమన. నేఁటికిఁ దలనొప్పి తెప్పున నొప్పుమాలి మామగవారు నన్నత్తగారిమఱుఁగున నె పరుండు మని యాదేశించిరి. అటులత్తయు మునుమున్న నన్ను శయనగృహంబున కనిచి నిదురం బ్రవేశించి యున్నది. అందున నిస్సందేహముగఁ బుష్పోద్యానమున విహరింతము పోదము రమ్మని. అనియా?

మంచిగ నాలోచించినది యది. అత్తమఱుఁగున శయనించిన దని మగఁడును బతిప్రక్కన శయనించిన దని యత్తయుఁ దలఁతురు. కనుక రెంటను జంకు శంకింపఁ బని లేదు. అని.

ఆవల.

ఏమనుచున్నావు? అంతవిస్తారనారికేళతరుశాఖాదళవలయకాయమానాంతరితచంద్రికాధోరణి యగుసరణిం దరుణి నన్నీయుద్యానముం జేర్చె. చేర్చి యది

* చ. తములము సేతఁ గేలిఁ గర♦తాడనఁ దత్పరిహాసభాషలన్
సమరసచుంబనంబులఁ గ♦చగ్రహణాదివిలాసలీలలన్
సముదితకామబోధ యయి♦ సారసనేత్ర తనంత ముందుగా
నమరె రతిక్రియాకరణ♦మందలియిచ్చఁ గృతప్రయత్నయై.

మఱియును

ఉ. గోరంతును జుట్టి ప్రౌఢకుచ♦కుంభకటీతటు లొంది యూరుసంక్రాంతి నితంబసాలమును ♦ గప్పి కడుం గడ కంత మున్నె గం

---

* గీ. సోపహాసచపేటికా♦లాపకేలి
చుంబనకచగ్రహణవీటి♦సుఖవిలాస
ములను మదనుఁడు రేఁగుటఁ ♦ దనకుఁ దాన
తొల్తఁ ద్రోరఁగొనె రతికి నా♦తుకయె మిగుల. ౧౯౪

టింతకుఁ బో విమర్దసహ ♦ మెంతయుఁ గా దని వేగ వీడె నా
యింతి సువర్ణచేలమును ♦ వ్రీడ క్షణమాత్రము దన్ను ముంచినన్.
అనియా ?

మయూరకా ! (నవ్వుచు) ఏమనుచున్నావు ? సువర్ణచేలము
నని చెప్పి నన్ను బ్రతికించితివి. అట్టి నన్నే త్యజించె నని చెప్పెద
వని దిగులుపడితిని. అనియా ?

(నవ్వుచు) కాని గాని యీవల.

ఏ మనుచున్నావు ? అందుమీఁద

చ. మగసిరి నాదునేర్పుఁ గను♦మా మనుము న్నని తీరు మీఱి యిం
పుగఁ జను లంత యున్నఁ జిర♦ముద్రతి సల్పుచు సోలి ప్రొమ్ముపై
దిగఁబడి సిగ్గున న్నగవు ♦ దేరఁగఁ గన్నులసన్న నన్నెగా
దిగఁ గనునామృగాక్షి నన♦తీవియ నెట్టులు చెప్పఁగాఁ దగున్.

ఇట్లనేకవిధంబుల నాకామిని యాయామినినైయెనయాయామిని
విరామినిఁగాఁ దలంచి మెప్పు జేను మఱియొకమాఱు కౌఁగి
లింప నుద్యమించితి నంతలో

చ. కడెములు సద్దొనర్పఁ గర♦కంజములం ద్వర నీడ్చి గగ్గురుం
బడుచనుగుండలం దునిచి ♦ స్వైరముగా మొలనూలు జాఱ బ
ల్విడుజఘనంబుఁ జేర్చి దృఢ♦బంధముగా బిగియించె వెంట నా
పడఁతుక పుణ్యరాశిని

(అనునదరమాటలో) నిజముగ నే పుణ్యరాశివి. ఏలయన.

గీ. రమ్యపరిహాసవాక్పరి♦రంభకేళి
నాదరించినఁ గడు వశ ♦ మందు టరుదు

పొలఁతి తనయంతఁ గోనఁ బూనఁ ♦ బురుషపుణ్య
గౌరవం బది వే ఱొండు ♦ కారణంబె. ౧౯౭

(నిట్టూర్పు విడిచి) ఏమనుచున్నావు? అంతటిసుఖము నా కెచ్చటినుండి వచ్చును? అనియా.

ఏది మఱి?

ఏమనుచున్నావు?

సు♦వర్ణవిచిత్రపటంబు నత్తఱిన్. ౧౯౮

అనియా?

ఆవల నావల.

ఏమనుచున్నావు? అంతట

చ. తెలతెలవాఱఁ జొచ్చె నిశ ♦ తిన్నఁగఁ బెద్దలు లేవ కున్నముం
గల విడు వీడు పోవలయుఁ ♦ గా త్వర నంచుఁ బటాంతలగ్న నా
నిలక విదిర్చి వైచి యటు ♦ నీరజపత్త్రిసమాననేత్ర దా
వలితముఖాబ్జయై కనుచుఁ ♦ బల్కులు నన్నడుగడ్గునం జనెన్.

అది మొదలుకొని

చ. ఇటఁ బిలు పిందు ముద్దుఁ గొను ♦ టిచ్చటఁ గౌఁగిలి యీడ సంతసం
బిట విడు పిందుఁ బాన్పు మఱి ♦ యిక్కడఁ బల్కుట నింతితోడ నం
చిటు పొదవాడుపూఁబఱపు♦టిక్కల బావుల గేళివాలుకా
తటులముదంబుతోఁ బ్రతిప♦దంబు భ్రమింతుఁ దపింతు నెంతయున్.

అనియా?

మయూరకా! ఏమనుచున్నావు? రాత్రిందివము నెప్పుడు నది నీతోడమీఁద నే యుండవలయు నేమి? ఇప్పుడు వ్రాయిన

నేమి? రాత్రి వచ్చును. ఇంతటిలో నేమి మునిఁగి పోయెను? అనియా? అదియట్లే.

గీ. అతనుతాప మణఁచి ♦ యా ప్రభాకరుసతిఁ
గమలముకుళకుచను ♦ గమలిని నిసి
యలఁతి కాలమున నె ♦ కలహంసకుఁడు రమి
యింపఁ జేయుఁ జిత్ర ♦ మే మిటఁ జెలి. ౨౦౧

ఏమనుచున్నావు?

అంతకాల మీకంతుఁడు కుంతముల నుపశాంతపఱచిన నంత మీఁద శుభోదర్క మగునో కాదో. అనియా?

మయూరకా? ఏమనుచున్నావు? ప్రమదవనపాలిక మరాలికం బిలిచి కలహంసకునకు శీతోపచారంబులఁ జేయింపు మనియా?

(స్మరణము నభినయించి తనలో) ప్రియురాలిపయనము సమాచారము నెఱింగి రా వనపాలిక స్మరాళికం బ్రేరించితిని. (ప్రకాశముగ) మరాళిక యిపు డెక్కడ?

కలహంసకా! ఏమనుచున్నావు? వయస్యా! మరాలిక పేరుఁ బేర్కొనుటచే స్మరించి చెప్పెద. ఇంతకుఁ బూర్వముహూర్త మాపె వయస్యునినే బెద్దతడ విచ్చు టచ్చట వెదకి వెదకి కానక యొక్కచో నాడగ్గఱకు వచ్చి “ఓరికలహంసకా! ఎంత నెమకినను నీప్రియసఖుఁ డగుముకుందుఁ డగపడ లేదు కనుక నతఁడు పొడకట్టినతోడన దీని నాతనిచేత నుంచు” మని తనచేత నులిడుపూలబుట్టిలోనుండి యెత్తి పత్త్రిద్వయము నాకడ నుంచి నేను “ఓసీ నీవ యాతనిరాకదాఁక నిలిచి పొ” మ్మని పదింబదిగ

వక్కాణించినను “ ఓరీ ! రాజవల్లభుఁ డగుమందారుఁడు పురివెలుపలఁ గాళికాబల్యుత్సవము నేఁటిరేయి చేయును. తదర్థకుసుమానయనమునకు నన్నాదేశించెఁ గాన నొక్కనిముసం బైన విళంబంబు సేయ భయంబగుచున్నది ” అంచు నరిగెను. అనియా ?

(సంతోషముతోఁ దనలో)

గీ. ఇపుడు కుటిలభావ ♦ మించుక విధి మాని
నట్టు లున్న దరయ ♦ నెట్టు లనిన
నభయకృతిని గొన్ని ♦ శుభసూచకమ్ము లా
నతురముల వినఁగ ♦ నగుటవలన. ౨౦౨

మఱియును

గీ. భర్తృగేహమునకుఁ ♦ బంపఁడు మందారుఁ
డుత్సవదినమందు ♦ నుండఁ గోరి
యాఁడుసంతతుల స♦మధికవత్సలుఁ డౌట
మంజరిని నిజంబు మదిఁ ♦ దలంప. ౨౦౩

కనుక నచ్చోఁ గాళికాయతనోద్యానవనముననే నాకోరికం బూరింపఁ గల దాప్రియతమురా లని తలంచెద. (ప్రకాశముగ) సఖుఁడా ! ఒకపద్మపత్త్రంబు నిమ్ము.

ఏ మనుచున్నావు ? ఇదిగోఁ గై కొమ్ము అనియా !

ఏ మిది ? ప్రియురాలికీల్గంటునం బరిమళించుగేదఁగిఱేకా ? చక్కఁగా దాసినే పరికించి

గీ. వాడి యున్న దంగ♦వైభవ మే లొకొ
కైతకచ్ఛదంబ ♦ కరము తెలియఁ

జెలిని బాసి చింతఁ ♦ జెందిననావంటి
రూపు గలుగు నీకు ♦ రూఢిగాను. ౨౦౪

లేక,

గీ. చెలులు స్మితముఖులై తెచ్చి ♦ చేర్ప జడను
ముగ్ధనటు లదియే నఖ♦ములను వ్రాయఁ
కైతకచ్ఛదము కడు భు♦క్త మగునీవ
సుకృతి వైతివి నేఁ గాను ♦ సుదతిచేత. ౨౦౫

సఖుఁడా! ఏమనుచున్నావు? చదువు మనియా?

(చదువుచున్నాఁడు)

శ్రీమహాభాగునకు శుభమగుఁగాక. అల్పభాగ్యురాల నగునేఁ బతిభవనమునకు నిప్పుడు పోవుచున్నాను. (కన్నీటితో) అంతకు మీఁద నేఁ జదువఁ జాలను.

చ. కనులను నీరు గ్రమ్మి గుఱిఁ ♦ గాంచఁగ నీదు వడంకు పట్టుఁ జా
ర్చెను గయినుండి యీ మొగలి♦ రేకును బల్మిని మోహసంప్రసా
రణకలుషంబు బుద్ధి కన♦రా దోకయించుక శూన్య మయ్యె నా
యనుఁగులతాంగి పైనపడె ♦ నన్న జగం బిది దేవ శంకరా.

కనుక నీవే చదువుము.

ఏమని చదువుచున్నావు?

క. హరియించును బతి నన్నని
పరమప్రియ వగలఁ బొగుల ♦ వల దీవు తగన్
హరియించుఁ గాని మే నం
తరము నినుం దగిలి యుంట ♦ నగు నెట్లు గొనన్. ౨౦౬

ఇంక నొకటి

క. చేరిచి తలఁ జేతుల శత
వారము లే విన్నవింతు ♦ వారక నిన్నే
కూరిచి నాపై నెయ్యముఁ
గారుణ్యము వీడ కొడలిఁ ♦ గాచుటలోనన్. ౨౦౮

అనియా ?

(నిట్టూర్పుతో)

క. బలు తెగువ కెక్కితివి సైసై
చెలి యింతకు నీవు దీనిఁ ♦ జెవి వినియును నే
సిల బ్రతికియున్న వాఁడను
బలితం బగుగడుసుఁదనము ♦ వలన స్మరలన్. ౨౦౯

వయస్యులారా ! ఏ మనుచున్నారు ? ప్రియతమా ! అన్నిట నేఁటిదినమున నాపెకుఁ బయనము నెఱవేఱదు కాని శ్వశురకులము నాకులపఱచుటకుఁ గేవలము తత్ప్రతిహతకుఁడు దుడుకుచేఁతలం జేయు నని తోఁచును. అది వాడుకయే. ఎ టన్నను.

మ. ప్రియమైత్రీదురసూయసాంత్వమునవ♦క్రీభూతి ప్రాంచత్పటీ
స్మయనైరస్యము మృష్టభుక్తి వితథ♦స్వారస్యమున్ వెంటనే
పయనం బుత్సవవాసరంబుల వృథా♦వాచాలదంభంబు తో
డయి జామాతృపదాంకితుండు భువిఁ జే♦యం జెట్టిదు శ్చేష్టలన్.

అనియా ?

మొఱకులకుఁ బ్రకృతియే ప్రతీపాచరణము ప్రస్తుతమున ననునది.

ఏమనుచున్నావు? వయస్యా! ఈపత్త్రికను విను మఱి అనియా?

(సందియముతో) నెచ్చెలీ! వినుటకు భయపడుచున్నాను. (మరల ధైర్యముతో) ఇంతకన్న ఘోరతమ మేది కాఁగలదు? చదువు చదువు.

ఏమని చదువుచున్నావు? సమస్తవిలాసినీజనమస్తకమణిస్తోమనీరాజితచరణనఖరమండలుండును విటమండలాఖండలుండును యువతిజనహృదయానందకందుండును నగుముకుందునకు శుభమగుంగాత. ఓవయస్యశేఖరా! బాల్యమిత్త్రినిపీతిపాత్రుని యీవచనమును సాదరముగ నాలకింపవలయును.

గీ. చెలియ వెడలె నంచుఁ ♦ జెందకు దుఃఖమ్ము
మూఁపులోన వచ్చు ♦ మరల నింటి
కయ్యుమాట దబ్బ ♦ అనుశంక వల దెప్డు
జోసిపలుకు చెడదు ♦ వాసి నిచ్చు. ౨౧౧

కనుకఁ గొంతకాలమే విరహసంతాపము సహింపఁ దగియున్నది. అనియా?

(నవ్వి) మాపటి కే తేరఁ దలంచియే కాఁబోలు మహోత్సవములు గూడ విడిచి పతి దానితోఁ బ్రాతఃకాలముననే ప్రయాణ మగుట.

ఏమనుచున్నావు? వయస్యా! అట్లు కా దట్లు కాదు. దైవజ్ఞులు మృషావాదులు కారుగదా! కానం బ్రబోపసమయము నెదురు చూడనే వలయును. అనియా?

ఇది యే మని చెప్పవలెను? బ్రతికి యున్నంతవఱకు కెదురు చూడనే చూచెదను.

ఏ మనుచున్నారు? దైవ మకారణవైరి యగుచుండ నేమి సేయఁ గలము? మననుగ్గురయందు నతిదారుణతను గనుపఱుచుచునే యున్నవాఁడు. ఇట భగవతి యగు భవితవ్యతయే బలవతి. అనియా?

కాని యేది యైన నొకకథాప్రసంగమును జరుపుదము మిగతదివసమును గడపుటకు.

(ఒకని నొకఁడు చూచుకొని) ఏ మనుచున్నారు? అప్రస్తుతములగు నితరప్రస్తావములతో మన కేమి పని యున్నది? మాయిద్దఱియంతఃకరణము లద్భుతసముద్రమున మునిఁగి విన నతికుతూహలపడుచున్న యీమంజరీసమాగమసంవిధాన మానుపూర్వ్యముగం దెల్ప వలయును వయస్యుఁ డనియా?

(ఇంచుక మోము వాంచి) ఈవిఫలమనోరథములం జెప్పిననేమి చెప్పకున్న నేమి? అయినం బ్రియస్నేహితులయాన మీఱఁదగ దని చెప్పెద.

వయస్యు లేమనుచున్నారు? ఇదిగో సావధానులమై యున్నార మనియా?

సమస్తసురమస్తకమణిస్తబకపాళినీరాజితచరణనఖుఁడై చరణానతచతుర్ముఖుఁడై భాగవతహృదయమందిరాభరణుఁడై శ్రీమదిందిరారమణుఁడైనభగవంతునకుఁ నిరంతరతరంగదభంగురోత్సవనటనరంగమును నిఖిలనగరోత్తమాంగమును నిశాకరపుష్కరిణీపరిష్కృతోత్సంగమును గవేరకన్యకాకృతపరిష్వంగమును

గనకగోపురోత్తుంగమును నందనమాలికావలదనేకభృంగమును వందారుజనపాపభంగమును వైజయంతికాచుంబితగగనగంగము ను గగనగంగాజలధౌతసౌధశృంగమును శృంగాటకనటత్క్రీడా కురంగమును కురంగలోచనాపాంగతరంగితానంగము ననంగము దచటులవారకాంతావశీకృతభుజంగమును జంగమగాంగేయగిరి గురుశతాంగమును శతాంగకరచరణపరిచరణపరిణతమాతంగ మును మాతంగమదజలసిక్తరథ్యాచలజ్జవనతురంగమును దురంగ ఖురగళితమణికుట్టిమసముత్థితపరాగపరంపరాపిహితపతంగమును బతంగమణిమండపమండనాయమానశుకశారికాక్రియమాణహరి కథాప్రసంగమును సుసంగతసకలనిగమహృదయాంతరంగము నగుశ్రీరంగ మున్నది గదా!

ఏమనుచున్నారు? ఉన్నది పదింబదిగఁ గనుఁగొనఁబడినదియు సేవింపఁబడి నదియు.

మ. వరసహ్యాద్రినిరూఢదివ్యశిఖర♦ప్రాలంబమానద్విధా
పరకావేరిప్రవాహరశ్మియుగళీ♦పర్యంతపల్యంక మీ
వరశ్రీరంగము దాన శౌరి మెఫుఁగు♦న్వాతూలతూలాఢ్యత
ల్పరతిఁ శ్రీసతితోడఁ గాంచు నతిడో♦లాసౌఖ్య ముద్యన్మతిఁ.

మఱియును

గీ. అంబరవిశాలసీలత♦లంబునందు
బింబితం బగురంగపు♦రంబు గాంచి
విధియె ప్రాణప్రతిష్ఠఁ గా♦వించి విధిసి
శక్రునకు రాజధానిగాఁ♦ జలిపెఁ గాదె. —౧౧౩

మఱియును

గీ. చిరజలావాసజజిహాస♦చేతఁ బోలె
వలఁతు లనుమిష మెఱుఁపులు♦వచ్చి చేర
వాని వెదకంగ వచ్చిన♦వారిదములఁ
బోలి మత్తగజంబులు♦ఘోలుచు నచట. ౨౧౮

ఇం కొక్కటి.

గీ. కయిని మల్లెపూల♦కయి వి త్త మునిచిన
బురమునను విలాస♦పురుషు లచట
బుటికలందు నగవుఁ♦ బూరించి యిత్తు రం
దాపణముల వనిత♦లాగడముగ. ౨౧౯

ఏమనుచున్నారు ? ఆవల నావల ననియా ?

ఒకానొకప్పుడు కమలాహృదయకమలభృంగరా జగురంగ రాజు చైత్రోత్సవము నాలోకించుప్రసంగమునఁ దనంత సంతానకప్రముఖు లగుప్రియసఖులతోడం గూడి యాశ్రీరంగనగరముం జేరి యచ్చట నాయామహోత్సవముల నమందకందళితానందము ననుభవించుచుఁ గొన్ని దినములం గడపితిని. ఒకప్పుడు కోకిలకులములకంఠగర్జితములఁ బథికజనులు తమనయనబాష్పధారాపూరములఁ బూరించినసరణులును మధుమదమువలనఁ జపలము లగుమధుకరములం దరళము లగువకుళములనుండి గళితము లగుమకరందధోరణులును గలిగి చందనాలయానిలమున నాందోళితము లగులతలఁ గుసుమపరాగమయము లగుపులినముల శబళితములై కుసుమాపచయసమాగత లగుపౌరాంగనల చరణములసంక్రమణములచే రమణీయతరము లగుమణిమంజీరముల మంజులరవముల నాకృష్టము లగుకలహంసములచే ధవళితములై

క్రీడాకురంగకిశోరములచేఁ గబళితము లగుమృదులదూర్వాంకురములు గలవియై వనదేవతాకరకలితబలికుసుమకోరకితశశికాంతమణివేదికల వెలసిన కావేరీతటవీథికల నెప్పుడైన నప్పటికి ముందు-చూడఁబడని వగుటను నిసర్గముఛే మనంబున కింపగుట నా ప్రదేశములచేఁ జిత్రీకృత మగుహృదయమున నచ్చటచ్చట సంచరించుచు జలదావతీర్ణ మగుచంచలాపుంజముంబోలెఁ బంచబాణకరపరికలిత మగుకాంచనలతావనప్రపంచముం బోలెఁ గృతభూతలావతార మగుతారాసికురుంబంబుం బోలె నొప్పుతరుణీనికురుంబంబుం గని.

ఏమనుచున్నారు? ఆవల నావల ననియా?

తర్వాత

గీ. వదనగంధార్థవలదళి ♦ ప్రతతివలయ
శిఖిశిఖాచ్ఛత్రశాలి యా ♦ స్త్రీలవితతి
నచట మంజరి నేఁ గ్రింద ♦ నరసితి బహు
మహితనవకిసలయతతి ♦ మంజరిగతి. ౨౧౬

అదియును

మ. యమునాసైకతమద్విహారములలో ♦ నాత్మాంశుకాంతశ్ఛిరో
త్కమనోజ్ఞాంకితగోపికామయపురో ♦ ద్యచ్చిత్రముల్ దృష్టిమా
ర్గమునం గామిని దూఁటి వెంట నిజస ♦ త్కాంతిద్రవీభూతకుం
కుమరాగంబున వేగ రాచి తుడిచెం ♦ గోపంబుతోడం బలెన్.

మయూరకా! ఏమనుచున్నావు? ఆరూపసంపద యట్టిదా? అనియా?

కలహంసకా! ఏమనుచున్నావు? లేనిచో వయస్యునిచిత్తమెట్లు చొచ్చు ననియా?

మఱి యేమి?

గీ. బాలహరిణనయన ♦ వదనం బనునెపాన
నమృత మనుపయోధి ♦ నబ్జయోని
పెనుప జాఱె నొక్క ♦ బిందువు జగతిలో
నదియె చంద్రుఁ డయ్యె ♦ నవితథముగ. ౨౧౮

గీ. కుంతములు చెలికుటిలదృ♦గంతము లగు
దంతములు నవకుందసా♦మంతము లగు
(వెచ్చ నూర్చి)
చింత నాకు దురంతము ♦
అయినను సంగ్రహముగఁ జెప్పెద.
కాంత జలద
వాంతసౌదామినీలతా♦కాంత నిజము. ౨౧౯

ఏ మనుచున్నావు? ఆవల నావల ననియా?

అంత వారు తమకోరికప్రకార మట నట లతానికుంజములఁ గుసుమాపచయముఁ జేయ నామంజరి తా నొక్కతయే మదనకుంజరివడువున నిటులటులుం జెరలాడుచు నొక్కమాకందలతామందిరద్వారవేదిక నే నుండఁగా నించుక వలితవివృత్తవదనగత్రియై మదనావేశతరంగితము లగునపాంగములం బఱపె నదెట్లనిన.

గీ. వచ్చి సరిగాఁగ నాపయిఁ ♦ బడక మిగుల
నిలక స్వస్థలమున మఱి ♦ నిభృతముగను
అన్యలక్ష్యమ్ములఁ బదమ్ము ♦ లందక యటు
కేవలము దానిచూపులు ♦ త్రోవ మెదలె. ౨౨౦

మఱియును

గీ. అన్య లగువారు కుసుమము ♦ లరసి కోయ
మంజుమదకుంజరగమన ♦ ల్కుంజములను
పీఁక మంజరి సామివి♦లోకనముల
నామనోజ్ఞము నొక్కటి ♦ నాముకొనియె. ౨౨౧

వే ఱేల ?

చ. అడుగులు వట్టె నూరుయుగ♦యంత్రము పిండె నసత్యమూర్తియా
నడు మది ముంచె నాభి మఱి ♦ నా రనుతీవియ యీడ్చి మూఁడుపె
న్మడతలఁ జన్నుఁ గొండలను ♦ మానక త్రోసె దృగంబకంబులుం
బొడిచె మృగాక్షి పెన్నెరులు ♦ పూనికఁ గట్టెను నాదు నెమ్మదిన్.

మఱియును

చ. కచభరకార నుండి గొని ♦ కాంతముఖామృతవార్ధి ముంచి యో
ష్ఠచితసుచేలుఁ జేసి వరు♦సం గనుగల్వ లమర్చి కంతుఁ డా
కుచయుగసింహపీఠమునఁ ♦ గూర్చి మదాత్మను సుస్మితామృత
ప్రచయమహాభిషేకమున ♦ రక్తిఁ నొనర్చెను జక్రవర్తి గాన్.

ఏ మనుచున్నారు ? యుక్తమే కదా మదనునకు జనకసమారాధనానురోధము. అనియా ?

వయస్యులారా ! అట్లు కా దట్లు గాదు. అనంగహాతకుని చను వనియత మైనది. ఎందున కనుచున్నారా ? మరల నతఁడే

గీ. పూలు గోసికొన్న ♦ పొలఁతులతో నది
త్వరగఁ బురము చేరఁ ♦ బయన మైన

యంత మఱఁడు నాదు♦స్వాంతము శివశివ
తఱచి చీల్చి నూఱి ♦ కాల్చి ద్రిప్పె. ౨౨౮

వయస్యులారా! ఏమనుచున్నారు?

గీ. నిలుపు లేనిబుద్ధి ♦ గలవాని కొకవేళఁ
గలుగఁ గూర్మి దిగులు ♦ గలుగు దాన.

అనునది సత్య మయ్యెను. అనియా?

తర్వాత నడుమ నడుమ సవ్యాజవివలితముఖి యగునా సుముఖి నతిదూర మనుసరించి దానియింటివాకిటివఱ కనుగమించితిని. ఇంతలో

క. మనసిజుఁడు గారడం బటఁ
గనఁబఱచె మహాద్భుతముగఁ ♦ గామిని తనయిం
టిని జొచ్చె నైన నట నా
మనమున మఱి చొనిపె దాని ♦ మానినిమహిమన్. ౨౨౯

అంతట వడి చెడనియన్నియొడలికడలకీలుముడులు గలిగి టక్కుపిక్కులకతలఁ గూర్ప నెఱుఁగక మున్నిటితెన్నున జడాశయుండై మొయిలువన్నియఁ బయోవాహుండై వానయదనుకొమరున ఘనమషీమలినాంబరుండై విలయానల మనఁ బ్రబద్ధకాష్ఠాఫలియై ముక్కంటిజంట హుతాశనారుణలోచనుండై వెన్నునివన్నిక భక్తానుకూలవ్యాపారుండై పాఁపఱేనిపోలిక నుగ్రదర్శకరుండై గరుడునివడువున నధిగతమహాసనుండై వెన్నదొంగచెన్నున సంక్షాళితకంసమాలిన్యుండై రామునిగోమున మారీచమథనుండై వడముడిపోఁడిమిం దళితకీచకశతుండై వేలుపుదొరహరువునఁ బాకశాసనుండై మదపుటేనుఁగువితానఁ గరపిష్టనాగరుండై

వైయాకరణుకరణి విదితస్వరవ్యంజనక్రియుండై వైశేషికునిపాటున ద్రవ్యగుణక్రియావిశేషతత్సమవాయాభిజ్ఞుండై మీమాంసకునివరుస నర్థభావనాస్వరూపజ్ఞుండై సుకవిక్రియ విజ్ఞాతశిఖరిణీభేదుండై పండితునిమెండునఁ బరిచితసకలరసపరిపాకుండై కజ్జలమేచకుం డగుపాచకుం జూచి వానిని వసంతకునిముఖంబున నడుగఁ గడఁగిన స్వభావసరళుఁ డగుట దానినామకులశీలాదికము నంతయుం జెప్పె. ఎట్లన్న. ఈయమ మాస్వామి యగు మలయునికిఁ గోడలు. మాధవునిపెండ్లము. మందారునినందన. మంజరి యని పేరుగలది. ఇది నేఁడో రేపో బందుగులచూఁతకై నవీననగరమున కరుగును. అట నున్నది తండ్రి యగుమందారునిమందిరము. అని.

వయస్యులారా! ఏమనుచున్నారు? పాచకునిపరమార్థవాదిత యచ్చెరు వైనది. ఆవల నావల. అనియా?

అంతఁ గొన్నిదినములలోపల నే యది యీనవీననగరమునకు విచ్చేసెను. అందుమీఁద నేనును వచ్చితిని. పక్షపాతము లేక నావిషయమునవలె దానివిషయమునను గందర్పుఁడు దర్శితదర్పుఁ డగుచుండ భగవతి యగుజటావతి దానియంతరము నంతయు నెఱింగి యత్యంతానుకంపామయస్వాంతయై తనంతన తీర్థయాత్రాప్రసంగమున యమునాప్రతీరబృందావనమున ము న్నెఱింగిన నన్నుఁ జేరి నే నమస్కరింప నాశీర్వాదముల నభినందించి "వత్సా! ముకుందా! ఇందునియందుఁ గందుచందమ్మునఁ గందర్పసుందర మగుకలతోడ నీతనువునందుఁ దనుత్వము కందళించుచున్నది. ఇది యెందువలన? దారిఁ దారుటవలననా? లేక యిష్టబంధు వియోగకష్టముననా? కుటి మదనచేష్టితము

వలననా ?" యని మఱిమఱి యనుబంధించి యడుగసాగిన నేను నామనంబునన. "ఏమిది నన్నుపహసించుటకా? లేక యవ మానించుటకా? మఱి నిగ్రహించుటకా? ఏమనుగ్రహించుటకా? యడుగుచున్నది. ఏమి? నే దీనియెడ దాంతునా? లేక వివరింతునా?" యని యొక్కక్షణము చింతించి మఱియు మహానుభావుల కనుగ్రహమందె కాక యొండుపనుల నభినివేశ మేల యుండు నని నిశ్చయించి యాభగవతికి మొదటనుండి నామనో మదనవేదనను నివేదించితిని.

వయస్యులారా! ఏమనుచున్నారు? సఖుఁడా! చక్కఁగ నూహించినాఁడవు. ఆవల నావల. అనియా?

అదియు నది విని "వత్సా! ఇట్లే పిన్ననాఁటనుండియుఁ దొడ్డపై నుంచుకొని నేఁ బెంచిన మందారసుత మంజరి నాతోఁ జెప్పి బతిమాలుచు నీకడ కంపఁగా వచ్చితిని. విను దాని యవస్థ.

చ. పళపళలాడు శ్వాసహతి ♦ బాలరసాలనవచ్ఛదాళి పూ
వులఁ గర మంటఁ గంది పడి♦పోవును వృంతసమేత మక్కటా
లలి నయనాంతవాంతసలి♦లంబుల దూర్వలు వాడుఁ గారుచి
చ్ఛలమినలీల నిష్కుటవ♦నాంతము గన్పడెఁ దన్విచే నటఁ.

. అందుచే నోభద్రా! ఆబాల బలవదవస్థ గాన నుపేక్షణీయగా" దని వచియించెను. నేను నాభగవతితో "ఈనే నా ప్రియురాలిసహజానురాగతరంగము లగు నపాంగములచేతనే ముం దమ్మను గొననుం దగినదశ నందింపఁబడితి. విశేషముగఁ బూజ్యుల రగుతమయనుగ్రహమువలన. కనుకఁ దమయిచ్చకు వచ్చినయట్లు నియోగింపుఁడు" అని పలికితిని.

ఏ మనుచున్నారు? ఇప్పు డాభగవతిపై బరువు నుంచినవాఁడ వైతివి. ఆవల నావల. అనియా?

అంత నాభగవతి నిట్టూర్చి.

క. సము లిద్దఱు సంపద రూ
పమునఁ లావణ్యమునను ♦ బలిమి సొగసుగూ
రుముల వృథా విధి మీకుఁ బ
రమశత్రువు గాఁగ నయ్యెఁ ♦ బ్రతికాలమునఁ. ౨౨

అందున నీనిష్కారణవైరిచే విహన్యమాన మగు నాప్రయత్న మెట్లు శుభోదర్కము కాఁగలదు? లేక త్రిలోకజేత యగుమనో జాతునివ్యవసాయమున కంతరాయ మొనర్ప నీకుటిలుఁ డగువిధి కెట్లగు? కాని కాని సమయముం గని పెట్టి కలిపెద." అని పలికి భగవతి యగుజటావతి గతవతి యయ్యె. అది మొదలామె బహువిధప్రయత్నముల నొనరించియు మదీయదుర్విధివిపాకము వలననే ప్రతిహతము లగుచు వచ్చె. నిన్న మఱి యాభగవతి యగుజటావతిప్రసాదమువలననే మందారనందనారామమున ప్రియతమ నాచేఁ జిక్క నట్లయ్యెను.

ఏ మనుచున్నారు? ప్రియసఖునిమనోరథము చిరకాలము నకు ఫలించె ననియా?

(నిశ్వాసముతో) లేదు లేదు. ఏ మన్న ఫలోన్ముఖ మగునం తలో భగ్న మయ్యెను.

ఏ మనుచున్నారు? ఎట్లనియా?

(దుఃఖమున)

ఉ. కోమలశాద్వలంపుఁబొద ♦ కుం బడ మందెను లేదొ నేర్పుమై
నే మటుచాటువాక్యముల ♦ నించుక యాడితి మొక్కొ లేదొ యా
సామిమనోగతప్రణయ ♦ సంజ్ఞలఁ జూచితి మొక్కొ లేదొ హా
భామినిభర్త లేచెఁ గద ♦ పాపవశంబున నంతలోపలన్. ౨౨౯

నేఁటివృత్తాంతమో ప్రియవయస్యలకు విదితమైయే యున్నది.

ఏమనుచున్నారు? కాని యింతమాత్రమున నేమైనది? ఈదినము నీకోరిక నెఱవేఱఁ గలదు. అనియా?

(వెడనవ్వు నవ్వి) నిజము నేఁడే ఫలించును. ఏలయన, ప్రియతమ పతితోడం గూడి పయన మగుటం బట్టి.

ఏమనుచున్నారు? నీతిహామాత్రప్రేషిత మగుపత్రిక విస్మృత మయ్యె నేమి? అనియా?

(దిక్కులు తేఱి పాఱఁ జూచి) విస్మృతప్రాయ మైనట్టె. ఏలయన, ప్రదోషసమయముం గా వచ్చెనుగదా! చూడుము.

మ. త్వరముద్దుంగొని యైంద్రిదిసస్మితముఖం ♦ బద్మాస్య సామోదఁగాన్
బరిరంభత్వరితాలసన్ దినరమన్ ♦ గావించి రక్తుం డహ
స్కరుఁ డాలింగితఁ జేయు వారుణదిశం ♦ గాశ్మీరకాశ్మోత్పయో
ధరభారం గద యిప్డు కాంత్యధికఁ గాం ♦ త న్రాగిణిం దా నహా.

మఱియును

క. అంబరమునుండి రశ్మిక
దంబము ప్రాఁతవడి జాఱఁ ♦ దగ నస్తనగా
లంబన మంబురుహేశ్వర
బింబము గొని పట్టె నెదుట ♦ బింబఫల మనన్. ౨౩౦

ఇంతియ కాక

గీ. పవలు బహుళాతపాభిత♦ప్త మగుజగతి
తలము సలిలాభిషేకశీ♦తలము సేయఁ
గుటిలకటిధృతరవిశాత♦కుంభకుంభ
వచ్చె నిటఁ బశ్చిమాబ్ధికి ♦ వారలక్ష్మి. ౨౩౧

ఇంక నొకటి.

గీ. పడెను బడమటికడలిసి ♦ వడి చెడి రవి
పథికహృది దర్పకమహాగ్ని♦బాగు గాఁగ
నడరె మిగులఁ దమఃప్రరో♦హం బదెట్టు
లడుగడుగున మనోవిమో♦హంబు నాకు. ౨౩౨

ఏమనుచున్నారు?

గీ. మొదల సదవస్థితికి నభి♦భూతి సలిపి
జడజవితతికి సిరి నిచ్చి ♦ జగతి కెల్లఁ
దాప మొనరించునీరవి ♦ యేపగిదిని
జడధిఁ బడ కుండు సరసులు ♦ చల్లవడఁగ. ౨౩౩

అనియా?

(ఇం కొకవంకఁ బరికించి సకరుణముగ) అయ్యో! పాపము!

క. చరమాచరపరభాగము
సరసిజమిత్త్రుండు సేరఁ ♦ జనునంతఁ బర
స్పరము రథాంగపతంగము
లురుదూనము లగుచు దూర ♦ మొందెను గట్టా. ౨౩౪

(మఱియు నవలోకించి) ఏమిది భగవతి యగు జటావతి యీతట్టే వచ్చుచున్నది! (ప్రశ్రయముతో) భగవతీ! ఇట

నిట. (ఇంచుక లేచి) ఓ భగవతీ! భుజంగశేఖరుఁడు నమస్క-రించుచున్నాఁడు.

ఏమనుచున్నావు? చిన్నవాఁడా! బహుకాలమున కిప్పటి కభిమతలాభవంతుఁడవు గమ్ము. అనియా?

(నిర్వేదముతో) నాకుం గూడ నభిమతలాభ మెట్లు?

ఏమనుచున్నావు? ఈపూఁటనే గట్టెక్క నని తలఁపుము. అనియా?

(సంతోషముతో) ఎటువలె?

ఏమనుచున్నావు? మంజరి సగముత్రోవనుండి మరలి వచ్చినది. అనియా?

వయస్యులారా! ఏమనుచున్నారు? ఔరా! పురోహితపుత్త్రిని సత్యవాదిత! అనియా!

జ్యోతిషికులకు వితథవాదిత యెట్లు గలుగును? (ఆశతోఁ దనలో)

గీ. అంతరమనోజదహనశి♦ఖావలీఢ
శ్వాససంరోధపాండుల♦సత్కపోల
వరమదీక్షాక్షణభవన్న♦వరుచిపూర
తన్ముఖాబ్జము నెప్పు డెం♦తయును గందు. ౧౩౫

(ప్రకాశముగ) వయస్యులారా! ఏమనుచున్నారు? భగవతీ! పతియే మరల వెంటఁ బెట్టుకొని వచ్చె నేమి? అనియా?

భగవతీ! ఏమనుచున్నావు? కాదు కాదు. అనియా?

(ప్రమాదముతోఁ దనలో) అట్టయిన నామనోరథ మీడేఱ నట్లే. (ప్రకాశముగ) ఎట్లు మఱి ప్రియురాలి రాక?

ఏ మనుచున్నావు? వినుము. మాధవుఁ డీమంజరిని వెంటఁ బెట్టుకొని యొకక్రోసుదారి యరిగినంతలోపలనే జనకుఁడగు మలయుఁ డంపినయుత్తరము సేరినది. అనియా?

ఏ మని పంపెను?

ఏ మనుచున్నావు? ఇట నిప్పుడు రాజకార్యోపద్రవమున శ్రీరంగనగరమును విడిచి మధురం జేరి యున్నాము. కనుక నవశ్యముగ నామంజరి నటఁ గొన్ని నెలలు తల్లియింట నుండ నియమించి నీవుమాత్ర మీజాబుఁ జూచినమీఁద నిమేష మైన నాలస్యము సేయక రమ్ము అని. అనియా?

వయస్యు లే మనుచున్నారు? వయస్యా! అదృష్టమున నీకుల దేవతలు ప్రసన్న లైరి. అనియా?

(ఔత్సుక్యముతో) ఆవల నావల.

ఏ మనుచున్నావు? అంత నామంజరిని దానిసోదరుఁ డగు స్వచ్ఛగుచ్ఛుని వెనుకకుఁ బుచ్చి చీటిఁ దెచ్చినవానితో సద్వితీయుఁడై మాధవుఁడు తెరువుపట్టెను. అనియా?

(ఆశ్చర్యానందములతో)

క. బిత్తరి మృగాక్షి మగఁ డను
మిత్తివలన విడువఁబడెఁ జుమీ యెట్లైనం
దత్తమునినుండి వెడలిన
సత్తితిపతికళవితాన సాహసరీతిన్. ౨౩౬

ఇప్పు డెచ్చట నున్న దాపె యసి?

ఏ మనుచున్నావు? భద్రా! భవద్విరహవిహ్వాల యగు మంజరిని మార్గశ్రమఖిన్నఁగా నెన్ని మరాళికం దో డిచ్చి మంది

రమునకే డించి మందారుఁడు సకలబంధుకులసమేతుఁడై కాళికా రాధనకై బాహ్యోద్యానగతుం డయ్యెను. అనియా?

భగవతీప్రసాదమున నిదియు నింకొక యనుకూలము. (క్షణ మాత్రము చింతించి)

భగవతీ! కలహంసకమయూరకులంగూర్చి యే మనుచు న్నావు? వత్సలారా? వత్సలారా! అదృష్టమున మీమనో రథములును ఫలింపఁగలవు కనుక నవశ్యముగఁ గోరినవిషయ ములఁ బ్రయత్నింపుఁడు. అనియా?

మయూరకా! ఏ మనుచున్నావు? కలహంసకునకుఁ గమ లిని చేతఁ జిక్కినదియే యై యున్నది. మందభాగ్యుఁడ నగు నాకో ప్రకృతిచపల యగుసౌదామిని యెట్లు ప్రసాదించును? అనియా?

భగవతీ! (మరల ధ్యానించి) ఏ మనుచున్నావు? మయూ రకా! నిన్న మేలుకొని యున్న గురుజనమునకు దిగులుపడి సౌదామిని వెనుకఁ ద్రొక్కెను. ఈ రేయి యట్లు చేయదు అనియా?

వయస్యు లేమనుచున్నారు? ఎట్లు జరుగునో తెలియ రా కున్నయది. అనియా?

ఏ మిది భగవతిమాటయందును సందియమా? (వినుట నభి నయించి) ఏ మిది? పాదశబ్దమువలె వినఁబడుచున్నది. (చూచి) మరాళిక తీవ్రముగ వచ్చుచున్నయది.

భగవతీ! ఏ మనుచున్నావు? భద్రా! ఇప్పు డసహ్యవేదన యగునాచిన్నదియే దీనిం బుచ్చి యుండును. అనియా?

(మఱియుం గని) ఏమిది ప్రత్యాసన్నరాలయ్యెను!

ఏమనుచున్నావు? తడసెద రేమి?

క. చెలి మధురసవిషసిక్తో
జ్జ్వలమదనాస్త్రహతగాఁగఁ ♦ బైఁబడి మలయా
నిలహతకుఁడు జీవితశం
కల సలిపెడు శివ శివ సతి♦గతి యే మగునో. —౨౩౭

ఎక్కు వేల సెప్పవలయును?

ఉత్సాహ. కడిగి కడిగి మంచునీటఁ ♦ గంటి దానిఁ గన్నులం
గుడిచి కుడిచి చంద్రఘుటికఁ ♦ గొనకుఁ జెవుదు నాదర
విడక చందనచ్ఛదాళి ♦ వీచి వినుము వీనుల
న్నడఁతి బ్రతుకు మీకయింబ్ర♦మాణ మింకఁ దారిటన్. —౨౩౮
అనియా?

భగవతీ! ఏమనుచున్నావు? త్వరపడుము త్వరపడుము తుషారకరుఁ డుదయశిఖరిశిఖరము నధిరోహింపక మున్న." అనియా?

ఔ నదియ తగును. తిమిరతిరోహితసమయముననే స్వైరిణులం జేర నరుగ వలయును.

• మెండుకొని కటికిచీఁకటి
మండలి కారుకొని నిండ ♦ మహి నెల్లెడలం
గాండజభవాండమండల
మొండుగఁ గజ్జలకరండ♦మో యన వెలసెన్. —౨౩౯

కలహంసకా! ఏమనుచున్నావు?

ఉ. అందఱు దీని ధ్వాంత మని ♦ యందు రనేకత నిశ్చయించితి
న్నందత జాతి సూర్యకర♦మండలి తన్ను వహించి యస్తముం
బొంద నభం బిలం బనుచుఁ ♦ బూర్ణత లోకముఁ గ్రమ్మ నున్మిష
త్కుందలచంద్రరశ్మ లవి ♦ గ్రక్కున నెత్తె నిజం బటంచు నేఁ.

వయస్యా! బాగుగ నుత్ప్రేక్షించితివి?

మరాళికా! ఏమనుచున్నావు? దేవరా!

గీ. మదనమలయజమారుత♦మదపికాళి
కలకలాకులమతిగతి ♦ గద మదాళి
కలిగినను నెల వెన్నెల♦కరడు లడర
నకట దవహతలతభాతి ♦ నగు నిజంబ. ౨౪౧

అందువలన నీలోపల నీకౌఁగిటం బడ నిమ్ము. త్వర త్వర. అనియా?

ఓకలహంసా! ఓయిమయూరకా! భగవత్యుపదేశక్రమమున వ్యాపారింతురు గాక. ఈ భగవతియు మరాళికయు నన్నుఁ ద్వరపఱచుచున్నారు.

ఏమనుచున్నారు? మఱేమి? సరియే వయస్యా! సెలవు పుచ్చుకొమ్ము. అనియా?

మరాళికా! మందారసదనమార్గము నాదేశింపుము.

ఏమనుచున్నావు? దేవరా! ఇటులిటులు అనియా?

(కొన్నియడుగులు గడచి) ఏమిది నిమిషమున మందారోద్యానమునే చేరితిమి! (విస్మయముతో) ఏమిది యిట నెల కలుగకయే వెన్నెల పొలయుచున్నయది!

మరాళికా! ఏమనుచున్నావు? ఇది వెన్నెల పొలయిక
గాదు. మఱేమనిన.

గీ. హర్షనిర్భరాంగి ♦ యగునాతి నినుఁ జూచి
నంత దేవ మివ్వుల ♦ సంతసంపు
మొలక లొదవునట్లు ♦ మో మనుతామర
మందహాసరుచులు ♦ గ్రందుకొనియె. ౨౮౨

దీనిం జూడుము చూడుము.

క. వాణి సుమధురసవేణియె
వేణియె మధుమత్తమధుప♦విశ్రేణి యగుఁ
క్షోణీవిపులశ్రోణి య
దేణాక్షియె మదనబాణ♦ధృతతూణి సుమా. ౨౮౩
అనియా?

భగవతీ! ఏమనుచున్నావు? అవు నది.

చ. మృదుమృదు లౌ తదంగముఖ♦వృత్తకళల్ విధి చేకటుత్వముఁ
మదిఁ గలతౌల్యము న్వరుస ♦ మద్ధృదయంబు విమర్శ సేయఁగాఁ
బద మిడె నిట్లు నామదిని ♦ బద్మభవుం డపు డాదిఁ బుణ్యసం
పదవలన రచించె నిటు ♦ బాఁకము శోభనగాత్రి దీని నాఁ.

కనుక నుపసర్పింపఁ దగు వత్సుఁడు అనియా?
(ఉపసర్పించి చమత్కారముతో)

క. కాలాహికోకదంపతి
లీలాప్రణయంబు పొంగి♦లింపఁగ భీతిఁ
బోలె శశి నెమిలిఁ బ్రక్కన
చాలఁగ నాడించుఁ జిత్ర♦సంగతి యిది యా. ౨౮౪

మఱియును

క. స్తనదుర్గరాజధానుల
కును ద్రోవ న్నడుమ బొడ్డు♦కొలఁకు న్నఱి నా
రనుచా ల్తమాలవనరే
ఖను మదనుఁ డొనర్చె నేమి ♦ కాంతామణికిన్. _౨౮౬

మరాళికా! (సిగ్గుచే నించుక కలఁత నొందినట్లున్న మంజరిం గూర్చి) ఏ మనుచున్నావు?

క. దూరముగఁ బంపు సిగ్గును
జారముఖి నెమ్మిఁ జెనుచు ♦ సత్వర మది స
స్మేరాననుఁడుగఁ బ్రియుఁ డిటు
చేర విముఖిఁ జేసె నిన్నుఁ ♦ జెడునడతమెయిన్. _౨౮౭

అనియా?

ప్రియా! ఏ మనుచున్నావు? చెలీ! ఈమాయావి యగు మహాభాగుఁడు నాకంటియెదుటఁ బడినప్పుడ వెంటనే కులవృత్తముం గలసికొని యాలజ్జ దూరముగఁ బసువెత్తెను. అనియా?

(నవ్వుతో) మరాళికా! ఏ మనుచున్నావు?

క. అనువర్తించుచు స్వైరగ
తిని సంబను నార్యు ననుసృ♦తిం గొని స్వైర
త్వనిరూఢిఁ దిరుగు నీ వం
గన కులవృత్తంబు మాపఁ♦గా లేదు సుమీ. _౨౮౮

అనియా?

ప్రియా! (కర్ణోత్పలమున మరాళికం గొట్టుచు) ఏ మనుచున్నావు? ఓసీ! తల్లినిగూడఁ దాఁకెద వేమి? అనియా?

భగవతీ! ఏమనుచున్నావు? కులవృత్తమా! నూఱేండ్ల వఱకుండనే యుండును. కాని దీనియీకోరినవిషయము దొరకఁదగనది కాదు. అనియా?

భగవతియాన వింటివా? ప్రియురాలా! (నవ్వుచు) ఏమనుచున్నావు? కేవలము వినుట మాత్రము కాదు, ఆచరింతును గూడ. అనియా?

ఏమిది భగవతియుపదేశమునఁ బ్రేయసి యకలంకహృదయ యయ్యెను! భగవతీ! ఏమనుచున్నావు?

క. విను మీ రిరువురు నైజము
గ నిరూఢప్రేమబంధ♦కలితులై యట్లై
నను నే నిశ నైతిని జం
ద్రుని కైరవలతను గూర్పు♦త్రోవఁ జూలకగాక. ౨౮౯

ప్రియురాలా! ఏమనుచున్నావు? ఇదిగోఁ జంద్రబింబముదయగిరి నుదయించుచున్నది. అనియా?

గీ. ఓవరానన వెలయఁగ ♦ నీవరాస్య
మెంచఁ జంచలకలితదృ♦గంచలముల
నిందు వంబుధిబిందు న ♦ దేల నాకు
సింధు వాతనిబంధువు ♦ చెప్ప నేల. ౨౯౦

(తూరుపుదెసం గనుంగొని) విరహిజనప్రాణజగత్ప్రాణఫణి యగుహారశిరోమణి యుదయించుచున్నాఁడు. ఎట్లన

గీ. కరము కరములఁ గలిత మం♦బరము నొడిసి
పద్మకోశపయోధర♦భరము నులిమి

వికసదుత్పలనేత్రసం♦వీక్షితుఁ డయి
చెలియ చంద్రుఁడు నిశ సర♦సీకరించు. ౨౫౧

మఱియును

గీ. అబ్జుఁ డుదయింపఁ గని పొంగి ♦ యంత నింపు
కరములను మీఱువెలిపాల♦కడలి వెడలి
కడల నడరినపరమాణు♦గణమె చంద్రి
క లనురూపునఁ దెల్లఁగా ♦ సలిపె జగము. ౨౫౨

భగవతీ! ఏమనుచున్నావు?

మ. పరుపార్కాయతశాణచక్రకషణా♦పాత్యభ్రకాలాయసో
త్కరచూర్ణంబుతమం బటంచు సభిధం♦ గాంచెఁ ధరం జంద్రదం
భరసోదంచితసిద్ధబిందుకలన ♦ న్భాసించె నాథూళి రూ
ప్యరజఃప్రాయముగాఁగఁ జెప్పెదము మే♦మా వెన్నెలన్రాత్రిగాన్.
అనియా?

నే నిట్టూహించెద.

చ. సమయకిరాతుఁ డభ్రభవన♦చారి సుధాశనమక్షికాహితా
త్యమృతమయాబ్జబింబమధు♦హారిమహాపటలంబు కై కలం
క మనుపొగం దవిల్చి మఱి ♦ కమ్మనివెన్నెలతేనెఁ బిండి యా
క్షమ యనుపాత్రమందునిచెఁ ♦ జాలఁగ దానినిద్రావఁదృప్తిగాన్.

ఇంతియ కాదు.

గీ. కాలభుజగంబు గఱవ జ♦గచ్ఛరీర
మంధకారపుమిష విషం ♦ మాక్రమింపఁ
జంద్రమణి ద్రావి జాతల♦క్ష్మముగ ధాత
చంద్రికాక్షీరమున శుద్ధి ♦ సలుప నుంచె. ౨౫౩

లేక,

గీ. ఆయతాగ్రకసితరశ్మి♦కానిబద్ధ
రచితలాంఛనరుచిమషీ♦రసవిలేప
చంద్రదంభమరుత్పట♦చక్ర మొంతు
విడిచె స్మరబాలుఁ డాడఁగఁ ♦ గడఁగి యేమి. ౨౫౬

మఱియును

మ. హరిదిక్కూర్మికయందు నించి తిమిరం ♦ బన్మందుచూర్ణంబు వే
సర కుద్గత్వరతారకామయవిభా♦స్వ్రదంజకోద్యత్స్ఫులిం
గరమం బూర్వగిరీంద్రదుర్గగతుఁడై ♦ కాలుండు గాల్పన్ నిశా
వరదంభంబున వచ్చి వృత్తశిల యీ♦పాంథావళిం జంపెడిన్.

లేక యిది చంద్రబింబము కాదు.

క. గరళోదర మమృతము శం
బరవైరియె పంచెఁ జంద్ర♦మండలమిషఁ నం
తరసిల మగు బహిస్సిత
మరసినమాత్రమునఁ గాల్చు ♦ నాప్రోషితులన్. ౨౫౮

ఓసీ! ఏ మనుచున్నావు? మహాభాగుల రగుతాము సత్యమే పలుకుదురు. విరహిజనుల కీతఁడు నిసర్గవైరి గదా! అనియా?

మరాళికా! ఏ మనుచున్నావు? చంద్రుఁడు స్వభావశీతలుఁడే మఱి యెట్లు తపింపఁజేయును. అనియా?

సత్యమే. ఐనను

గీ. మారవైరియగ్ని♦మయనేత్రమును జిరా
శ్రయణమ్మునను మోస♦నలిపి యొకట

దాన నపహరించి ♦ ధావాశక్తిని శశి-
గాల్చు నిట వియోగి♦గణము నిజము. ౨౫౯

(విమర్శాపూర్వముగ) ఆహా! చిరకాలముగ వీనిచేఁ జిక్కి నుఱ్ఱక్కిటితిమి గదా! కనుక నేఁడు ప్రియాసాహాయ్యమున నసంజాతభీతినై వీని నుపాలంభించెద. చంద్రుం గూర్చి

గీ. ఖండములుగ నఱుకుఁ ♦ గాలుండు నీయమ్మ
తంపుమండలంబుఁ ♦ దగ హిమకర
పథికమానసజాత♦పాతకసదృశ మా
దండ మదియె నీకుఁ ♦ దలఁచి చూడ. ౨౬౦

నీవడతం గని విసిగిననీజనకుఁ జే నిన్ను దినదిన ముపాలంభించున దెట్లన.

గీ. విప్రయోగిహతికి ♦ వృథ నాకడుపునందుఁ
బుట్టి తెట్టు లనుచుఁ ♦ బొరలి కడలి
యురము నుద్వేలోర్మి♦కరత మోఁదుచు రోద
సిలుపు నీదుపుట్టు♦కలను జంద్ర. ౨౬౧

భగవతీ! ఏ మనుచున్నావు? అట్లు కా దట్లు కాదు. హిమకరమదనమలయానిలాదులు లోకానుగ్రహమాత్రతత్పరులుగదా! అందున వా రుపాలంభనీయులు కారు.

గీ. కామినీకాముకులమనః♦కనక మార
నెల కలాదునివలెఁ గాఁచి ♦ నీరు గాఁగఁ
గరఁచి మలయానిలైధిత♦కామవహ్ని
రాగటంకణమున నేక♦రస మొనర్చు. ౨౬౨

అనియా?

(ప్రశ్రయమున) అట్లైన నమస్కరించెదం గాక.

క. ఇందునిఁ గరాంకురకృతా
నందేందీవరవిలాసు ♦ నయనోల్లాసున్
బృందారకజీవాతువు
వందన మొనరింతు నే శి♦వశిరోమణిన్. ౧౬౩

(విన్న ట్లభినయించి) చంచూపుటచంచచ్చంద్రచంద్రికా మధురనాదములఁ జకోరకము లే మనుచున్నవి ?

క. ఇందీవరసంపద నా
యిందుఁ డటు శరచ్ఛతంబు ♦ నీకుంజరి నా
నందింపింపు ముకుందా
యందంబున నీవు సుఖము ♦ నందుచు నెపుడున్. ౧౬౪

అనియా ?

భగవతీ ! ఏమనుచున్నావు ? అట్లగుం గాక యనియా ?

(అడఁకువతో) అనుగ్రహింపఁబడితిని.

(మఱి) ఏమనుచున్నావు ? నీకొఱ కింకేమి ప్రియ ముపకరింపవలయును ? అనియా ?

(ప్రశ్రయానందములతో) ఇంతకన్నఁ బ్రియ మేమున్నది ?

మ. పురబాహ్యస్థలిఁ దండ్రి బందుగులతోఁ ♦ బోనుత్సవార్థం బిటన్
గరమాకారముఁ గొన్న విష్ణు మగుతే♦త్కాంతుం డతం డేగ సుం
దరి తా వచ్చి భవత్ప్రసాదమునఁ జే♦ దక్కెంగ నింకే ప్రియం
బరయంగా నగు నింతకన్న మఱి ధ♦న్యాత్ముండ దేవీ యికన్.

ఐన నిది యగుం గాక భరతవాక్యము.

గీ. వారివాహావితతి ♦ వర్షించు మిగుల గో
బ్రాహ్మణులకు మేలు ♦ పరఁగు ధరణి
సుకవికృతుల ముదము ♦ సుజనులు గాంతురు
సడలుఁ దత్ఖలోప♦సర్గములును. ౨౬౬

కవివాక్యము.

క. ఆనందితసుకవి ముకుం
దానందసమాఖ్యభాణ♦హార్షితుఁ డగుచుం
బూని రమాకమనుఁడు బహు
మానము గొల్లలుగఁ జేయు ♦ మంగళ మెప్పుడున్.

చ. అతులదయాప్రసన్నహృద♦యాబ్జరసజ్ఞబుధేంద్రు లేరు నా
కృతి సదలంకృతిం బహుళ♦కీర్తిసమేత బహూకరింతు రా
యతిని దదీయపాదకమ♦లార్చకు నేను సరోజకుట్మలా
కృతిని బ్రణామకాంజలిని ♦ గేవల ముంతు సతంబు సాదరన్.

గద్యము.

ఇది శ్రీమత్కౌండిన్యకులతిలక శ్రీమదుమాపతిసుధీ
తనయ కాశీపతికవి విరచిత ముకుందా
నందభాణాంధ్రీకరణము
సంపూర్ణము.